
FOR ALL COMPETITIVE EXAMS

# విజయ దీపిక

బి.సి. సంక్షేమ శాఖ నుండి (MCQs) మరియు వ్యాసాలు, స్ఫూర్తిదాయక కథనాలతో (వివిధ పోటీ పరీక్షల కోసం)

**డిసెంబర్, 2022.**




## కరెంట్ అఫైర్స్ డిజిటల్ మాస పత్రిక

టి.ఎస్.బి.సి.స్టడీ సర్కిల్స్, హైదరాబాద్. (టి.ఎస్.బి.సి.ఇ.ఎస్.డి.టి.సి)

# విజయ దీపిక

## (కరెంట్ అఫైర్స్ డిజిటల్ మాస పత్రిక)

**సంపుటి:**

**డిసెంబర్, 2022**

**సంచిక:**

**Volume: 1**

**Number: 6**

**ఎడిటర్ ఇన్ చీఫ్ :**

**కె.అలోక్ కుమార్**

**డైరెక్టర్, టి.ఎస్.బిసి స్టడీ సర్కిల్స్, హైదరాబాద్.**

## త్వరలో

**TSPSC Group -1 Mains మరియు SI/PC Mains పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కార్యక్రమం డిసెంబర్ 2022 రెండవ వారంలో మొదలగును.**

**ప్రచురణకర్త: టి.ఎస్.బిసి స్టడీ సర్కిల్స్, హైదరాబాద్.**

# పరిచయం:

తెలంగాణ రాష్ట్రంలో బి.సి విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.5,00,000/- మించని అర్హులైన నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు మరియు పోస్ట్-గ్రాడ్యుయేట్లకు ఉచితంగా 12 బి.సి స్టడీ సర్కిల్స్ మరియు 50 స్టడీ సెంటర్స్ ద్వారా UPSC, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, బ్యాంకింగ్ సర్వీసెస్, RRB, DSC మరియు స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే గ్రూప్-1,2,3,4 లతో పాటు వివిధ పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ ఇవ్వబడును.

# అందించే కోర్సులు:

| క్ర.సంఖ్య | కోచింగ్ కార్యక్రమాలు |
|---|---|
| 1. | UPSC (సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ మరియు మెయిన్స్ ప్రోగ్రామ్) |
| 2. | గ్రూప్ - I, II, III & IV మరియు ఫౌండేషన్ కోర్సు |
| 3. | సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్/పోలీస్ కానిస్టేబుల్స్/ఎక్సైజ్ కానిస్టేబుల్స్ |
| 4. | జిల్లా. ఎంపిక కమిటీ/REIS/జూనియర్ లెక్చరర్లు |
| 5. | RRB/SSC/బ్యాంక్ P.Os./బ్యాంక్ క్లర్క్స్ |
| 6. | నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు |

## LOCATION OF TS BC STUDY CIRCLES:

| క్ర.సంఖ్య | జిల్లా పేరు | ఏర్పడిన సంవత్సరం | చిరునామా |
|---|---|---|---|
| 1 | వరంగల్ | 1994 | లష్కర్ బజార్, హన్మకొండ - 506001. |
| 2 | హైదరాబాద్ | 1996 | సైదాబాద్, హైదరాబాద్ - 500059. |
| 3 | మహబూబ్ నగర్ | 1997 | మెట్టుగడ్డ, మహబూబ్‌నగర్ - 509001. |
| 4 | నిజామాబాద్ | 2010 | పాత BSNL బిల్డింగ్ సుభాష్ నగర్, నిజామాబాద్ - 503001. |
| 5 | ఆదిలాబాద్ | 2010 | తిరుమల పెట్రోల్ పంప్ దగ్గర, ఆదిలాబాద్ – 504001. |
| 6 | కరీంనగర్ | 2010 | మానేరు డ్యామ్ రోడ్, కరీంనగర్ – 505001. |
| 7 | ఖమ్మం | 2010 | ఎన్టీఆర్ సర్కిల్, బై పాస్ రోడ్, ఎస్సీ హాస్టల్స్ పక్కన, ఖమ్మం – 507001. |
| 8 | నల్గొండ | 2013 | శ్రీనగర్ కాలనీ, నల్గొండ – 508001. |
| 9 | సంగారెడ్డి | 2013 | వెలుగు ఆఫీస్ క్యాంపస్, బైపాస్ రోడ్, సంగారెడ్డి– 502103. |
| 10 | సిద్దిపేట | 2015 | డి.ఇ.ఓ. ఆఫీస్ పక్కన, నసర్పురా, సిద్దిపేట్ – 502103. |
| 11 | జోగులాంబ గద్వాల్ | 2018 | TTN బిల్డింగ్, 1వ రైల్వే గేట్ దగ్గర, గద్వాల్ – 509125. |
| 12 | రాజన్న సిరిసిల్ల | 2022 | సర్దార్ నగర్, ప్రభుత్వ కళాశాల గ్రౌండ్ దగ్గర, రాజన్న సిరిసిల్ల-505301 |

ఈ విజయ దీపిక మాస పత్రిక యొక్క ఉద్దేశం అన్ని రకాల పోటీ పరీక్షల గురించి అవగాహన కల్పించడం.

**K.ALOKEKUMAR**
**DIRECTOR**
**TS BC STUDY CIRCLES,**
**(TSBCESDTC),**
**HYDERABAD.**

Volume:1 Number : 6

# విషయ సూచిక


| క్ర.సంఖ్య | విషయం | పేజీ.సంఖ్య |
|---|---|---|
| 1(A) | నవంబర్ 2022 నెలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలు<br>(రాజకీయ, ఆర్థిక, జాతీయ & అంతర్జాతీయ అంశాలు) | 01 |
| B | వ్యక్తులు & స్థలాలు | 10 |
| C | అవార్డులు | 11 |
| D | క్రీడారంగం | 14 |
| E | సైన్స్ & టెక్నాలజీ, విపత్తు నిర్వహణ,పర్యావరణం & జీవావరణ శాస్త్రం | 16 |
| F | జనరల్ నాలెడ్జ్ | 19 |
| 2 | జనరల్ స్టడీస్ (భారత దేశం) | |
| A | భారత రాజ్యాంగము మరియు రాజనీతి శాస్త్రము | 24 |
| B | భారత ఆర్థిక వ్యవస్థ | 27 |
| C | భారత దేశ భౌగోళిక శాస్త్రం | 30 |
| D | భారతదేశ చరిత్ర | 34 |
| E | జనరల్ సైన్స్ | 38 |
| F | అరిథ్మెటిక్ | 39 |
| G | రీజనింగ్ | 41 |
| H | సామాజిక శాస్త్రం | 43 |
| 3 | జనరల్ స్టడీస్ (తెలంగాణ) | |
| A | తెలంగాణ ఆర్థికవ్యవస్థ | 46 |
| B | తెలంగాణ భౌగోళికశాస్త్రం | 48 |
| C | తెలంగాణ స్వాతంత్ర్య ఉద్యమం | 50 |
| D | తెలంగాణ చరిత్ర, సంస్కృతి, కళలు | 51 |
| E | తెలంగాణ ప్రభుత్వ విధానాలు మరియు పథకాలు | 53 |
| 4 | సివిల్ సర్వీస్ & గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కోసం వ్యాసాలు | 55 |
| 5 | ముఖ్యమైన అంశాల నిర్వచనాలు () | 65 |
| 6 | విజయ గాథలు | 66 |
| 7 | మాక్ టెస్ట్ | 67 |
| 8 | రాబోయే పోటీ పరీక్షల నోటిఫికేషన్లు | 101 |
| 9 | TS BC స్టడీ సర్కిల్స్ సోషల్ మీడియా లింక్లు | 102 |

# 1-A. నవంబర్ 2022 కు సంబంధించిన ముఖ్యమైన అంశాలు

## (రాజకీయ, ఆర్థిక, జాతీయ & అంతర్జాతీయ అంశాలు) (TS BC స్టడీ సర్కిల్ - హైదరాబాద్)

## అంతర్జాతీయ అంశాలు

**తొలి భారతీయ అమెరికన్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా అరుణా మిల్లర్:** తెలుగు మహిళ కాట్రగడ్డ అరుణ మిల్లర్ ( 58) అమెరికాలో చరిత్ర సృష్టించారు. దేశంలో జరుగుతున్న మధ్యంతర ఎన్నికల్లో మేరీలాండ్ రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్‌గా



ఎన్నికయ్యారు. ఈ ఘనత సాధించిన తొలి ఇండియన్ అమెరికన్ గా రికార్డుకెక్కారు. డెమొక్రాటిక్ పార్టీ తరఫున అరుణ రికార్డు మెజార్టీతో గెలిచారు. రిపబ్లికన్ పార్టీ అనుకూల వర్గాలూ ఆమెకే మద్దతివ్వడంతో గెలుపు సులభమైంది. అమెరికాలో రాష్ట్రస్థాయిలో గవర్నర్ తర్వాత లెఫ్టినెంట్ గవర్నర్ పదవి అత్యంత కీలకం.

కాట్రగడ్డ అరుణ మిల్లర్ స్వస్థలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉమ్మడి కృష్ణా జిల్లాలోని పెదపారుపూడి మండలం వెంట్రప్రగడ గ్రామం. ఆమె 1964 నవంబర్ 6న జన్మించారు. తల్లిదండ్రులు , సోదరుడు, సోదరితో కలిసి 1972లో అమెరికా చేరుకున్నారు. తండ్రి కాట్రగడ్డ వెంకటరామారావు ఐబీఎం సంస్థలో మెకానికల్ ఇంజనీర్‌గా పనిచేశారు. న్యూయార్క్ లో ప్రాథమిక విద్య అనంతరం అరుణ 'మిస్సౌరీ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ'లో సివిల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ పూర్తిచేశారు. ఐదుగురు భారత అమెరికన్ల విజయం : అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ప్రతినిధుల సభకు ఐదుగురు భారత–అమెరికన్లు ఎన్నికయ్యారు. వీరంతా అధికార డెమొక్రాటిక్ పార్టీ తరఫున నెగ్గడం విశేషం. వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెషనల్ జిల్లాల నుంచి రాజా కృష్ణమూర్తి , రో ఖన్నా , అమీ బేరా , ప్రమీలా జయపాల్ , థానేదార్ ప్రతినిధుల సభలో అడుగు పెట్టనున్నారు.

**G-20: భారత్ నాయకత్వం:** అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న పెద్ద దేశాలతో కూడిన జి–20 కి నాయకత్వం వహించ నుండడం భారత్‌కు గర్వకారణమని ప్రధాని మోదీ చెప్పారు. జి–20 కి భారత నాయకత్వానికి సంబంధించిన లోగో, థీమ్, వెబ్‌సైట్‌ను మోదీ ఆవిష్కరించారు. 20 అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలతో కూడిన ఈ గ్రూప్‌నకు ప్రస్తుతం ఇండోనేషియా నాయకత్వం వహిస్తోంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి నాయకత్వ బాధ్యతలను భారత్ స్వీకరించనుంది.

**బాలీలో శిఖరాగ్ర సదస్సు:** జి–20లో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, ఇండియా, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా , మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా,దక్షిణాఫ్రికా, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్(యూకే) , అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఈయూ) సభ్యదేశాలుగా కొనసాగుతున్నాయి. ఈ ఏడాది జి –20 శిఖరాగ్ర సదస్సు ఇండోనేషియాలోని బాలీలో నవంబర్ 15, 16వ తేదీల్లో జరుగనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరు కానున్నారు.

**COP27:** వాతావరణ మార్పులు , దుష్పరిణామాలపై చర్చలు: ప్రపంచాన్ని బెంబేలెత్తిస్తున్న వాతావరణ మార్పులు , ఉక్రెయిన్–రష్యా యుద్ధం , ఆకాశాన్నంటుతున్న ద్రవ్యోల్బణం , ఆహారం, ఇంధన కొరత వంటి ప్రతికూల పరిణామాల నడుమ భాగస్వామ్యపక్షాల సదస్సు (కాప్–27) నవంబర్ 6న ప్రారంభమయ్యింది. ఈజిప్ట్ లోని ఎర్ర సముద్ర తీరప్రాంత నగరం షెర్మ్‌ఎల్–షేక్ ఇందుకు వేదికగా మారింది. ప్రపంచదేశాల నుంచి వందలాది మంది ప్రతినిధులు హాజరయ్యారు.

**2015–2022. ఎనిమిదేళ్లు అత్యంత వేడి:** న్యూఢిల్లీ: పారిశ్రామిక విప్లవం (1850–1900) కంటే ముందునాటి సగటు ఉష్ణోగ్రత కంటే 2022లో అంతర్జాతీయంగా ఉష్ణోగ్రత 1.15 డిగ్రీల సెల్సియస్ అధికంగా ఉండనుందని ప్రపంచ వాతావరణ సంస్థ(డబ్ల్యూఎంఓ) వెల్లడించింది. ఫలితంగా 2015 నుంచి 2022 దాకా.. ఎనిమిదేళ్లు 'అత్యంత వేడి' సంవత్సరాలుగా రికార్డుకెక్కుతాయని తెలియజేసింది. ఈజిప్ట్ లో జరుగుతున్న కాప్–27 సదస్సు సందర్భంగా నవంబర్ 6న ఈ మేరకు ఒక నివేదిక విడుదల చేసింది. 1993 నుంచి ఇప్పటిదాకా సముద్ర నీటి మట్టం రేటు రెండింతలు పెరిగిందని వెల్లడించింది. 2022 సంవత్సరం ఐదు లేదా ఆరో అత్యంత వేడి సంవత్సరంగా రికార్డులో చేరుతుందని ప్రపంచ వాతావరణ సంస్థ వివరించింది.

**'గ్రే లిస్టు' నుంచి బయటపడిన పాకిస్థాన్ :** ఉగ్రవాద సంస్థలకు నిధులు సరఫరా చేస్తోందన్న కారణంతో పాక్‌ను గ్రే లిస్టులో ఉంచిన ఆర్థిక చర్యల కార్యదళం (ఎఫ్ఏటీఎఫ్) తాజాగా ఆ జాబితా నుంచి తొలగించింది. పాక్‌తోపాటు నికారాగువా కూడా గ్రే లిస్టు నుంచి బయటపడింది. మయన్మార్ గ్రే లిస్టు నుంచి బ్లాక్ లిస్టులోకి వెళ్లింది. గ్రే లిస్టు , బ్లాక్ లిస్టులో ఉన్న దేశాలు అంతర్జాతీయ సంస్థల నుంచి నిధుల పొందడం చాలా కష్టం. ఈ దేశాలకు ముఖ్యంగా అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంక్, ఏడీబీ, యూరోపియన్ యూనియన్ వంటి సంస్థలు ఆర్థిక సాయం చేసేందుకు వెనకాడుతాయి.




**22.2 కోట్ల మంది పిల్లలపై పేదరికం , విపత్తుల ప్రభావం :** భారత్‌లో 51 శాతం మంది చిన్నారుల(22.2 కోట్లు) జీవితాలపై పేదరికం, పర్యావరణ సంక్షోభాలు ప్రభావం చూపిస్తున్నట్లు 'జెనరేషన్ హోప్ : 2.4 బిలియన్ రీజన్స్ టు ఎండ్ ది గ్లోబల్ క్లైమేట్ అండ్ ఇన్ ఈక్వాలిటీ క్రైసిస్ ' నివేదిక పేర్కొంది. ఆసియా వ్యాప్తంగా ఈ సంఖ్య 35 కోట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. బాలల హక్కుల సంస్థ 'సేవ్ ది చిల్డ్రన్ '. బ్రస్సెల్‌లోని వ్రిజ్ విశ్వవిద్యాలయ పరిశోధకులు కలిసి ఈ నివేదికను వెలువరించారు. దీని ప్రకారం – కంబోడియాలో అత్యధికంగా 72 శాతం పిల్లలు పేదరికం ,పర్యావరణ సంక్షోభాల జంట ముప్పును ఎదుర్కొంటున్నారు.ఆ తర్వాతి స్థానాల్లో మయన్మార్ (64 శాతం) , అఫ్గానిస్థాన్ (57 శాతం) చిన్నారులు ఉన్నారు. సంఖ్యాపరంగా భారత్ ప్రపంచంలోనే తొలి స్థానంలో ఉన్నట్లు నివేదిక పేర్కొంది. భారత్‌లో 35.19 కోట్ల మంది పిల్లలపై ఏటా ఒక్క వాతావరణ వైపరీత్యమైనా ప్రభావం చూపుతోంది. పేదరికం కారణంగా వారిలో కొందరికి దీన్నుంచి రక్షించుకోవడానికి తగిన వనరులు లేవు.



**పెట్రోల్, డీజిల్ కార్ల తయారీపై EU BAN :** 2035 నుంచి పెట్రోల్ , డీజిల్ కార్లు, వ్యాన్ల తయారీపై యూరోపియన్ యూనియన్ దేశాలు నిషేధం విధించనున్నాయి. ఇందుకు సంబంధించిన మొట్టమొదటి 'ఫిట్ ఫర్ 55 'ప్యాకేజీపై ఈయూ ప్రతినిధులు అక్టోబర్ 27న అంగీకారానికి వచ్చారు. ఈ దశాబ్దం చివరికల్లా గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను 55% మేర తగ్గించడమే ఈ ప్యాకేజీ ఉద్దేశం. దీని ప్రకారం.. కార్లు , వ్యాన్ల నుంచి వెలువడే ఉద్గారాలను 2030 నాటికి 55 శాతానికి తగ్గించి, 2035 కల్లా వందశాతం లక్ష్యాన్ని చేరుకోవాల్సి ఉంది. ఒప్పందం అమల్లోకి రావాలంటే ముందుగా ఈయూ పార్లమెంట్, సభ్యదేశాలు ఆమోదం తెలిపాల్సి ఉంటుంది. 2050 నాటికి వాయు ఉద్గారాలను పూర్తిగా తగ్గించి , ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రోత్సాహమివ్వాలని ఈయూ యోచిస్తోంది.

**48 ఏళ్లలో 69 శాతం తగ్గిన వన్యప్రాణులు :** విశ్వవ్యాప్తంగా వన్యప్రాణుల సంఖ్య 1970తో పోలిస్తే... 2018లో 69శాతం తగ్గిందని ప్రపంచ వన్యప్రాణులు , జీవరాశుల నివేదిక 2022 పేర్కొంది. ఉష్ణమండల ప్రాంతాల్లో వెన్నెముక కలిగిన జీవుల క్షీణత దిగ్భ్రాంతికరంగా ఉందని నివేదిక వెల్లడించింది. లాటిన్ అమెరికా , కరేబియన్ ప్రాంతాల్లో వీటి తగ్గుదల మరింత ఎక్కువగా ఉందని వివరించింది. అక్కడ కొన్నిచోట్ల ఈ క్షీణత సరాసరిన 94 శాతం వరకు ఉందని పేర్కొంది. ఆఫ్రికాలో 66 శాతం, ఆసియాలో 55 శాతం తగ్గుదల ఉందని తెలిపింది.



**కెనడాలో హిందూ వారసత్వ నెలగా నవంబరు :** నవంబరు నెలను హిందు వారసత్వ మాసంగా అధికారికంగా గుర్తిస్తున్నట్లు కెనడా ప్రకటించింది. బహుళ సంస్కృతుల దేశ పురోగతిలో హిందు వర్గం ( 8,30,000 మంది) పాత్ర ప్రాముఖ్యతను గుర్తిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. నవంబరు నెలను హిందు వారసత్వ మాసంగా ప్రకటించాలంటూ. అధికార లిబరల్ పార్టీకి చెందిన చంద్ర ఆర్య మే నెలలో హౌస్ ఆఫ్ కామన్స్‌లో తీర్మానం ప్రవేశపెట్టారు.



**భారత్‌కు అతిపెద్ద చమురు సరఫరాదారుగా రష్యా :** అక్టోబరులో భారత్‌కు అత్యధిక చమురు సరఫరా చేసిన దేశంగా రష్యా నిలిచింది. ఎప్పుడూ ఈ జాబితాలో ముందుండే సౌదీ అరేబియా, ఇరాక్‌ను ఈసారి రష్యా వెనక్కి నెట్టింది. 2022,మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత చమురు దిగుమతుల్లో రష్యా వాటా 0.2 శాతం. అదే అక్టోబరులో రోజుకు 9,35,556 పీపాల చమురును దిగుమతి చేసుకోవడం గమనార్హం. గత నెల చమురు దిగుమతుల్లో దీని వాటా 22శాతం. అదే సమయంలో ఇరాక్ నుంచి 20.5శాతం, సౌదీ అరేబియా నుంచి 16 శాతం చమురు దిగుమతి అయింది.



**"శ్రమ నీ ఆయుధం అయితే, విజయం నీ బానిస అవుతుంది"**

**ఫిలిప్పీన్స్‌లో జన్మించిన '800 కోట్ల' బేబీ.. ప్రపంచ జనాభా 800,00,00,000 :** ప్రపంచవ్యాప్తంగా మొత్తం జనాభా 800 కోట్ల మార్కును దాటేసింది. '800 కోట్ల' శిశువు నవంబర్ 15 రోజున భూమిపై కన్ను తెరిచింది. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జన్మించిన చిన్నారి పాపతో ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరినట్లు ఐక్యరాజ్యసమితి ప్రకటించింది.

ఇది వేడుక చేసుకోవాల్సిన సందర్భమేనని, అదే సమయంలో కోట్లాది మంది శాంతియుతంగా జీవించడానికి అనువైన ప్రపంచాన్ని ఎలా సృష్టించాలో అందరూ ఆలోచించాలని సూచించింది. '800 కోట్ల ఆశలు, 800 కోట్ల స్వప్నాలు, 800 కోట్ల అవకాశాలు. మన భూ గ్రహం ఇక 800 కోట్ల మంది ప్రజలకు ఆవాసం ' అంటూ ఐక్యరాజ్యసమితి జనాభా నిధి(యూఎన్ఎఫ్‌పీఏ) ట్వీట్ చేసింది.

పేదరిక నిర్మూలన, ఆరోగ్య రంగంలో పురోగతి, అందరికీ విద్య వంటి అంశాల్లో మానవ జాతి సాధిస్తున్న విజయాలు ప్రపంచ జనాభా వృద్ధికి కారణాలని పేర్కొంది. 1800 సంవత్సరం వరకూ 100 కోట్లలోపే ఉన్న ప్రపంచ జనాభా మరో వందేళ్లలోనే 200 కోట్లకు చేరిందని ప్రకటించింది.

యూఎన్ఎఫ్‌పీఏ ఇంకా ఏం చెప్పిందంటే.

– ప్రస్తుతం ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న దేశం చైనా. వచ్చే ఏడాదికల్లా.. అంటే 2023లో జనాభాలో భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుంది.

– ప్రపంచవ్యాప్తంగా జనాభా గత 12 ఏళ్లలోనే 100 కోట్లు పెరిగింది.

– కొన్నేళ్లుగా జనాభా వృద్ధి నెమ్మదించింది. అయినప్పటికీ 2037 నాటికి 900 కోట్లకు, 2057 నాటికి 1,000 కోట్లకు చేరుకోనుంది.

– 2080 దశకం నాటికి జనాభా 1,040 కోట్లకు చేరుకుంటుంది. అదే గరిష్ట స్థాయి. 2100 సంవత్సరం దాకా పెద్దగా మార్పు ఉండదు.

– 2023లో భారత్‌లో జనాభా సగటు వయస్సు 28.7 సంవత్సరాలు. ఇది చైనాలో 38.4, జపాన్‌లో 48.6 ఏళ్లు. ప్రపంచ జనాభా సగటు వయస్సు 30.3 ఏళ్లు. భారత్ యువ జనాభాతో కళకళలాడనుంది.

– ప్రస్తుతం భారత్ జనాభా 141.2 కోట్లు. చైనా జనాభా 142.6 కోట్లు. 2050లో భారత్ జనాభా 166.8 కోట్లు, చైనా జనాభా 131.7 కోట్లు కానుంది.

స్థిరంగా భారత్ జనాభా వృద్ధి : భారత్ జనాభా వృద్ధిలో స్థిరత్వం ఏర్పడనుందని యూఎన్ఎఫ్‌పీఏ వెల్లడించింది. జనాభా పెరుగుదల ఎక్కువ, తక్కువ కాకుండా, స్థిరంగా కొనసాగే అవకాశాలు ఉన్నట్లు తెలిపింది. ప్రభుత్వ విధానాలు , మెరుగైన ఆరోగ్య వ్యవస్థలు, కుటుంబ నియంత్రణ వంటి చర్యలు ఫలితాలను ఇస్తున్నట్లు పేర్కొంది. టోటల్ ఫెర్టిలిటీ రేటు (సగటున ఒక్కో మహిళ జన్మనిచ్చే శిశువుల సంఖ్య) 2.2 కాగా, రాబోయే రోజుల్లో ఇది 2కు పడిపోతుందని అంచనా వేసింది.

**"సాధించిన దానితో సంతృప్తి పొందటం ప్రారంభిస్తే, అక్కడితో అభివృద్ధి ఆగిపోయినట్లే"**


**ఏసియస్-భారత్ స్నేహ సంవత్సరంగా 2022 :** ఏసియన్‌తో భారతదేశం 30 సంవత్సరాల భాగస్వామ్యాన్ని గుర్తుచేసుకుంటూ 2022 సంవత్సరాన్ని ఏసియన్-భారతదేశ స్నేహ సంవత్సరంగా ప్రకటించబడింది. ఈ వేడుకను సంవత్సరం పొడవునా జరుపుకోవడానికి వరుస కార్యక్రమాలను ప్లాన్ చేశారు. ఇందులో భాగంగా భారత మీడియా



ప్రతినిధి బృందం నవంబర్ 8 నుంచి 13వ తేదీ వరకు ఏసియన్-భారత్ మీడియా మార్పిడి కార్యక్రమం కింద సింగపూర్ , కంబోడియా పర్యటన చేసింది. భారత్ మొదట సెక్టోరల్ భాగస్వామిగా 1992లో ఏసియన్‌లో చేరింది. అనంతరం ఏసియన్‌తో సంబంధాలు పెరుగడంతో మన హోదాను 1996లో డైలాగ్ పార్టనర్‌గా మార్చారు. 2022లో ఈ సంబంధాన్ని శిఖరాగ్ర స్థాయికి అప్ గ్రేడ్ చేశారు. చివరకు 2012లో ఇది వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఎలివేట్ చేయబడింది.

## జాతీయ అంశాలు

**EWS కోటా చెల్లుతుంది... చరిత్రాత్మక తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు** : అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు (ఈడబ్ల్యూఎస్) EWS 10 శాతం రిజర్వేషన్ల కోటా విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో విజయం లభించింది.ఈడబ్ల్యూఎస్ కల్పిస్తూ తీసుకొచ్చిన 103వ రాజ్యాంగ సవరణ చెల్లుబాటు అవుతుందంటూ సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. సీజేఐ జస్టిస్ యు.యు.లలిత్



సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ మేరకు మెజారిటీ తీర్పు ఇచ్చింది. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు చెల్లుబాటు అవుతాయని న్యాయమూర్తులు జస్టిస్ దినేశ్ మహేశ్వరి , జస్టిస్ బేలా ఎం త్రివేదీ, జస్టిస్ జేబీ పార్దీవాలా, వాటిని కొట్టేస్తూ సీజేఐ జస్టిస్ లలిత్, జస్టిస్ ఎస్.రవీంద్ర భట్ తీర్పు ఇచ్చారు. ఈ కోటా రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ఉల్లంఘించదని మెజారిటీ న్యాయమూర్తులు పేర్కొన్నారు. ప్రభుత్వోద్యోగాలు , విద్యా సంస్థల్లో ఆర్థికంగా వెనకబడ్డ వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 2019లో మోదీ ప్రభుత్వం 103వ రాజ్యాంగ సవరణ తీసుకొచ్చింది. దీని చెల్లుబాటును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 40 పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిని సుదీర్ఘంగా విచారించిన ధర్మాసనం సెప్టెంబర్ 27న తీర్పు రిజర్వు చేసింది. నవంబర్ 7న సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై నాలుగు వేర్వేరు తీర్పులు వెలువరించింది. వాటిని 30 నిమిషాలకు పైగా చదివింది. జస్టిస్ దినేష్ మహేశ్వరి ఈ తీర్పును చదివారు. జస్టిస్ రవీంద్ర భట్ తీర్పుతో ఏకీభవిస్తున్నట్లు సీజేఐ లలిత్ పేర్కొన్నారు.

"ఆర్థిక ప్రమాణాలపై రిజర్వేషన్ ప్రవేశపెట్టడం అనుమతించదగినదే. కానీ ఎస్సీఎస్టీ , ఓబీసీల్లో వెనకబడిన తరగతుల వారు ప్రయోజనాలు పొందుతున్నారనే కారణంతో వారిని మినహాయించడం ఏకపక్షం. 103వ రాజ్యాంగ సవరణ చట్టంలోని సెక్షన్ 3 రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ఉల్లంఘిస్తోంది. కనుక అది రాజ్యాంగ విరుద్ధం. అందుకే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కొట్టేస్తున్నాం" – సీజేఐ జస్టిస్ లలిత్, జస్టిస్ ఎస్.రవీంద్ర భట్.

“ఆర్థిక ప్రమాణాలపై ఏకవచనంతో రూపొందించిన రిజర్వేషన్ రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని ఉల్లంఘించదు. రాజ్యాంగ సవరణ రిజర్వేషన్ల 50 శాతం సీలింగ్ పరిమితి మించనందకు , ఎస్సీఎస్టీ, ఓబీసీలను ఈడబ్ల్యూఎస్‌ల నుంచి మినహాయించినంత మాత్రాన ప్రాథమిక నిర్మాణాన్ని ఉల్లంఘించినట్లు చెప్పలేం” – జస్టిస్ దినేశ్ మహేశ్వరి.

“103వ రాజ్యాంగ సవరణను కొట్టేయలేం. అది చెల్లుబాటవుతుంది. ఈడబ్ల్యూఎస్ వర్గం లబ్ధి కోసం పార్లమెంటు తీసుకున్న సకారాత్మక చర్యగా దాన్ని చూడాలి. అయితే రిజర్వేషన్లకు కాలపరిమితి ఉండాలి. పార్లమెంటు , శాసనసభల్లో ఎస్సీ, ఎస్టీ ప్రాతినిధ్య గడువుకు కాలపరిమితి ఉంది. పార్లమెంటులో ఆంగ్లో ఇండియన్ల రిజర్వేషన్లకు తెర పడింది. స్వాతంత్ర్య అమృతోత్సవాల వేళ సమాజ విస్తృత ప్రయోజనాల నిమిత్తం రిజర్వేషన్ల వ్యవస్థను పునఃపరిశీలించాల్సిన అవసరముది ” – జస్టిస్ బేలా ఎం త్రివేది . “జస్టిస్ త్రివేదీ తీర్పుతో ఏకీభవిస్తున్నా. కానీ రిజర్వేషన్లను నిరవధికంగా కొనసాగిస్తే అవి స్వార్థ ప్రయోజనాలుగా మారే ప్రమాదముంది. వాటిని కేవలం పదేళ్లపాటు అమలు చేయడం ద్వారా సామాజిక సామరస్యాన్ని తీసుకురావాలని అంబేడ్కర్ యోచించారు. కానీ ఏడు దశాబ్దాలుగా కొనసాగుతూనే ఉన్నాయి. రిజర్వేషన్లు బలహీనవర్గాల సామాజిక , విద్యాపరమైన వెనకబాటు తొలగించే కసరత్తులా మాత్రమే ఉండాలి” – జస్టిస్ జేబీ పార్దీవాలా

## 500 ఏళ్లనాటి పురాతన హనుమాన్ విగ్రహాన్ని భారత్‌కు అప్పగించినట్లు అమెరికా వెల్లడించింది:



అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ , భారత ఎన్ ఫోర్స్‌మెంట్ అధికారులు కలిసి 500 ఏళ్ల పురాతనమైన హనుమాన్ విగ్రహాన్ని స్వాధీనం చేసుకొన్నట్లు వెల్లడించారు.

## ‘రెండు వేళ్ల’ పరీక్షను ఆపేయాలని, వైద్య పాఠ్యాంశాల్లోంచి కూడా తొలగించాలని సుప్రీంకోర్టు కేంద్రానికి సూచన

లైంగిక వేధింపులు, అత్యాచార బాధితులకు ‘రెండు వేళ్ల’ పరీక్ష నిర్వహించడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఇంత పురోగతి, అభివృద్ధి చెందిన తర్వాత కూడా ఆ విధంగా పరీక్షలు చేయడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది వారిని మరింత బాధించడమేనని స్పష్టం చేసింది. అత్యాచారం, హత్య కేసులో నిందితుని హైకోర్టు విడుదల చేయడాన్ని సవాలు చేస్తూ జార్ఖండ్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తులు జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ హిమా కోహ్లిలతో కూడిన ధర్మాసనం అక్టోబర్ 31న విచారణ జరిపింది. లైంగిక వేధింపులు , అత్యాచారాలకు గురై ప్రాణాలతో బయటపడిన వారికి రెండు వేళ్ల పరీక్ష జరపకుండా చూడాలని కేంద్ర ఆరోగ్య శాఖకు ధర్మాసనం సూచించింది. నిందితున్ని విడుదల చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేసింది. అతన్ని దోషిగా నిర్ధారిస్తూ ట్రయల్ కోర్టు విధించిన జీవిత ఖైదునే ఖరారు చేస్తూ తీర్పు వెలువరించింది.



**“ముందుకు వెళ్ళలేని ప్రతి మనిషీ వెనక్కు వెళ్ళాల్సిందే”**

**చక్కెర ఎగుమతులపై నిషేధాన్ని కేంద్రం మరో ఏడాది పొడిగించింది :** దేశంలో నిత్యావసర సరుకుల ధరలను అదుపులో పెట్టేందుకు ప్రభుత్వం గతేడాది మే నెల నుంచి అక్టోబర్ వరకు చక్కెర ఎగుమతులపై ఆంక్షలు విధించింది. తాజాగా ఆ నిషేధాన్ని వచ్చే ఏడాది అక్టోబర్ వరకు పొడిగించింది.

**SIMBEX-2022: విశాఖలో 'ఇండో– సింగపూర్'నౌకా విన్యాసాలు :** విశాఖ తీరం బంగాళాఖాతంలో భారత్– సింగపూర్ ద్వైపాక్షిక 'మారిటైం సింబెక్స్– 2022' విన్యాసాలు అక్టోబరు 26, 27వ తేదీల్లో నిర్వహించినట్లు తూర్పు నౌకాదళ వర్గాలు తెలిపాయి. 28వ తేదీన ప్రారంభమైన సీఫేజ్ విన్యాసాలు 30 వరకు కొనసాగినట్లుగా పేర్కొన్నాయి.



**GST : అక్టోబర్లో రూ.1.52 లక్షల కోట్లు :** వస్తు సేవల పన్ను (జీఎస్టీ ) వసూళ్లు అక్టోబర్లో రూ.1.52 లక్షల కోట్లుగా నమోదయ్యాయి : 2021 ఇదే నెలతో పోల్చితే ఈ వసూళ్లు 16.5 శాతం అధికం. ఇక ఈ స్థాయిలో వసూళ్లు జరగడం




జీఎస్టీ చరిత్రలో రెండవసారి. ఈ ఏడాది ఏప్రిల్లో జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో రూ.1.68 లక్షల కోట్లు నమోదుకాగా, సెప్టెంబర్లో ఈ విలువ రూ.1.48 లక్షల కోట్లుగా ఉంది. పండుగల సీజన్లో ఎకానమీ ఉత్సాహభరిత క్రియాశీలతను తాజా గణాంకాలు ప్రతిబింబిస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

**గణాంకాల్లో కొన్ని ముఖ్యాంశాలు :** అక్టోబర్లో మొత్తం రూ.1,51,718 కోట్ల వసూళ్లు జరిగాయి. ఇందులో సెంట్రల్ జీఎస్టీ రూ.26,039 కోట్లు. స్టేట్ జీఎస్టీ రూ.33,396 కోట్లు. ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ రూ.81,778 కోట్లు (వస్తు దిగుమతులపై రూ.37,297 కోట్లుసహా). సెస్ రూ.10,505 కోట్లు (వస్తు దిగుమతులపై రూ.10,505 కోట్లుసహా) జీఎస్టీ వసూళ్లు వరుసగా 8 నెలలుగా రూ.1.40 లక్షల కోట్లు పైబడ్డాయి. ఇందులో రెండు నెలలు రూ.1.50 లక్షల కోట్లు దాటాయి.



2022 నుంచి ఇలా...

| నెల | జీఎస్టీ ఆదాయం (రూ.కోట్లలో) |
|---|---|
| జనవరి 2022 | 1,40,986 |
| ఫిబ్రవరి | 1,33,026 |
| మార్చి | 1,42,095 |
| ఏప్రిల్ | 1,67,650 |
| మే | 1,40,885 |
| జూన్ | 1,44,616 |
| జూలై | 1,48,995 |
| ఆగస్టు | 1,43,612 |
| సెప్టెంబర్ | 1,47,686 |

**దేశంలో 2.5 లక్షల మందికిపైగా శతాధిక వయోవృద్ధ ఓటర్లు :** స్వతంత్ర భారతదేశంలో మొదటిసారిగా ఓటుహక్కు వినియోగించుకున్న వారిలో ఒకరైన శ్యాం శరణ్‌నేగీ ఇటీవల మరణించారు. 106 ఏళ్ల వయస్సు కలిగిన ఆయన తుదిశ్వాస విడవడానికి మూడు రోజుల ముందు చివరిసారిగా ఓటుహక్కు వినియోగించుకోవడం విశేషం. ఆయనలాగే దేశంలో ప్రస్తుతం వందేళ్లు దాటిన శతాధిక వయోవృద్ధులు సుమారు 2.5 లక్షల మంది ఓటుహక్కు కలిగి ఉన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం గణాంకాల ప్రకారం– ఓటర్ల జాబితాలో 2,55,598 మంది శతాధిక వృద్ధులు ఉండటం గమనార్హం.



**వందేమాతరం, జనగణమనకు సమాన హోదా :** జాతీయ గీతం 'జనగణమన'కు, 'వందేమాతరం' గేయానికి సమాన హోదా ఉందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు దిల్లీ హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. జాతీయ గీతం 'జనగణమన'కి సమానమైన హోదాను 'వందేమాతరం' గేయానికి కూడా కల్పించాలని కోరుతూ,, దాఖలైన పిటిషన్ పై కేంద్రం తాజాగా స్పందించింది. దేశంలోని ప్రతి పౌరుడు ఈ రెండింటికి సమాన గౌరవం ఇవ్వాలని స్పష్టం చేసింది.

**పదేళ్లకోసారి ఆధార్ ధ్రువీకరణ తప్పనిసరి :** ఆధార్ నిబంధనలను తాజాగా కేంద్రం సవరించింది. ఆధార్ పొందిన ప్రతి వ్యక్తి పదేళ్లకోసారి తమ వ్యక్తిగత వివరాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను అప్‌డేట్ చేసుకోవాలని కోరింది. దీనివల్ల ప్రభుత్వాల వద్ద ఆధార్ సమాచారం కచ్చితత్వంతో నిక్షిప్తం అవుతుందని తెలిపింది.




**పౌరసత్వమిచ్చే అధికారం కలెక్టర్లకు :** దేశానికి పొరుగునున్న అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ ల నుంచి వలస వచ్చే హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు, క్రిస్టియన్లకు భారత పౌరసత్వాన్ని మంజూరు చేసే అధికారాన్ని 9 రాష్ట్రాల పరిధిలోని (గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హరియాణ, పంజాబ్, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, దిల్లీ, మహారాష్ట్ర) 31 జిల్లాల కలెక్టర్లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. ఆ రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులకు కూడా ఈ అధికారాన్ని కల్పించింది.



**ప్రపంచంలో రెండో అతిపెద్ద ఉక్కు ఉత్పత్తిదారుగా భారత్ :** భారతదేశం ప్రపంచంలో రెండో అతిపెద్ద ఉక్కు ఉత్పత్తిదారుగా అవతరించింది. గతంలో రెండో స్థానంలో ఉన్న జపాన్‌ను భారతదేశం వెక్కునెట్టింది. ప్రస్తుతం చైనా అధికంగా ఉక్కు ఉత్పత్తి చేస్తున్న దేశంగా ఉంది. చైనా ప్రపంచ ఉక్కు ఉత్పత్తిలో 57% వాటాను కలిగి ఉంది.



"ఒక గమ్యమంటూ లేనివారికి ఏ లాంతరూ దారి చూపలేదు"

## Economy

**ప్రజల వద్ద ఉన్న డబ్బు రూ. 30 లక్షల కోట్లు** : ప్రజల వద్ద ఉన్న నగదు విలువ 2022, అక్టోబరు 21 నాటికి గణనీయంగా పెరిగి రూ. 30.88 లక్షల కోట్లకు చేరింది. పెద్ద నోట్లను రద్దు చేసి ఆరేళ్లు గడిచిన తర్వాత కూడా నగదు చలామణి భారీ ఎత్తున కొనసాగుతుండడం గమనార్హం. నోట్ల రద్దును ప్రకటించిన 2016, నవంబరు 8 నాటితో పోలిస్తే ప్రజల వద్ద ఉన్న నగదు విలువ 71.84 శాతం పెరిగినట్లు ఆర్‌బీఐ తాజా గణాంకాలు వెల్లడించాయి. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడం, నకిలీ కరెన్సీని అరికట్టడం , నల్ల ధనాన్ని వెలికితీయడమే లక్ష్యంగా.. కేంద్ర ప్రభుత్వం రూ.500, రూ.1,000 నోట్లను రద్దు చేసిన విషయం తెలిసిందే.

**ఇక అమ్మకానికి ట్విట్టర్ 'బ్లూ టిక్'** : ట్విట్టర్‌లో యూజర్ నేమ్ అధికారికమైనది, ప్రముఖమైనదని నిర్ధారించే వెరిఫికేషన్ బ్లూ టిక్ కోసం ఇక నెలకు 8 డాలర్లు చెల్లించాల్సిందే. సంస్థ కొత్త బాస్ , ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ( 51) తీసుకున్న ఈ మేరకు ప్రకటించారు. "ప్రజలకు అధికారం! బ్లూ టిక్‌కు నెలకు 8 డాలర్లు" అంటూ నవంబర్ 1న ఆయన ట్వీట్ చేశారు.



ఈ చార్జీ కొనుగోలు శక్తి ప్రాతిపదికగా ఒక్కో దేశానికి ఒక్కోలా ఉంటుందని చెప్పుకొచ్చారు. "బ్లూ టిక్ యూజర్లకు ఇకపై రిప్లైలు , మెన్షన్లు, సెర్చ్‌ల్లో జర్లకు మరింత ప్రయారిటీ దక్కుతుంది. స్పామ్‌లు, స్కామ్‌ల బెడద తగ్గడమే గాక పెద్ద వీడియోలు , ఆడియోలు పోస్ట్ చేసుకోవచ్చు. యాడ్లు సగానికి తగ్గుతాయి" అంటూ తాను కల్పించబోయే సౌకర్యాలను ఏకరువు పెట్టారు. ఇకనుంచి రాజకీయ నాయకుల మాదిరిగా ఇతర ప్రముఖులకు కూడా పేరు కింద సెకండరీ ట్యాగ్ అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. కానీ ఆయన తాజా నిర్ణయంపై అన్ని వర్గాల నుంచి వ్యతిరేకత , విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇది వ్యాపార ధోరణికి పరాకాష్ఠ అంటూ యూజర్లు దుమ్మెత్తిపోస్తున్నారు. ట్విట్టర్ తన చేతుల్లోకి వస్తూనే సీఈఓ పరాగ్ అగర్వాల్ , లీగల్ హెడ్ విజయ గద్దెతో పాటు మరో ఇద్దరు అత్యున్నతాధికారులను వివాదాస్పద రీతిలో మస్క్ ఇంటికి పంపడం తెలిసిందే. నకిలీ ఖాతాల బెడదను నివారించేందుకు ట్విట్టర్ సరైన చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శల నేపథ్యంలో 2009లో బ్లూ టిక్‌ను సంస్థ ప్రవేశపెట్టింది.

"తన పొరపాట్ల నుంచే కాదు, ఇతరుల వైఫల్యాల నుంచి కూడా పాఠాలు నేర్చుకోవడం వివేకవంతుల లక్షణం"

# B.వ్యక్తులు & స్థలాలు


**ఇజ్రాయెల్ ప్రధానిగా నెతన్యాహూ :** ఇజ్రాయెల్‌లో రాజకీయ ప్రతిష్టంభనకు తెరపడింది. సార్వత్రిక ఎన్నికల్లో మాజీ



ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ (73)కు చెందిన లికడ్ పార్టీ ఆధ్వర్యంలోని సంకీర్ణ కూటమి విజయం సాధించింది. దాంతో, రికార్డు స్థాయిలో 15 ఏళ్లకుగా పైగా ప్రధానిగా చేసిన ఆయన మరోసారి పగ్గాలు చేపట్టనున్నారు. 120 స్థానాలున్న పార్లమెంటులో 64 స్థానాలతో లికడ్ కూటమి స్పష్టమైన మెజార్టీ సాధించింది.



**బ్రెజిల్ అధ్యక్ష ఎన్నికల్లో డ సిల్వా జయకేతనం :** 20 ఏళ్ల తర్వాత మళ్లీ అధికార పగ్గాలు: ఉత్కంఠభరితంగా జరిగిన బ్రెజిల్ అధ్యక్ష ఎన్నికల్లో వర్కర్స్ పార్టీ నేత , మాజీ దేశాధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూనా డ సిల్వా (77)ను స్వల్ప ఆధిక్యంతో విజయం వరించింది. అధ్యక్షుడు బోల్సోనారోను ఓడించి 20 ఏళ్ల తర్వాత తిరిగి అధికారాన్ని కైవసం చేసుకున్నారు. 1985 తర్వాత ప్రజాస్వామ్యంలోకి అడుగుపెట్టిన బ్రెజిల్‌లో అధికార పీఠంపై కూర్చున్న వ్యక్తి తదుపరి ఎన్నికల్లో ఓడిపోవడం ఇదే తొలిసారి! సిల్వాను అమెరికా అధ్యక్షుడు బైడెన్, రష్యా అధ్యక్షుడు పుతిన్, ప్రధాని మోదీ, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ అభినందించారు.



**వరుసగా 3వసారి ఎన్నికైన జిన్‌పింగ్ :** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ (69) చరిత్ర సృష్టించారు. అధికార కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (సీపీసీ) ప్రధాన కార్యదర్శిగా వరుసగా మూడోసారి ఎన్నికయ్యారు. పార్టీ వ్యవస్థాపకుడు మావో జెడాంగ్ తర్వాత ఈ ఘనత సాధించిన తొలి నాయకుడు ఆయనే! ఆయన ఐదేళ్లపాటు పదవిలో కొనసాగుతారు.

**ఆసియాలోని అత్యంత కాలుష్యమైన టాప్-10 నగరాల్లో ఎనిమిది భారత్‌లోనే ఉన్నాయి :**



వరల్డ్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ గణాంకాల ప్రకారం హరియాణాలోని గురుగ్రామ్ మొదటి స్థానంలో ఉంటే బీహార్‌లోని ధారుహెరా రెండో స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో రాజధాని ఢిల్లీ లేదు. ఇక గాలిలో నాణ్యతా ప్రమాణాలు అత్యుత్తమంగా ఉన్న నగరాల్లో ఆసియా మొత్తంగా తీసుకుంటే ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరం ఒక్కటే నిలవడం విశేషం. గురుగ్రామ్‌లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్(ఏక్యూఐ) ఉదయం 679 ఉంటే ధరుహెరలో 543గా ఉంది. ఆ తర్వాత స్థానాల్లో లక్నో (298), ఆనందపూర్ బెగుసరాయ్ (269) భోపాల్ (266) ఖడక్‌పడ (256) , దర్శన్ నగర్, చాప్రా (239) ఉన్నాయి.

**రూ.22వేల కోట్ల భారీ ప్రాజెక్టుకు మోదీ శంకుస్థాపన** : ఆత్మనిర్భర్ భారత్‌కు రక్షణ , ఏరోస్పేస్ రంగాలు మూలస్తంభాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనకు వెళ్లిన మోదీ.. వడోదరలో సీ –295 ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్ క్రాఫ్ట్ తయారీ కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టును రూ.22వేల కోట్ల వ్యయంతో టాటాల భాగస్వామ్యంతో ఎయిర్‌బస్ సంస్థ చేపడుతోంది. విమానయాన రంగంలో ఆత్మనిర్భరత సాధించేందుకు ఇది దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్టుగా మోదీ పేర్కొన్నారు.



## C.అవార్డులు

**చిరంజీవికి అరుదైన గౌరవం.. మోదీ ప్రత్యేక అభినందనలు** : ప్రఖ్యాత సినీ నటుడు , నిర్మాత చిరంజీవి (67)కి అరుదైన గౌరవం దక్కింది. నవంబర్ 20న గోవాలో ప్రారంభమైన 53వ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్ఎఫ్ఐ)లో 'ఇండియా ఫిలిం పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ – 2022'అవార్డుకు చిరంజీవిని ఎంపిక చేశారు. ఈ విషయాన్ని కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రకటించారు. ఈ సందర్భంగా చిరంజీవికి ట్విట్టర్‌లో అభినందనలు తెలియపారు. నాలుగు దశాబ్దాల సినీ జీవితంలో 150కిపైగా చిత్రాల్లో నటించారని , గొప్ప డ్యాన్సర్‌గా అభిమానులను అలరించారని కొనియాడారు. అద్భుతమైన నటనతో ప్రజల హృదయాలను గెలుచుకున్నారంటూ చిరంజీవిపై ప్రశంసల వర్షం కురిపించారు. 1978లో సినీ రంగంలో అడుగుపెట్టిన చిరంజీవి తెలుగు , తమిళ, కన్నడ, హిందీ చిత్రాల్లో నటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ప్రతిష్టాత్మక రఘుపతి వెంకయ్య అవార్డు అందుకున్నారు. 2006లో దేశంలో మూడో అత్యున్నత పౌర పురస్కారమైన 'పద్మభూషణ్' చిరంజీవిని వరించింది. ఆంధ్రా విశ్వవిద్యాలయం ఆయనను గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. చిరంజీవి 2012 నుంచి 2014 వరకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా సేవలందించారు. చిరంజీవిని అభినందించిన మోదీ... చిరంజీవికి ఇండియన్ ఫిలిం పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ - 2022 అవార్డు రావడం పట్ల భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన తెలుగులో ట్వీట్ చేశారు. ట్వీట్‌లో మోదీ ప్రస్తావిస్తూ.. 'చిరంజీవి ఒక విలక్షణమైన నటుడు. అద్భుతమైన వ్యక్తిత్వంతో , విభిన్న నటనాచాతుర్యంతో అనేక పాత్రలు పోషించి కొన్ని తరాల ప్రేక్షకుల అభిమానం , ఆదరణ చూరగొన్నారు'. అంటూ పోస్ట్ చేశారు. సినీ పరిశ్రమకు ఎనలేని సేవలు అందించిన ప్రముఖులకు పురస్కారాలు అందిస్తారు.



**"అడ్డంకులకు కుంగిపోతే అపజయం, వాటిని అనుభవాలుగా మలచుకోగలిగితే విజయం"**

**దలైలామాకు గాంధీ –మండేలా అవార్డు :** టిబెటన్ల ఆధ్యాత్మిక గురువు దలైలామా గాంధీ –మండేలా పురస్కారం అందుకున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రా జిల్లా ధర్మశాల సమీపంలోని మెక్లాయిడ్ గంజ్‌లో నవంబర్ 19న గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ పురస్కారం ప్రదానం చేశారు. యుద్ధం ద్వారా ఏ సమస్యకూ పరిష్కారం లభించదని దలైలామా అన్నారు. గాంధీ, నెల్సన్ మండేలా ఆశయసాధనకు పోరాడే ఆసియా, ఆఫ్రికా దేశాల నేతలకు గాంధీ –మండేలా ఫౌండేషన్ 2019 నుంచి పురస్కారాలను ప్రదానం చేస్తోంది.



**హక్కుల నేత, పద్మభూషణ్ గ్రహీత 'ఇలా భట్' అస్తమయం:** మహిళా హక్కుల ఉద్యమకారిణి, సెల్ఫ్ ఎంప్లాయ్డ్ విమెన్స్ అసోసియేషన్ (సేవా) వ్యవస్థాపకురాలు ఇలా భట్ (89) నవంబర్ 2న అహ్మదాబాద్లో వయో సంబంధ సమస్యలతో కన్నుమూశారు. పద్మభూషణ్ గ్రహీత అయిన ఆమె మహిళా సాధికారికత సాధనకు ఎనలేని కృషి చేసి అంతర్జాతీయ గుర్తింపు పొందారు. అసంఘటిత రంగ మహిళా కార్మిక సంఘం సేవాలో ప్రస్తుతం 20 లక్షల మంది సభ్యులున్నారు. ఇలా భట్ గుజరాత్లోని అహ్మదాబాద్లో 1933లో జన్మించారు. కొద్ది కాలం పాటు టీచర్గా పనిచేశారు. అనంతరం అహ్మదాబాద్ వస్త్ర కార్మిక సంఘం న్యాయ విభాగంలో చేరారు. వస్త్ర రంగంలో పనిచేసే మహిళల కోసం 1972లో సేవాను నెలకొల్పారు. తర్వాత ఇతర రంగాలకూ విస్తరించింది. సేవా ఆధ్వర్యంలో సహకార బ్యాంకు స్థాపన, సూక్ష్మ రుణ ఉద్యమం మొదలయ్యాయి. ఉమెన్స్ వరల్డ్ బ్యాంకింగ్ వ్యవస్థాపకుల్లో ఈమె ఒకరు. గాంధీ సిద్ధాంతాలను ఆచరించే ఇలా భట్ మహాత్ముడు నెలకొల్పిన గుజరాత్ విద్యాపీఠ్కు చాన్సలర్గా ఈ ఏడాది అక్టోబర్ వరకు కొనసాగారు. రాజ్యసభ సభ్యురాలిగా, ప్రణాళికా సంఘం సభ్యురాలిగాను ఆమె పనిచేశారు. రామన్ మెగసెసె, రైట్ లైవ్లీహుడ్, నివానో శాంతి బహుమతి, ఇందిరాగాంధీ అంతర్జాతీయ శాంతి బహుమతి అందుకున్నారు. ఆమెకు అమిమాయి, మిహిర్ అనే ఇద్దరు సంతానం ఉన్నారు.



**Prasar Bharati: కొత్త సీఈవోగా సీనియర్ ఐఏఎస్ అధికారి గౌరవ్ ద్వివేది :** సీనియర్ ఐఏఎస్ అధికారి గౌరవ్ ద్వివేది ప్రభుత్వరంగ ప్రసారభారతి సీఈవోగా సోమవారం నియమితులయ్యారు. ఆయన 1995వ బ్యాచ్ ఛత్తీస్గఢ్ కేడర్ అధికారి. ఇప్పటిదాకా ప్రభుత్వ మైగవ్ఇండియా సీఈవోగా చేశారు. ప్రస్తుత సీఈఓ శశి శేఖర్ వెంపటి పదవీ కాలం జూన్లో ముగిసింది.




**"ఆచరణలేని ఆలోచన, ఆలోచనలేని ఆచరణ.. రెండూ ఓటమికి రహదారులే"**

**బాలల సాహితీవేత్త డాక్టర్ పత్తిపాక మోహన్కు కేంద్ర సాహిత్య అకాడమీ బాలసాహిత్య పురస్కారాన్ని ప్రదానం చేసింది:** నవంబర్ 14 న ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మోహన్ రాసిన 'బాలల తాత బాపూజీ'గేయ కథకుగాను ఈ అవార్డును కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్ కంబార్, అకాడమీ కార్యదర్శి కె. శ్రీనివాసరావులు అందించారు.

**ప్రముఖ తెలుగు సినీ నటుడు, సూపర్స్టార్ కృష్ణ (79 కన్ను మూశారు.** కొంతకాలంగా శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నవంబర్ 15వ తేదీ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు.

<u>కుటుంబ నేపథ్యం</u> : కృష్ణ అసలు పేరు ఘట్టమనేని శివరామకృష్ణ మూర్తి. 1942 మే 31న గుంటూరు జిల్లా, తెనాలి మండలములోని బుర్రిపాలెంలో జన్మించాడు. 1965లో ఆయన ఇందిరను పెళ్లిచేసుకున్నారు. వారికి ఐదుగురు పిల్లలు. రమేశ్ బాబు, మహేష్ బాబు, పద్మావతి, ప్రియదర్శిని, మంజుల ఉన్నారు. వీరిలో రమేశ్ బాబు, భార్య ఇందిర ఇటీవల మరణించారు. మొదటి పెళ్లి తర్వాత సినీనటి విజయనిర్మలను కృష్ణ రెండో పెళ్లి చేసుకున్నారు. ఆమెకూడా ఈ మధ్యనే మృతి చెందారు.



చిన్నప్పటి నుంచి ఆయనకు సినిమాలపై ఎంతో ఆసక్తి ఉండేది. అయితే ఆయన తల్లిదండ్రులు మాత్రం కృష్ణను ఇంజినీర్ చేయాలనుకున్నారు. సీటు దొరక్కపోవడంతో డిగ్రీలో చేరారు. అక్కడ చదువుతున్నప్పుడు ఏలూరులో ప్రఖ్యాత నటుడు అక్కినేని నాగేశ్వరరావుకు ఘనంగా సన్మానం జరిగింది. ఆ కార్యక్రమానికి హాజరైన కృష్ణకు సినిమాలపై ఇష్టం మరింత పెరిగి ఈ రంగంవైపు వచ్చేశారు.

1964లో ప్రముఖ దర్శక నిర్మాత ఆదుర్తి సుబ్బారావు తెరకెక్కించిన 'తేనె మనసులు' సినిమాతో కృష్ణ సినీప్రయాణం మొదలైంది. రెండో సినిమా కన్నె మనసుల్లో నటిస్తుండగానే 'గూఢచారి 116'లో కృష్ణకు అవకాశం వచ్చింది. ఈ సినిమా అఖండ విజయం సాధించి ఆయన కెరీర్ను మలుపుతిప్పింది. అంతేనా.. తెలుగు ప్రేక్షకులు ముద్దుగా ఆయనను ఆంధ్రా జేమ్స్బాండ్గా పిలుచుకునేవారు. ఈ విజయంతో కృష్ణ ఏకంగా 20 సినిమాలకు హీరోగా ఎంపికయ్యారు. 2016లో వచ్చిన 'శ్రీ శ్రీ'కృష్ణ నటించిన చివరి చిత్రం.

<u>సినీ ప్రస్థానం</u> :

➤ 1965లో కృష్ణ తొలిచిత్రం తేనె మనసులు విడుదల

➤ తెలుగులో తొలి జేమ్స్ బాండ్, కౌబాయ్ హీరో కృష్ణ

➤ హీరోగా 350 పైగా సినిమాల్లో నటించిన సూపర్ స్టార్ కృష్ణ

➤ సింహాసనం సినిమాతో మెగాఫోన్

➤ తెలుగు సినిమాలకు సాంకేతిక హంగులద్దిన కృష్ణ

➤ అల్లూరి సీతారామరాజుతో నటుడిగా ఎనలేని ఖ్యాతి

➤ హీరోగా,నిర్మాతగా,దర్శకుడిగా,ఎడిటర్గా టాలీవుడ్‌లో ప్రత్యేక గుర్తింపు


➤ పద్మాలయ స్టూడియో పతాకంపై ఉత్తమ చిత్రాల నిర్మాణం

➤ విజయనిర్మలతో దాదాపు 48 వరకు చిత్రాల్లో స్క్రీన్ షేర్

**అవార్డులు:** సినీరంగంలో విశేష సేవలందించిన కృష్ణకు ఎన్నో పురస్కారాలు వరించాయి. ఫిల్మ్‌ఫేర్ సౌత్ జీవిత సాఫల్య పురస్కారం (1997), ఎన్టీఆర్ జాతీయ పురస్కారం (2003), ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ (2008), పద్మభూషణ్ పురస్కారం (2009) లభించాయి. రాజకీయాల్లోనూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ. కృష్ణకు సన్నిహితులు. ఆ అభిమానంతోనే 1984లో కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1989లో హస్తం పార్టీ తరఫున ఏలూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 1991 ఎన్నికల్లో మరోసారి ఏలూరు నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత రాజీవ్ గాంధీ హత్యకు గురవడం.. ఏలూరులో ఓటమితో కృష్ణ ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నారు.

## D.క్రీడారంగం

**Asian Boxing Championship:** రజతంతో శివ థాపా రికార్డు : అమ్మాన్ (జోర్డాన్): ఆసియా బాక్సింగ్ చాంపియన్‌షిప్ పురుషుల **63.5** కేజీల విభాగంలో భారత బాక్సర్ శివ థాపా రజత పతకం సాధించాడు. రుస్లాన్ (ఉజ్బెకిస్తాన్)తో జరిగిన ఫైనల్లో థాపా గాయం తో బౌట్ మధ్యలోనే వైదొలిగాడు. తాజా పతకంతో ఈ టోర్నీ చరిత్రలో అత్యధికంగా ఆరు పతకాలు గెలిచిన బాక్సర్గా థాపా చరిత్ర సృష్టించాడు.



**T20 World Cup 2022 Final Winner :** పాకిస్తాన్ను చిత్తుచిత్తుగా ఓడించిన ఇంగ్లండ్.. విజేతకు ప్రైజ్మనీ ఎంతంటే? ... టి20 ప్రపంచకప్ క్రికెట్లో ఇంగ్లండ్ మరోసారి జగజ్జేతగా నిలిచింది. **2010**లో పాల్ కాలింగ్ వుడ్ బృందం ట్రోఫీ గెలవగా.. బట్లర్ సేన టీ**20** ప్రపంచకప్-**2022** కప్పు సొంతం చేసుకుంది. ఆస్ట్రేలియాలోని ప్రఖ్యాత మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా నవంబర్ **13**వ తేదీ (ఆదివారం) ఇంగ్లండ్- పాకిస్తాన్ ప్రపంచకప్ ఫైనల్లో తలపడ్డాయి. ఐదు వికెట్లతో పాక్ను చిత్తు చేసిన బట్లర్ బృందం టీ**20** ప్రపంచకప్-**2022** చాంపియన్గా అవతరించింది. సామ్ కరన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా నిలిచాడు. కాగా మూడేళ్ల కాలంలో ఇంగ్లండ్ ఐసీసీ టైటిల్ గెలవడం ఇది రెండోసారి. **2019**లో వన్డే వరల్డ్కప్.. తాజాగా పొట్టి ఫార్మాట్ ప్రపంచకప్ ట్రోఫీని ముద్దాడింది ఇంగ్లిష్ జట్టు.




మ్యాచ్ స్కోర్లు : పాకిస్తాన్: **137/8 (20)** - ఇంగ్లండ్: **138/5 (19)**

**"సాహసించేవాడి వెనుకే అదృష్టం నడుస్తూ ఉంటుంది"**

**అప్పుడు.. ఇప్పుడు టీ20 వరల్డ్కప్ హీరో ఒక్కడే...** ఇంగ్లండ్ విజయంలో ఆ జట్టు స్టార్ ఆల్రౌండర్ బెన్ స్టోక్స్ కీలక పాత్ర పోషించాడు. తొలుత బౌలింగ్లో కీలక వికెట్ పడగొట్టిన స్టోక్స్. అనంతరం బ్యాటింగ్లో **52** పరుగులతో అఖరి వరకు నిలిచి జట్టును జగజ్జేతగా నిలిపాడు. **2019** వన్డే ప్రపంచకప్ను ఇంగ్లండ్ కైవసం చేసుకోవడంలోనూ బెన్ స్టోక్స్ కీలక పాత్ర పోషించాడు.

**విజేతకు ఎంతంటే..?** టీ20 ప్రపంచకప్ విజేత ఇంగ్లండ్కు ప్రైజ్మనీ రూపంలో **1.6** మిలియన్ డాలర్లు (భారత కరెన్సీ ప్రకారం సుమారు **13** కోట్ల రూపాయలు) లభించింది. అదే విధంగా అదే విధంగా రన్నరప్గా నిలిచిన పాకిస్తాన్కు **8,00,000** డాలర్లు (భారత కరెన్సీ ప్రకారం సుమారు **6.5** కోట్లు) దక్కింది. ఇక సెమీ ఫైనల్లో ఓటమి పాలైన భారత్, న్యూజిలాండ్కు **4,00,000** డాలర్ల ( సుమారు రూ.**3.25** కోట్లు) చొప్పున అందింది. అదే విధంగా సూపర్ **12** దశ నుంచి వైదొలిగిన **8** జట్లకు **70,000** డాలర్ల చొప్పున లభించింది.

**Formula-1 Racing: చరిత్ర సృష్టించిన వెర్స్టాపెన్ :** ఫార్ములా వన్ సర్క్యూట్లో రెడ్బుల్ డ్రైవర్, నెదర్లాండ్స్కు చెందిన మ్యాక్స్ వెర్స్టాపెన్ చరిత్ర సృష్టించాడు. అక్టోబర్ **30**న ఆటోడ్రోమో హెర్మనోస్ రోడ్రిగ్వేస్లో జరిగిన రేస్లో వెర్స్టాపెన్ విజేతగా నిలిచాడు. **1** గంటా **38** నిమిషాల **36.729** సెకన్లలో రేస్ పూర్తి చేసిన అతను మొదటి స్థానాన్ని అందుకున్నాడు. లూయిస్ హామిల్టన్ (మెర్సిడెజ్), సెర్గియో పెరెజ్ (రెడ్బుల్ ) రెండో, మూడో స్థానాల్లో నిలిచారు. తాజా విజయంతో **2022** సీజన్లో వెర్స్టాపెన్ **14** రేస్లలో విజేతగా నిలిచిన ఘనతను సొంతం చేసుకున్నాడు. దాంతో అతను ఒకే సీజన్లో విజయాల సంఖ్యపరంగా కొత్త రికార్డును నెలకొల్పాడు. ఇప్పటి వరకు ఒకే సీజన్లో అత్యధిక రేస్లు **(13)** నెగ్గిన ఘనత మైకేల్ షుమాకర్ **(2004)**, సెబాస్టియన్ వెటెల్ **(2013)** పేరిట ఉండగా ఇప్పుడు దానిని వెర్స్టాపెన్ బద్దలు కొట్టాడు. తాజా సీజన్లో ఇప్పటి వరకు **20** రేస్లు జరగ్గా, పెరెజ్ రెండు నెగ్గడంతో **16** రేస్లు రెడ్బుల్ ఖాతాలోకే చేరాయి. ఈ సీజన్లో హామిల్టన్ ఒక్క రేస్ కూడా నెగ్గలేకపోయాడు. తర్వాతి రేస్ **13** నవంబర్నుంచి బ్రెజిల్ లోని సావో పాలోలో జరుగుతుంది.



**ICC T20 : టీ20 వరల్డ్కప్-2022 అత్యుత్తమ జట్టులో భారత్ నుంచి చోటు వీరికే:**

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ).. అత్యంత విలువైన ఆటగాళ్లతో కూడిన జట్టును నవంబర్ **14**వ తేదీన ప్రకటించింది. ఈ జట్టులో మొత్తం ఆరు దేశాలకు ప్రాతినిధ్యం లభించగా.. టీమిండియా నుంచి ఇద్దరికి అవకాశం దక్కింది. ఈ జట్టుకు ఛాంపియన్ టీమ్ కెప్టెన్ జోస్ బట్లర్ను సారథిగా ఎంపిక చేసిన ఐసీసీ.. వికెట్కీపర్గానూ , ఓపెనర్గానూ అతన్నే ఎంచుకుంది. ఇంగ్లండ్ నుంచి మొత్తం నలుగురికి... బట్లర్కు జోడీగా సహచరుడు అలెక్స్ హేల్స్ను మరో ఓపెనర్గా ఎంపిక చేసింది. మ్యాన్ ఆఫ్ ఆఫ్ ద టోర్నమెంట్ సామ్ కర్రన్తో పాటు మార్క్ వుడ్లకు కూడా జట్టులో అవకాశం కల్పించింది. ఇంగ్లండ్ నుంచి మొత్తం నలుగురికి అవకాశం లభించగా.. టీమిండియా నుంచి విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్లకు ఛాన్స్ దక్కింది. వీరితో పాటు హార్దిక్ పాండ్యాను **12**వ ఆటగాడిగా ఎంచుకుంది. ఆల్రౌండర్ల కోటాలో...

ఓపెనర్లుగా బట్లర్, హేల్స్ను ఎంపిక చేసిన ఐసీసీ.. వన్డౌన్లో విరాట్ కోహ్లి, నాలుగో స్థానంలో సూర్యకుమార్ యాదవ్, ఐదో స్థానంలో గ్లెన్ ఫిలిప్స్ (న్యూజిలాండ్)లకు అవకాశం ఇచ్చింది. ఆతర్వాత ఆల్రౌండర్ల కోటాలో సికందర్ రజా (జింబాబ్వే), షాదాబ్ ఖాన్ (పాకిస్తాన్)లకు ఛాన్స్ ఇచ్చి.. బౌలర్లుగా సామ్ కర్రన్, అన్రిచ్ నోర్జ్ (సౌతాఫ్రికా), మార్క్ వుడ్, షాహీన్ అఫ్రిది (పాకిస్తాన్)లకు అవకాశం కల్పించింది.

## E. సైన్స్ & టెక్నాలజీ, విపత్తుల నిర్వహణ,పర్యావరణం & జీవావరణశాస్త్రం




**అమెరికా ఎక్స్-37బీ సైనిక డ్రోన్ :** అంతరిక్షంలో ప్రభుత్వ, ప్రైవేట్ ప్రయోగాలు చేసి 908 రోజుల తర్వాత అమెరికాలో కెన్నడీ స్పేస్సెంటర్లో దిగిన అమెరికా ఎక్స్-37బీ సైనిక డ్రోన్ : అంతరిక్షంలో ఎక్కువ రోజులు గడిపిన స్పేస్ ప్లేన్గా కొత్త రికార్డ్ సృష్టించింది. సౌర విద్యుత్తో పనిచేసే ఈ డ్రోన్ చిన్నపాటి అంతరిక్ష నౌకలా ఉంటుంది. 2010 నుంచి చాలాసార్లు అంతరిక్షంలోకి వెళ్లొచ్చింది. 3,774 రోజులు గడిపింది.

**వేగంగా బ్యాటరీ ఛార్జింగ్.. సరికొత్త యానోడ్ పదార్థం సిద్ధం :** ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, విద్యుత్ వాహనాలను అత్యంత



వేగంగా ఛార్జ్ చేసేందుకు మార్గం సుగమం కానుంది. ఈ దిశగా గాంధీనగర్లోని ఐఐటీ, జపాన్ అడ్వాన్స్డ్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పరిశోధకులు కొత్త యానోడ్ పదార్థాన్ని రూపొందించారు. లిథియం బ్యాటరీలను నిమిషాల్లోనే రీఛార్జ్ చేయడానికి ఇది వీలు కల్పిస్తుంది. టైటానియం డైబోరైడ్తో రూపొందిన నానోఫలకాలతో ఈ 2డీ యానోడ్ పదార్థాన్ని అభివృద్ధి చేశారు. పెద్దగా సాధన సంపత్తి అవసరం లేకుండానే ఈ పదార్థాన్ని భారీ స్థాయిలో ఉత్పత్తి చేయవచ్చు.

**సూర్యుని కంటే 10 రెట్లు పెద్దదైన కృష్ణబిలం :** భూమికి అత్యంత సమీపంలో ఉన్న ఓ భారీ కృష్ణబిలాన్ని తాజాగా గుర్తించారు. ఇప్పటిదాకా భూమికి అతి సమీపంలో ఉన్న కృష్ణబిలం కంటే ఇది ఏకంగా మూడింతలు దగ్గరగా ఉంది! సూర్యుని కంటే 10 రెట్లు పెద్దదైన ఈ కృష్ణబిలం భూమికి 1,600 కాంతి సంవత్సరాల దూరంలో ఒఫికస్ నక్షత్ర మండలంలో ఉంది. పాలపుంతలో నిద్రాణంగా ఉన్న కృష్ణబిలాన్ని కచ్చితత్వంతో గుర్తించడం ఇదే తొలిసారి కూడా కావడం విశేషం. కృష్ణబిలాలు ఏర్పడే క్రమాన్ని మరింతగా అర్థం చేసుకునేందుకు ఇది తోడ్పడుతుందని శాస్త్రవేత్తలు అంటున్నారు.




**"విజయం అంటే... నీ సంతకం ఆటోగ్రాఫ్‌గా మారడం"**

**నిమిషాల్లో వ్యాధి నిర్ధారణకు సరికొత్త ఏఐ సాధనం :** గుండె జబ్బులు, అల్జీమర్స్ వంటి రుగ్మతలకు సంబంధించిన పరీక్ష ఫలితాలను నిమిషాల్లోనే అందించే సాధనాన్ని బ్రిటన్ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఇది కృత్రిమ మేధ(ఏఐ)తో



పనిచేస్తుంది. ఇది ఆరోగ్య పరిరక్షణ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుందని శాస్త్రవేత్తలు తెలిపారు. స్వాన్ సీ వర్సిటీ శాస్త్రవేత్తలు ఈ ఘనత సాధించారు. మెషీన్ లెర్నింగ్ అనే ఒక రకం ఏఐని ఉపయోగించడం వల్ల ఇది సాధ్యమైంది. శరీరంలోని సైనోవియల్ ఫ్లూయిడ్, బ్లడ్ ప్లాస్మా, లాలాజలంలో కొన్ని రకాల ప్రొటీన్లు ఉంటాయి. పలు ఆరోగ్య సమస్యలకు ఇవి సూచికలుగా పనిచేస్తాయి.

**చైనా రెండో ల్యాబ్ మాడ్యూల్... విజయవంతంగా అంతరిక్షంలోకి :** సొంత అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం తియాంగ్గాంగ్ ను నిర్మించుకుంటున్న చైనా ఆ దిశగా మరో ముందడుగు వేసింది. హైనాన్ ప్రావిన్స్లోని ప్రయోగకేంద్రం నుంచి దూసుకెళ్లిన లాంగ్ మార్చ్ –5బీ రాకెట్. రెండోదైన మెంగ్టియాన్ ల్యాబ్ మాడ్యూల్ను అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. 'త్వరలో ప్రధాన కోర్ మాడ్యూల్ తియాన్హీతో మెంగ్ టియాన్ను అనుసంధానిస్తాం. చివరి మాడ్యూల్ ప్రయోగం విజయవంతమైంది'అని చైనా మ్యాన్డ్ స్పేస్ ఏజెన్సీ తెలిపింది.



**మాతృభాషలో శాస్త్ర , సాంకేతిక పదాల అర్థాలు :** ఆధునిక శాస్త్రీయ , సాంకేతిక పదాలకు ఇకపై మాతృభాషలో సులభంగా అర్థాలు తెలుసుకోవచ్చు. జాతీయ విద్యా విధానంలో భాగంగా కేంద్ర విద్యా శాఖ ఆధ్వర్యంలోని కమిషన్ ఫర్ సైంటిఫిక్ అండ్ టెక్నికల్ టర్మినాలజీ (సీఎస్టీటీ) దాదాపు 30 లక్షల పదాలు , వారి అర్థాలను అందుబాటులోకి తీసుకొస్తోంది.




ఈ మేరకు ఒక వెబ్సైట్, యాప్ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. దీనివల్ల శాస్త్ర, సాంకేతిక విద్యను మాతృభాషలు , ప్రాంతీయ భాషల్లో బోధించడం సులభతరం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, రచయితలు, అనువాదకులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు. శాస్త్రీయ, సాంకేతిక పదాలు, వాటి అర్థ వివరణలను గూగుల్లో మాతృభాషలో తెలుసుకోవచ్చు. **shabd.education.gov.nic** అనే వెబ్సైట్లో ఈ వివరాలు త్వరలో కనిపించనున్నాయి.
వచ్చే విద్యా సంవత్సరం ఆరంభం నుంచే వెబ్సైట్ , యాప్ ప్రారంభం కానుంది. మెడిసిన్ , లింగ్విస్టిక్స్, పబ్లిక్ పాలసీ, ఫైనాన్స్, అగ్రికల్చర్, ఇంజనీరింగ్ తదితర విభాగాల పదాలు , అర్థాలు ఇందులో ఉంటాయి. విద్యను సాధ్యమైనంత మేరకు మాతృ భాషలు , స్థానిక భాషల్లో బోధించాలని జాతీయ విద్యా విధానం నిర్దేశిస్తోంది. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకూ.. అన్ని స్థాయిల్లో భారతీయ భాషలను ప్రోత్సహించాలని పేర్కొంటోంది. ప్రస్తుతం 22 అధికారిక భాషల్లో పదాల అర్థాలను వివరించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని , భాషల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సీఎస్టీటీ చైర్పర్సన్ ప్రొఫెసర్ గిరినాథ్ ఝూ చెప్పారు. పుస్తకాల ప్రచురణ కోసం సీఎస్టీటీని కేంద్రం 1961లో ఏర్పాటు చేసింది.

**మలేరియా అంతానికి 'అలిస్పోరివిర్' :** ఆడ అనాఫిలిస్ దోమకాటు వల్ల వచ్చే మలేరియా నివారణకు ఎన్నో ఔషధాలు అందుబాటులో ఉన్నా అది పూర్తిగా అంతం కావడం లేదు. ఔషధాలను తట్టుకొనేలా కొత్త శక్తి పొందుతూ వస్తోంది. దీనిపై ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) 'సెంటర్ ఫర్ మాలిక్యులార్ మెడిసిన్' పరిశోధకులు దృష్టి సారించారు. డ్రగ్ –రెసిస్టెంట్ మలేరియా రకాల భరతం పట్టడానికి యాంటీ –హెపటైటిస్ సి డ్రగ్ 'అలిస్పోరివిర్'ను కనిపెట్టారు. అవయవాల మార్పిడి ప్రక్రియలో ఉపయోగించే సైక్లోస్పోరిన్ –ఎ డ్రగ్‌లో మార్పులు చేయడం ద్వారా దీన్ని సృష్టించారు. క్లోరోక్విన్ – రెసిస్టెంట్, అర్‌టమెసినిన్–రెసిస్టెంట్ మలేరియా రకాలపై ఇది చక్కగా పనిచేస్తుందని డాక్టర్ ఆనంద్ రంగనాథన్ చెప్పారు. 2021లో మాస్కిరిక్స్ అనే యాంటీ –మలేరియా టీకాకు డబ్ల్యూహెచ్ఓ అనుమతి మంజూరు చేసింది. మలేరియా నివారణకు టీకా రావడం మాత్రం ఇదే మొదటిసారి!



**భారత్‌లో 75 కోట్ల స్మార్ట్‌ఫోన్లు :** పేదరిక నిర్మూలనకు సాంకేతికతను తిరుగులేని అస్త్రంగా భారత్ ఉపయోగిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆసియాలో అతి పెద్ద టెక్నాలజీ ఈవెంట్ అయిన **25**వ బెంగళూరు టెక్ సమిట్ (బీటీఎస్)ను ఉద్దేశించి ఇండొనేసియాలోని బాలి నుంచి నవంబర్ **16**న (బుధవారం) ఆయన వీడియో సందేశమిచ్చారు. _భారత్‌లో చిరకాలం పాటు వేళ్లూనుకుని పోయిన అధికార అలసత్వాన్ని తమ హయాంలో నిర్మూలించామన్నారు. "భారత ప్రగతి ప్రస్థానంలో కొన్నేళ్లుగా అన్ని అంశాలూ అద్భుతంగా కలిసొస్తున్నాయి. ఆరోగ్యం , మేనేజ్‌మెంట్, ఫైనాన్స్ వంటి అన్ని రంగాల్లోనూ అంతర్జాతీయంగా భారతీయులు సారథ్య స్థానాల్లో రాణిస్తున్నారు. మాతో కలిసి పని చేసేకుందకు మీకిదే స్వాగతం" అని ఇన్వెస్టర్లనుద్దేశించి వ్యాఖ్యానించారు. గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో **2015**లో **81**వ స్థానంలో ఉన్న భారత్ ఈ ఏడాది **40**వ స్థానానికి ఎగబాకిందన్నారు. 'భారత్‌లో గత ఎనిమిదేళ్లలో స్మార్ట్‌ఫోన్లు **15** కోట్ల నుంచి **75** కోట్లకు పెరిగాయి' అని పేర్కొన్నారు.



**అంతరిక్ష ప్రయోగాల్లో సరికొత్త చరిత్రకు భారత్ శ్రీకారం :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. మొట్టమొదటి ప్రైవేటు రాకెట్.. ప్రారంభ్ (విక్రమ్–ఎస్)ను తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి నవంబర్ **18** (శుక్రవారం) ఉదయం **11.30** గంటలకు విజయవంతంగా నింగిలోకి ప్రయోగించింది. ఇప్పటిదాకా ప్రైవేటు ఉపగ్రహాలను మాత్రమే ఇస్రో ప్రయోగిస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తొలిసారి ప్రైవేటు రాకెట్‌ను సైతం ప్రయోగించి రికార్డు సృష్టించింది. ఇందుకు కేవలం **4.50** నిమిషాల సమయం మాత్రమే తీసుకుంది. ప్రారంభ్ (విక్రమ్ –ఎస్)ను హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించింది. స్టార్టప్ కంపెనీలు.. స్పేస్ కిడ్ ఇండియా , ఎన్ స్పేస్‌టెక్, అర్మేనియా బజూమ్ క్యూ స్పేస్ రీసెర్చ్ ల్యాబ్‌కు చెందిన మూడు పేలోడ్‌లను ఈ బుల్లి రాకెట్ అంతరిక్షంలోకి మోసుకెళ్లింది. భవిష్యత్తులో ఉపగ్రహాలను ప్రయోగించేందుకు.. వాతావరణ అధ్యయనం కోసం ఈ పేలోడ్లను ప్రయోగించారు. భూమి నుంచి సుమారు **89.5** కిలోమీటర్లు ఎత్తులో సబ్–ఆర్బిటల్‌లోకి

విజయవంతంగా వెళ్లిన రాకెట్ తిరిగి శ్రీహరికోట సముద్రతీరానికి **135** కిలోమీటర్ల దూరంలో సముద్రంలో పడిపోయింది. అయితే రాకెట్ పైకి వెళ్లిన సమయంలో అందులో ఉన్న పేలోడ్స్ వాతావరణంలో ఉన్న తేమ ఇతర వివరాల సమాచారాన్ని అందించాయి. ఇదొక చారిత్రక ఘట్టమని ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ , ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ , షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ , ఇన్‌స్పేస్ ఇండ్ ఛైర్మన్ డాక్టర్ పవన్‌కుమార్ గోయెంకా తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగ సమయంలో రాకెట్ బరువు: **545** కిలోలు, రాకెట్ పొడవు: **6** మీటర్లు, రాకెట్ వెడల్పు: **0.375** మీటర్లు, భూమి నుంచి ఎత్తు: **89.5** కిలోమీటర్లు, రాకెట్ ప్రయోగం పూర్తి చేసిన సమయం: **4.50** నిమిషాలు.

**డార్క్‌స్కై నేషన్ గా న్యూజిలాండ్ :** పర్యావరణ హితం కోసం అన్ని దేశాలూ రాత్రి కాంతులను తగ్గించాలని , జీవజాలానికి కాంతి వెసులుబాటు కల్పించాలనే ఉద్యమం క్రమంగా ఊపందుకుంటున్నది. అందులో అగ్రస్థాయిలో నిలవాలని న్యూజిలాండ్ భావిస్తోంది. ప్రపంచంలో ప్రస్తుతం నియూ అనే చిన్న దేశం ఒక్కటే డార్క్‌స్కై కంట్రీగా గుర్తింపు పొందింది. పసిఫిక్‌లోని చిన్న ద్వీపదేశమైన నియూ జనాభా కేవలం 1600 మాత్రమే. 2020లో ఇంటర్నేషనల్ డార్క్‌స్కై అసోసియేషన్ (ఐడీఎస్ఏ) ఆ దేశానికి సర్టిఫికేషన్ మంజూరు చేసింది. ఇప్పుడు న్యూజిలాండ్ అదే బాటలో పయనించాలని తీర్మానించుకుంది.



**"చిన్న చిన్న లక్ష్యాలతో ప్రయత్నాలు మొదలు పెడితేనే, భారీ లక్ష్యాలు సాధ్యమవుతాయి"**

**"కష్టపడకుండా విజయాన్ని ఆశించడం, ఎడారిలో మంచినీళ్ళ కోసం వెదకడం లాంటిది"**

**కెరటం నాకు ఆదర్శం... లేచి లేచి పడుతునందుకు కాదు, పడినా లేస్తునందుకు**

# F.జనరల్ నాలెడ్జ్

**1. కింది రాష్ట్రాలలో ఏవి వరుసగా పెద్దవి మరియు చిన్నవి (భౌగోళిక ప్రాంతం పరంగా)?**

1. ఛత్తీస్గఢ్ 2. తెలంగాణ 3. ఆంధ్రప్రదేశ్ 4. ఉత్తరాఖండ్

దిగువ ఇవ్వబడిన కోడ్ల నుండి సరైన ఎంపికను ఎంచుకోండి:

ఎ) 1 & 2 బి)1 & 4 సి) 3 & 4 డి)3 & 2

**2. భారతదేశంలోని కింది రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలలో తెలుగు ఏ అధికారిక భాష?**

1. ఆంధ్రప్రదేశ్ 2. పుదుచ్చేరి 3. తెలంగాణ 4. కేరళ

దిగువ ఇవ్వబడిన కోడ్ల నుండి సరైన ఎంపికను ఎంచుకోండి:

ఎ) 1 & 2 బి)1 & 3 సి) 1, 3 & 4 డి)1, 2, 3 & 4

**3. భారతదేశంలోని కింది రాష్ట్రాలలో ఉర్దూ ఏ అదనపు అధికారిక భాష?**

1. తెలంగాణ 2. ఉత్తర ప్రదేశ్ 3. బీహార్ 4. పశ్చిమ బెంగాల్

దిగువ ఇవ్వబడిన కోడ్ల నుండి సరైన ఎంపికను ఎంచుకోండి:

ఎ)1 & 2 బి)1, 2 & 3 సి) 1, 3 & 4 డి)1, 2, 3 & 4

**4. ఏఐ రీసెర్చ్ సెంటర్ కోసం IIIT హైదరాబాద్, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా మరియు తెలంగాణ ప్రభుత్వంతో ఏ టెక్నాలజీ మేజర్ భాగస్వామ్యం కలిగి ఉంది?**

ఎ)Google బి)అమెజాన్ సి) ఇంటెల్ డి)Facebook

**5. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో ట్యాగ్ చేయబడిన లెస్సర్ ఫ్లోరికాన్ పక్షులు ఇటీవల తెలంగాణకు వెళ్లాయి?**

ఎ)తమిళనాడు బి)గుజరాత్ సి) మహారాష్ట్ర డి)రాజస్థాన్

**6. భారతదేశంలో అతిపెద్ద తేలియాడే సోలార్ పవర్ ప్లాంట్ను తెలంగాణలో ఏర్పాటు చేయనున్న సంస్థ ఏది?**

ఎ)NHPC బి)NTPC సి) REC డి)BHEL

**7. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిషేధించిన 'గ్లైఫోసేట్' అంటే ఏమిటి?**

ఎ)హెర్బిసైడ్ బి)ఎరువులు సి) పురుగుమందు డి)శిలీంద్ర సంహారిణి

**8. ఆరోగ్య సంరక్షణ కార్మికుల PPEలు మరియు ఇతర మెటీరియల్లను తిరిగి ఉపయోగించేందుకు తెలంగాణలో ప్రారంభించిన క్రిమిసంహారక వ్యవస్థ పేరు ఏమిటి?**

ఎ)వజ్ర కవచ్ బి)RRR కవాచ్ సి) ఆరోగ్యాన్ని పునర్వినియోగం చేయండి డి)సురక్ష కవచ్

**9. తెలంగాణకు చెందిన 'మెడిసిన్స్ ఫ్రమ్ ది స్కై' ప్రాజెక్ట్కి నాయకత్వం వహించే ఇ-ప్లాట్ఫాం ఏది?**

ఎ)అమెజాన్ బి)ఫ్లిప్కార్ట్ సి) జొమాటో డి)స్విగ్గీ

**10. కింది ఏ సంవత్సరంలో తెలంగాణ ఉద్యమం జరిగింది:**

ఎ)1965 బి)1967 సి)1968 డి)] 1969

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| (సి) | (బి) | (డి) | (సి) | (బి) | (బి) | (ఎ) | (ఎ) | (బి) | (డి) |

# తెలంగాణ

## తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నాలు

తెలంగాణ ప్రజల సంస్కృతి , సంప్రదాయాలు, నైతిక విలువలు , అలవాట్లకు అద్దంపడుతూ , చరిత్ర, పౌరాణిక నేపథ్యం ఉన్న వాటిని ఎంపిక చేశారు. తెలంగాణ రాష్ట్ర జంతువుగా జింక , రాష్ట్ర పక్షిగా పాలపిట్ట, రాష్ట్ర వృక్షంగా జమ్మిచెట్టు, రాష్ట్ర పుష్పంగా తంగేడును రాష్ట్ర అధికారిక చిహ్నాలుగా ప్రభుత్వం ఖరారు చేసింది.

## Telangana State Bird – Palapitta (Indian Roller or Blue Jay)


రాష్ట్ర పక్షి : పాలపిట్ట శాస్త్రీయనామం: కొరాషియస్ బెంగాలెన్సిస్



పాలపిట్టకు తెలంగాణ సంస్కృతిలో అత్యంత ప్రాధాన్యం ఉందని , ప్రతి ఏటా దసరా పండుగ రోజు ఈ పక్షిని దర్శించుకోవడం ఓ పుణ్య కార్యక్రమంగా ప్రజలు భావిస్తారని పేర్కొన్నారు. పాలపిట్టను దర్శించుకోవడం శుభసూచకంగా ప్రజలు భావిస్తారని, లంకపై దండయాత్ర చేసే ముందు శ్రీరాముడు ఈ పక్షిని దర్శించుకున్నారని, అందుకే ఆయన ను విజయం వరించిందని పౌరాణిక గాథలు చెబుతున్నాయని వివరించారు. రాష్ట్రం కూడా విజయపథంలో నడవాలని రాష్ట్ర పక్షిగా పాలపిట్టను రాష్ట్ర పక్షిగా ప్రభుత్వం ఖరారు చేసింది. పాలపిట్ట ఒక పక్షి. ఇది తెలంగాణ రాష్ట్రము యొక్క రాష్ట్రపక్షి. దీని శాస్త్రీయ నామము Coracias benghalensis . ఇది “బ్లూ-బర్డ్”గా కూడా పిలువబడుతుంది. ఇది రోలర్ కుటుంబమునకు చెందిన పక్షి. ఇవి ముఖ్యముగా భారత దేశములో , ఇరాక్, థాయిలాండ్ దేశాలలోనూ కనబడతాయి.

## Telangana State Animal – Jinka (Deer)

రాష్ట్ర జంతువు: జింక శాస్త్రీయనామం: ఆక్సిస్ ఆక్సిస్



తెలంగాణలోని అన్ని జిల్లాల్లోనూ జింకలు ఉన్నాయి. చిన్నచిన్న అడవుల్లోనూ అవి మనుగడ సాగిస్తాయి. అడవి జంతువుల్లో అత్యంత సున్నితమైన , అమాయకమైనదిగా జింకకు పేరుంది. తెలంగాణ ప్రజల మనస్తత్వానికి దగ్గరగా ఉంటుందని జింకను తెలంగాణ రాష్ట్ర జంతువుగా ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ జంతువు యొక్క శాస్త్రీయ నామం ఆక్సిస్ ఆక్సిస్.

## Telangana State Tree – Jammi Chettu

**రాష్ట్ర వృక్షం: జమ్మిచెట్టు** **శాస్త్రీయనామం: ప్రోసోఫిస్‌సినరేరియా (Prosopis Cineraria)**



జమ్మిచెట్టు తెలంగాణ ప్రజల జీవితంలో అంతర్భాగమని పాండవులు తమ ఆయుధాలను జమ్మిచెట్టుపై ఉంచారని , తర్వాత వాటితోనే కౌరవులను ఓడించారన్నారు. విజయానికి సూచిక అయిన జమ్మిచెట్టు ఆశీర్వాదం ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర వృక్షం జమ్మిచెట్టుగా ప్రభుత్వం ఖరారు చేసింది. శమీ వృక్షం లేదా జమ్మి చెట్టు ఫాబేసి కుటుంబానికి చెందినది. హిందువులు ఈ చెట్టును విశేషంగా పూజిస్తారు. ఇది పాండవులు అజ్ఞాతవాసంలో తమ ఆయుధాలను ఉంచిన స్థలం. ఈ చెట్టు యొక్క శాస్త్రీయ నామం ప్రోసోపిస్ సినెరియా.

## Telangana State Flower – Tangedu

**రాష్ట్ర పుష్పం: తంగేడు** **శాస్త్రీయనామం: కేసియా అరిక్యులేటా**

తెలంగాణ సంస్కృతికి నిలువుటద్దంగా నిలిచే బతుకమ్మ పండుగలో వాడే తంగేడు పూలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. అడవిలో సహజ సిద్ధంగా పెరిగే తంగేడు పూవు ప్రకృతికే అందాన్ని తెస్తుందని , ఈ పూలను సౌభాగ్యాన్ని కాపాడే విశిష్ట పుష్పంగా కూడా తెలంగాణ అడపడుచులు భావిస్తారని అందుకే తెలంగాణ రాష్ట్రానికి తంగేడు పూవును అధికారిక పుష్పంగా ప్రభుత్వం ఖరారు చేసింది. తంగేడు ఒక విధమైన ఔషధ మొక్క. దీని



వృక్ష శాస్త్రీయ నామం కేషియా ఆరిక్యులేటా. బంజరు భూముల్లో , ముఖ్యంగా చిట్టడవుల్లో ఎక్కువగా పెరుగుతుంది. మొక్క చాలా అందంగా వుండి, బంగారు రంగులో వుండే పూలు గుత్తులుగా , కొమ్మల చివర పెరుగుతూ, తొలకరి వానల అనంతరం దర్శనమిస్తాయి. వీటిని గొబ్బిపూలు అని కూడా అంటారు. ముఖ్యంగా సంక్రాంతి పండుగ వచ్చే మాసంలో , ముగ్గులపై అలంకరించడం, పేడ ముద్దలపై గుచ్చి , గొబ్బెమ్మలుగా పెట్టడం చేస్తూ వుంటారు. ఈ రకమైన ఆచారం వీటికి దైవత్వం ఆపాదించడానికి విధించినదేనని, ఆ మొక్కలోని ఔషధ ప్రాముఖ్యం తెలియజేయడానికే మన పూర్వీకులు ఈ విధమైన ఆచారాలను పాటించారని తెలుస్తుంది.తంగేడు పూలనుబతుకమ్మను పేర్చడంలో ఉపయోగిస్తారు.

> **"మాట్లాడాల్సినచోట మౌనం వహించడం, మౌనంగా ఉండాల్సినచోట మాట్లాడటం రెండూ తప్పే"**

## Telangana State Fruit – Mango

రాష్ట్ర ఫలం : మామిడికాయ          శాస్త్రీయనామం: మాంగిఫెరా ఇండికా (Mangifera indica)



**మామిడి అనేది వేసవి కాలంలో లభించే తెలంగాణాలో అత్యంత ప్రజాదరణ పొందిన పండు. ఇది భారతదేశ జాతీయ పండు కూడా. మామిడి అనేది ఉష్ణమండల చెట్టు మాంగిఫెరా ఇండికా ద్వారా ఉత్పత్తి చేయబడిన తినదగిన రాతి పండు. ఇది వాయువ్య మయన్మార్ , బంగ్లాదేశ్ మరియు ఈశాన్య భారతదేశం మధ్య ప్రాంతం నుండి ఉద్భవించిందని పేర్కొన్నారు. ఇది ఉత్తర తెలంగాణాలో అత్యధికంగా లభించే పండు.**

## Emblem Of Telangana State

**తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నం కాకతీయ కళాతోరణం కింద చార్మినార్ , కాకతీయ కళాతోరణంపై సింహతలాటం, చుట్టూ తెలుగు , ఇంగ్లీష్, ఉర్దూభాషల్లో తెలంగాణ ప్రభుత్వం అని రాసి ఉన్నాయి. తెలంగాణ అధికారిక చిహ్నం వృత్తాకారంలో ఉంటుంది , ఈ చిహ్నం బయటి వృత్తం గోధుమ , అంతరవృత్తం చిలకపచ్చ రంగులో ఉంటాయి. వాటి మధ్యలో పైభాగంలో గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ అని ఆంగ్లంలో , దాని కింద తెలంగాణ ప్రభుత్వం అని తెలుగు, ఉర్దూ భాషల్లో ఉంటుంది. మధ్య వృత్తంలో కాకతీయ కళా తోరణం , దాని మధ్యలో చార్మినార్ గుర్తు , దానిపై మూడు సింహాల చిహ్నం ఉంటాయి. నాలుగున్నరకోట్ల ప్రజలు కలలుగన్న బంగారు తెలంగాణ , పచ్చని తెలంగాణ నూటికినూరుపాళ్లు ప్రతిబింబించేలా ఈ లోగోను ప్రముఖ చిత్రకారుడు ఏలె లక్ష్మణ్ రూపొందించారు.**



## Telangana State Symbols - తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నాలు

| | |
|---|---|
| తెలంగాణ రాష్ట్ర అధికారిక మాసపత్రిక | తెలంగాణ |
| తెలంగాణ రాష్ట్ర అధికారిక చానల్ | యాదగిరి |
| తెలంగాణ రాష్ట్ర అధికారిక పండుగలు | బతుకమ్మ, బోనాలు |
| తెలంగాణ రాష్ట్ర అధికారిక ఫలము | మామిడికాయ |
| తెలంగాణ ప్రజల ప్రధాన ఆహారం | గటుక (జొన్న సంకటి), (వరి అన్నం). |
| తెలంగాణ రాష్ట్ర అధికారిక క్రీడా | కబడ్డీ |
| తెలంగాణ రాష్ట్ర అధికారిక నది | గోదావరి |
| తెలంగాణ రాష్ట్ర చేప | కొర్రమీను (Murrel) |

# 2. జనరల్ స్టడీస్

## A. భారత రాజ్యాంగము మరియు రాజనీతిశాస్త్రము

(డైరెక్టర్: TS BC స్టడీసర్కిల్- నల్గోండ)

### (రాజ్యాంగ పరిషత్ ముఖ్య లక్షణాలు – ప్రవేశికలు)

భారత రాజ్యాంగం రాజ్యాంగ సభ ద్వారా రూపొందించబడింది. అసెంబ్లీ ఒక పరోక్షంగా ఎన్నికైన సంస్థ. రాజ్యాంగంలో చేర్చడానికి కొన్ని ఆదర్శాలను నిర్దేశించింది. ఈ ఆదర్శాలలో ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధత, భారతదేశంలోని ప్రజలందరికీ హామీ, న్యాయం, సమానత్వం మరియు స్వేచ్ఛ ఉన్నాయి. భారతదేశానికి సార్వభౌమాధికారం ఉంటుందని కూడా ప్రకటించింది.

డెమొక్రాటిక్ రిపబ్లిక్.

భారత రాజ్యాంగం పీఠికతో ప్రారంభమవుతుంది. ప్రవేశికలో ఆదర్శాలు ఉన్నాయి, రాజ్యాంగం యొక్క లక్ష్యాలు మరియు ప్రాథమిక సూత్రాలు. రాజ్యాంగం యొక్క ముఖ్య లక్షణాలు ప్రవేశిక నుండి ప్రవహించే ఈ లక్ష్యాల నుండి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా అభివృద్ధి చెందాయి. ఈ పాఠంలో మీరు రాజ్యాంగాన్ని రూపొందించడం, దాని రాజకీయ తత్వశాస్త్రం గురించి కూడా నేర్చుకుంటారు ఉపోద్ఘాతం మరియు రాజ్యాంగం యొక్క ముఖ్య లక్షణాలలో ప్రతిబింబిస్తుంది.

**1. జతపరచుము.**

| | |
|---|---|
| A. కె.ఎం.మున్షి | 1. కేంద్ర అధికారాల కమిటీ |
| B. రాజేంద్రప్రసాద్ | 2. డ్రాఫ్టింగ్ కమిటీ |
| C. నెహ్రు | 3. బిజినెస్ కమిటీ |
| D. అంబేద్కర్ | 4. స్టీరింగ్ కమిటీ |

ఎ) A-3 , B-4 , C-1 , D-2　　బి) A-3 , B-4 , C-2 , D-1

సి) A-3 , B-2 , C-1 , D-4　　డి) A-3 , B-1 , C-2 , D-4

**2. రాజ్యాంగ పరిషత్తులో ప్రాతినిధ్యం పొందిన పార్టీలు?**

| | |
|---|---|
| A. ముస్లింలు | 1. అంబేద్కర్ |
| B. అంబేద్కర్ | 2. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ |
| C. భారతీయ క్రైస్తవులు | 3. హంస మెహతా |
| D. అఖిల భారత మహిళా సంఘము | 4. ఫ్రాంక్ ఆంథోనీ |
| E. అఖిల భారత హిందూ మహాసభ | 5. అబ్దుల్ కలాం |
| F. అఖిల భారత షెడ్యూల్డ్ కులాలు | 6. హెచ్.సి.ముఖర్జి |

ఎ) A-1 , B-2 , C-3 , D-4 , E-5 , F-6 బి) A-5 , B-4 , C-6 , D-3 , E-2 , F-1

సి) A-3 , B-1 , C-4 , D-5 , E-6 , F-2 డి) ఏదికాదు

**3. జతపరుచుము.**

A. డిఫ్యాక్టో 1. వాస్తవమైన

B. డిజ్యురె 2. నామమాత్రపు

C. దృఢరాజ్యాంగం 3. రాజ్యాంగ సవరణ కష్టతరమైన

D. విప్ 4. ఆదేశం

ఎ) A-1 , B-4 , C-3 , D-2 బి) A-4 , B-3 , C-2 , D-1

సి) A-1 , B-2 , C-3 , D-4 డి) A-1 , B-3 , C-4 , D-2

**4. ఈ క్రింది వాటిలో రాజ్యాంగ పరిషత్తుకు సంబంధించి స్టేట్ మెంట్లలో సరైనవి గుర్తించండి?**

A. వయోజన ఓటు హక్కు విధానం ద్వారా ఏర్పడలేదు B. ప్రత్యక్ష ఎన్నిక ద్వారా సభ్యులను ఎనుకొన్నారు

C. ఏది బహుళ సభ్యుల సంఖ్య D. వివిధ కమిటీల ద్వారా పనిచేసింది

ఎ) A,B బి) B,C సి) C,D డి) A, B, C,D

**5. ఈ క్రింది స్టేట్ మెంట్లను జతపరచుము?**

A. భారత రాజ్యాంగం వైఫల్యం చెందితే రాజ్యాంగాన్ని నిందించరాదు 1. అంబేద్కర్

B. రాజ్యాంగ పరిషత్తు కేవలం హిందువులకు మాత్రమే ప్రాతినిధ్యం వహించింది 2. లార్డ్ సైమన్

C. భారత రాజ్యాంగం అతుకుల బొంత 3. విన్ స్టన్ చర్చిల్

D. భారత రాజ్యాంగ పరిషత్తు ఒక ప్రధాన వర్గానికి మాత్రమే ప్రాతినిధ్యం వహించింది 4. గ్రాన్విల్ ఆస్టిన్

ఎ) A-1, B-2, C-3, D-4 బి) A-4, B-3, C-1, D-2

సి) A-1, B-2, C-4, D-3 డి) A-1, B-4, C-3, D-2

**6. జతపరుచుము.**

A. రాజ్యాంగ పరిషత్తును ఐరావతంతో పోల్చినవాడు 1. కె.సంతానం

B. రాజ్యాంగ పరిషత్తు హిందువులకు ప్రాతినిధ్యం వహించింది 2. హెచ్.వి.కామత్

C. రాజ్యాంగ రచనలో సమన్వయము కంటే సర్దుబాటు పద్దతికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు 3. లార్డ్ సైమన్

D. రాజ్యాంగ పరిషత్తులో ప్రజాభిప్రాయ ఛాయలు లేవు 4. ఓ.పి.గోయల్

ఎ) A-1,B-2, C-3, D-4 బి) A-2,B-3, C-4, డి-1

సి) A-4,B-3, C-2, D-1 డి) A-2,B-3, C-1, D-4

**7. జతపరుచుము.**

A. హెచ్.బి. అయ్యంగార్ — 1. రాజ్యాంగ పరిషత్తు ముఖ్యన్యాయసలహాదారు

B. నందన్ లాల్ బోస్ — 2.రాజ్యాంగ ప్రవేశికకు ఆర్ట్ వర్క్ చేసినవాడు

C. దినానాథ్ భార్గవ — 3. రాజ్యాంగ రచన కాలిగ్రాఫర్

D. హెచ్.వి.కామత్ — 4. జాతీయ చిహ్నాన్ని రాజ్యాంగ ప్రతిలో చిత్రించినది

E. సోమనాథ్ లహోరి — 5. రాజ్యాంగ పరిషత్తులో ఎక్కువ సవరణలు ప్రతిపాదించింది

F. ప్రేమ్ నారాయణ్ రజ్దా — 6. రాజ్యాంగ పరిషత్తు ముఖ్య కార్యదర్శి

G. ఎస్.సి.ముఖర్జీ — 7. రాజ్యాంగ పరిషత్తు ముఖ్య లేఖకుడు

H. బెనగల్ నర్సింగరావు — 8. రాజ్యాంగ పరిషత్తులో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం వహించింది

ఎ) A-1, B-2, C-3, D-4, E-5, F-6, G-7, H-8 బి) A-6, B-4, C-5, D-3, E-7, F-8, G-1, H-2

సి) A-6, B-4, C-5, D-3, E-2, F-1, G-7, H-8 డి) A-6, B-2, C-4, D-5, E-8, F-3, G-7, H-1

**8. జతపరుచుము (1935 భారత ప్రభుత్వ చట్టం విమర్శలు)?**

A. గట్టి బ్రేకులు కలిగిన ఇంజను లేని యంత్రం మరియు బానిసత్వానికి ప్రతీక — 1. విన్ స్టన్ చర్చిల్

B. పిచ్చిది, సమూలంగా చెడ్డది — 2. మహ్మద్అలీజిన్నా

C. ఇది పొట్టి మనుషులు కట్టి అవమానకరమైన గొప్ప కట్టడం — 3. నెహ్రు

D. భూస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి బ్రిటిష్ పాలకులు ఆడిన నాటకం — 4. సుభాష్ చంద్రబోస్

ఎ) A-1, B-2, C-3, D-4 బి) A-3, B-2, C-4, D-1 సి) A-3, B-2, C-1, D-4 డి) A-4, B-3, C-2, D-1

**9. ఈ క్రింది స్టేట్ మెంట్లలో సరైనవి గుర్తించండి?**

A. ప్రవేశికకు న్యాయ సంరక్షణ లేదు

B. 1960 లో బెరుభారి కేసులో ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం కాదని సుప్రీమ్ కోర్ట్ పేర్కొంది

C. 1973 కేశవానందా భారతి కేసులో ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం అని పేర్కొంది

D. 1979 లో ఎక్సెల్ వేర్ కేసులో సామ్యవాద పద నిర్వచనం ఇచ్చారు

ఎ) A,B బి) A,B,C సి) B,C డి) A,B,C,D

**10. జతపరుచుము.**

A. సార్వభౌమత్వం — 1. సర్వోన్నత అధికారం

B. సామ్యవాదం — 2. పంపిణి

C. లౌకికతత్వం — 3.మతప్రమేయం లేని దేశం

D. గణతంత్రం — 4. నిర్ణిత కాలానికి దేశ అధ్యక్షుడు ఎన్నుకోవడం

ఎ) A-1, B-4, C-3, D-2 బి) A-1, B-2, C-4, D-3 సి) A-1, B-2, C-3, D-4 డి) A-4, B-3, C-1, D-2

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (సి) | (సి) | (బి) | (డి) | (సి) | (డి) | (సి) |

# B.భారత ఆర్థికవ్యవస్థ

(డైరెక్టర్: TS BC స్టడీసర్కిల్- కరీంనగర్ )

## నిరుద్యోగము (UNEMPLOYMENT)

- ఒక దేశ జనాభాలో అర్హత , సామర్థ్యం కలిగిన ప్రజలు శారీరక , మానసిక శ్రమను అందించి ఆర్థిక వ్యవస్థ కు అదనంగా వస్తు, సేవలను జమ చేయుట కోసం చేయు వివిధ రకాల పనులను "ఉద్యోగిత (employment)" అంటారు.
- ఒక దేశంలో ఉద్యోగిత పరిమాణం ఆ దేశంలోని ఉత్పత్తి పద్ధతులు , మూలధన-మానవ-సాంకేతిక వనరులు, నైపుణ్యం, సామాజిక, రాజకీయ అంశాలు మొదలగు వాటిపైన ఆధారపడుతుంది. ఇండియా వంటి అధిక జనాభా దేశాలలో శ్రమ సాంద్ర పద్ధతుల ద్వారా ఉత్పత్తి పరిమాణం పెంచడం ద్వారా అధిక ఉద్యోగిత పరిమాణాన్ని సాధించవచ్చును.

నిరుద్యోగిత నిర్వచనం (Unemployment Definition) :

* ఒక పని చేయుటకు కావలసిన అర్హత (Eligibility), సామర్థ్యం (Capability) కలిగి ఉండి, అమలులో ఉన్న వేతనం ( Wages) వద్ద పని చేయడానికి ఆసక్తి ( Willingness) ఉన్నప్పటికి పని లభించని పరిస్థితిని "నిరుద్యోగిత" అంటారు.

జనాభా విభజన వయస్సు ఆధారంగా జనాభాను మూడు గ్రూపులుగా విభజించారు. అవి

1. పిల్లల గ్రూప్ ( Children Group):- 0 నుంచి 15 సంవత్సరాల మద్య వయస్సు కలిగిన జనాభా సమూహము. వీరు పనిచేయుటకు అర్హులు కాదు. వీరి ద్వారా ఎవరైన పని చేయించినట్లయితే "బాల కార్మిక నిషేద చట్టం- 1986" ప్రకారం శిక్షార్హులు అవుతారు. 2. వృద్ధుల గ్రూప్ ( Old Age Group):- I.L.O (International Labour Organization) ప్రకారం 65 సంవత్సరాలు దాటిన వయస్సు కలిగిన జనాభా సమూహాము. ఇండియాలో 59 సంవత్సరాలు దాటిన వారిని వృద్ధుల గ్రూపుగా భావిస్తున్నారు. వీరు కూడా పని చేయుటకు సామర్థ్యం లేని వారి క్రింద భావించబడుతారు. 3. శ్రామికుల గ్రూప్ ( Labour Force): ఇండియాలో 15 నుంచి 59 సం.ల (I.L.O ప్రకారం 15 నుంచి 65 సంవత్సరాల) లోపు వయస్సు కలిగిన జనాభా సమూహమును "శ్రామికుల గ్రూప్" అంటారు.

లేబర్ ఫోర్స్ లో రెండు విభాగాలుంటాయి. అవి.

1. Work Force (కార్మిక వర్గం) 2. Unemployed (నిరుద్యోగులు)

* వస్తు, సేవల ఉత్పత్తి కార్యకలాపాలలో పాలుపంచుకుంటూ వాస్తవంగా ఉపాధిని పొందిఉన్న శ్రామిక జనాభా (Labour Force) లోని వర్గాన్ని Work Force అంటారు. * ఒక సంవత్సర కాలంలో పని దొరికే రోజులను బట్టి ఉద్యోగ జనాభా లో మూడు రకాలుంటాయి. అవి:

a) ప్రామాణిక ఉద్యోగి ( Standard Worker): సంవత్సరంలో 273 లేదా అంతకంటే ఎక్కువ రోజులు పని దినాలు కలిగి ఉన్న ఉద్యోగిని "ప్రామాణిక ఉద్యోగి" అంటారు.

b) ప్రధాన ఉద్యోగి (Main Worker): సంవత్సరంలో 180 నుంచి 273 రోజులు లోపు పని దినాలు కలిగి ఉన్న ఉద్యోగిని "ప్రధాన ఉద్యోగి" అంటారు.

C) ఉపాంత ఉద్యోగి (Marginal worker): సంవత్సరంలో 180 రోజులు కంటే తక్కువ పని దినాలు కలిగి ఉన్న ఉద్యోగిని "ఉపాంత ఉద్యోగి" అంటారు.

1. 'తలలు లెక్కింపు' విధానాన్ని క్రింద పేర్కొనబడిన దానిని కొలుచుటకు ఉపయోగిస్తారు?

ఎ) జనాభా బి) పేదరికము సి) ధరల పెరుగుదల డి) నిరుద్యోగిత

2. భారతదేశంలో నిరుద్యోగితను ప్రభావితం చేసే అంశం?

ఎ) సార్థక డిమాండు బి) ఋతుపరమైన మార్పులు సి) మూలధనపు కొరత డి) సార్థక సప్లై

3. 2009 లో పేదరికము అంచనాల గురించి నియమించ బడిన అనుభవజ్ఞుల బృందంపు ఛైర్మన్?

ఎ) ఎస్.పి.గుప్తా బి) ఎస్.డి.టెండుల్కర్ సి) ఎస్.సి.గుప్తా డి) విజయ్ టెండుల్కర్

4. పేదరికానికి సంబంధించిన క్రింది వ్యాఖ్యలను చదవండి.

i) భారతదేశంలోని నియమిత కాలంలో పేదరికపు అంచనాలను కేంద్ర గణాంక సంస్థ చేపడుతుంది

ii) భారతదేశంలోని పట్టణ ప్రాంతంలో ఒక రోజులో ఒక వ్యక్తికి సగటున 2,400 కాలరీల అవశ్యకత ఉందని అంగీకరింపబడింది

iii) అలాగే, బారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఒక రోజులో ఒక వ్యక్తికి సగటున అంగీకరించ బడిన కాలరీలు 2,400

పై వాటిలో సరికాని (తప్పు) వ్యాఖ్యలను ఎంపిక చేయండి:

ఎ) i బి) i & ii సి) ii & iii డి) i, ii & iii

5. భారతదేశంలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత క్రింది వాటిలో వేటితో సంబంధం కలిగి ఉంది?

i) వ్యవసాయరంగం ii) పారిశ్రామిక రంగం iii) గ్రామీణ ప్రాంతాలు iv) పట్టణ ప్రాంతాలు

ఎ) i & ii బి) iii & iv సి) i & iii డి) ii & iv

6. భారతదేశ జనాభాలో 53.3 శాతం (64.2 కోట మంది) బహుళరూప పేదరికం (Multidimensional Poverty) తో బాధపడుచున్నారని దిగువ వాటిలో ఏ అధ్యయనం తెలియపరిచింది?

ఎ) టెండూల్కర్ కమిటీనివేదిక-2009 బి) రంగరాజన్ కమిటీ నివేదిక-2014

సి) ప్రణాళికా సంఘం నివేదిక-1998 డి) మానవ అభివృద్ధి నివేదిక-2016

7. ప్రతిపాదన (ఎ): అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినపుడు భారతదేశంలో "శ్రామికులు-జనాభా నిష్పత్తి" తక్కువ.

కారణం (ఆర్): జనాభాలో శీఘ్రతర వృద్ధి జనాభాలో మహిళా శ్రామికుల రేటు తక్కువగా ఉండడం, వేతన చెల్లింపు లేని గృహరంగ శ్రామికులను లెక్కింపులోకి తీసుకోకపోవడం వంటివి, శ్రామికులు-జనాభా నిష్పత్తి లో తగ్గుదలను సూచించును.

సరియైన సమాధానాన్ని గుర్తించండి:

ఎ) (ఎ) సరైనది, కాగా (ఆర్) సరైనది కాదు. బి) (ఎ) సరైనది కాదు, కాగా (ఆర్) సరైనది.

సి) (ఎ) మరియు (ఆర్) రెండూ కూడా సరైనవి, కాని (ఆర్), (ఏ) కు సరైన వివరణ కాదు.

డి) (ఎ) మరియు (ఆర్) రెండూ కూడా సరైనవి, మరియు (ఆర్), (ఏ) కు సరైన వివరణ.

8. ఒక వ్యక్తి 24 గం.లలో నిర్వహించే వివిధ పనుల గురించి చేయబడే సర్వేని ఏమంటారు?

ఎ) Principal Status Measure బి) Subsidiary Status Measure

సి) Time use Survey డి) Work Force Survey

9. జనాభాలో ఎంత శాతం నియత రంగంలో నైపుణ్య శిక్షణ పొందారు. (2018-19) ప్రకారం?

ఎ) 12.1% బి) 12.2% సి) 32.3% డి) 2.4%

10. నూతన జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం ఎన్ని సంవత్సరంలో పాఠశాల ఉన్నత విద్యార్థులలో కనీసం 50% మందికి వృత్తి విద్య నైపుణ్య శిక్షణ అందించ నున్నారు?

ఎ) 3 బి) 4 సి) 5 డి) 6

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (సి) | (బి) | (బి) | (సి) | (డి) | (డి) | (సి) | (డి) | (సి) |

**"ఎంత అరగదీసినా, గంధపుచెక్క పరిమళాన్ని కోల్పోదు... ఎన్ని కష్టాలెదురైనా ధీరుడు ఆత్మవిశ్వాసం కోల్పోడు"**

# C.భారతదేశ భౌగోళికశాస్త్రం

(డైరెక్టర్: TS BC స్టడీసర్కిల్ - జోగులాంబగద్వాల్ )

## భారత దేశం – ఉనికి - క్షేత్రియ అమరిక

అధిక విస్తీర్ణం , భౌళిక, సాంధింక, సాంస్కృతిక వైవిధ్యాలతో కూడిన భారత దూరం ఒక పేర్లు అమెను కలిగి ఉంది. దేశ క్షేతీయ అమరికను వారియొక్క ఉనికి , పొరుగు దేశాలతో గల) తీర సరిహద్దులు , హిందూ మహాసముద్రంలోని దీవులు మొదలైన అంశాల పరంగా తెలుకో భారతదేశాన్ని ఒక ఉపఖండంగా పిలుస్తారు. కారణం ఒక ఖండానికి ఉండవలసిన సాంస్కృతిక వైవిధ్యతలు మరియు అధిక విస్తీర్ణాన్ని కలిగిఉండడంతో పాటు, ఆసియా భూభాగం: INSPECTING • వేరుపడి ఒక విశిష్టమైన శీతోష్ణస్థితిని కలిగి ఉండడం వలన భారతదేశం, అనుకొని ఉన్న అవిచ్ఛిన్న భూభాగమైనటువంటి ( Contiguous Landmass) పాకిస్తాన్, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులు దేశాలను కలిపి భారత ఉపఖండపు దేశాలు లేదా దక్షిణాసియా దేశా పిలుస్తారు. ఉపఖండపు దేశాలన్ని కలిసి ప్రస్తుతం ఒక ప్రాంతీయ , ఆర్థిక, సహకార కూటమిగా ఏర్పట్ ఉన్నాయి. ఆ కూటమే 'సార్క్' కూటమి, భారతదేశాన్ని ఒక ద్వీపకల్పంగా కూడా పిలుస్తారు. కారణం దీనికి ఒకవైపున భూభాగం మూడు జలభాగం ఆవరించి ఉన్నందువలన , 9. భారతదేశానికి ఇండియా అనే పేరు సింధూనది పేరుమీదుగా రావడం జరిగింది. కారణం దేశంపై మొదటగా దండయాత్ర చేసిన గ్రీకులు సింధూనది (ఇండస్) పరివాహక ప్రాంతంలో నివసించే భారతీయులను 'ఇండోయిలు'గా పిలిచేవారు , తరువాత 17వ శతాబ్దంలో భారతదేశంలోకి ప్రవేశించిన వైపుల బ్రిటీషువారు ఇండోయిలు అనే వరాన్ని ఇండియాగా పిలవడం జరిగింది.

ఉనికి :

• హిందూ మహాసముద్రానికి ఉత్తరాన , దక్షిణాసియా ఖండ భూభాగంలో 8'4' నుంచి 37°61 అక్షాంశాల మధ్య 68°7' నుంచి 97°25' తూర్పు రేఖాంశాల మధ్య, ఉత్తరార్ధ గోళం, పూర్వార్ధ గోళాకాల మధ్య భారతదేశ భూభాగం విస్తరించి ఉంది.

• భారతదేశ భూభాగం మధ్యగుండా కర్కటరేఖ పోతూ (23 1/2° ఉత్తర అక్షాంశ రేఖ) దేశాన్ని అడ్డంగా రెండు సమాన అర్ధభాగాలుగా విభజిస్తుంది. ఇది దేశంలోని 8 రాష్ట్రాల గుండా పోవుచున్నది. అవి...

| | | |
|---|---|---|
| 1) గుజరాత్ | 2) రాజస్థాన్ (తక్కువ దూరం) | 3) మధ్యప్రదేశ్ (ఎక్కువదూరం) |
| 4) చత్తీస్ ఘుడ్ | 5) జార్ఖండ్ | 6) పశ్చిమబెంగాల్ |
| 7) మిజోరం | 8) త్రిపుర | |

కర్కటక రేఖ దేశంలో ఐజ్వాల్ , అగర్తలా, రాంచీ, బోపాల్, గాంధీనగర్ పట్టణాలకు సమీపంగా పోతుంది. భారతదేశం యొక్క ప్రామాణిక సమయాన్ని 82 1/2° డిగ్రీల తూర్పు రేఖాంశం ఆధారంగా లెక్కించడం జరుగుతుంది. ఇది ఇంగ్లాండు స్థానిక సమయానికి 5 1/2 గంటల ముందు ఉండడమే కాకుండా దేశంలో 6 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత పరిపాలన విభాగం గుండా పోతుంది.

*భారతదేశ విస్తీర్ణం 32,87,263 చ.కి.మీ. ఇది మొత్తం భూ ఉపరితల విస్తీర్ణంలో 0.57 శాతం. అలాగే ఖండాల ఉపరితల విస్తీర్ణంలో 2.4 శాతం కలిగి , విస్తీర్ణపరంగా రష్యా , కెనడా, అమెరికా, చైనా, బ్రెజిల్, ఆస్ట్రేలియాల తర్వాత 7వ స్థానంలో భారత్ ఉంది. జనాభా పరంగా ప్రపంచ జనాభాలో 17.6 శాతం కలిగి, చైనా తర్వాత 2వ స్థానాన్ని ఆక్రమించింది.

* భారత్లో విస్తీర్ణపరంగా రాజస్థాన్ , మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ మొదటి 4 స్థానాల్లో ఉండగా , అతి చిన్న రాష్ట్రంగా గోవా గుర్తింపు పొందింది.

* జనాభా పరంగా దేశంలో ఉత్తరప్రదేశ్ ప్రథమస్థానంలో, సిక్కిం అట్టడుగున ఉన్నాయి.

* దేశంలో ఎక్కువ రాష్ట్రాలతో సరిహద్దు కలిగిఉన్న రాష్ట్రాలుగా యూపీ ( 8 రాష్ట్రాలు), అస్సాం (7 రాష్ట్రాలు), మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి. ఇక సిక్కిం, మేఘాలయాలు ఒకే రాష్ట్ర సరిహద్దును కలిగి ఉన్నాయి.

* సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, పశ్చిమబెంగాల్లకు 3 వైపులా అంతర్జాతీయ సరిహద్దు ఉంది.

* భారతదేశం ఉత్తర, దక్షిణాలుగా 3214 కి.మీ పొడవు తూర్పు పడమరలుగా 2933 కి.మీ వెడల్పును కలిగి ఉండడంతో పాటు దాదాపు 30 అక్షాంశాలు మరియు 30 రేఖాంశాలు దేశ భూభాగం గూండా పోవుచున్నాయి.

1. క్రింది వాటిని పరిశీలింపుము?

ప్రతిపాదన(A): కార్ నికోబార్ దీవి ఒక ప్రవాళ దీవి.

కారణము (R): ఉష్ణమండల ప్రాంతాల్లోని సముద్ర జలాల్లో స్థానబద్ధంగా నివసించే ప్రవాళ కీటకాలు చనిపోయి సంచయనం చెందడం వల్ల ప్రవాళ దీవులు ఏర్పడుతాయి.

ఎ) (A) మరియు(R) నిజమైనవి, (A) కి (R) సరియైన వివరణ.

బి) (A) మరియు (R) నిజమైనవి, కాని (A) కి (R) సరియైన వివరణ కాదు.

సి) (A) నిజమైనది (R) నిజమైనది కాదు.

డి) (A) నిజమైనది కాదు (R) నిజమైనది.

2. క్రింది వాటిని జతపరచుము?

| ప్రాంతము | వివాదస్పదము |
|---|---|
| 1. సర్ క్రీక్ | ఎ. భారత్ -శ్రీలంక |
| 2. కచ్చటీవు | బి. భారత్-చైనా (తూర్పు సెక్టార్) |
| 3. సయిద్ జంగ్ | సి. భారత్-చైనా(పశ్చిమ సెక్టార్) |
| 4.ఆక్షయ్ చిన్ | డి. భారత్-పాకిస్తాన్ |

ఎ) 1-డి, 2-ఎ, 3-సి, 4-బి     బి) 1-డి, 2-ఎ, 3-బి , 4-సి

సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి     డి) 1-ఎ, 2-బి, 3-డి , 4-సి

3. క్రింది ప్రవచనాలను పరిశీలింపుము?

1. సర్క్ అనే ప్రాంతం గుజరాత్లో భారత్-పాకిస్తాన్ల మధ్య వివాదస్పదంగా ఉన్న ప్రాంతం.
2. వాస్తవాధీన రేఖ అనేది భారత్-చైనాల మధ్య తూర్పు సెక్టార్ వెంబడి ఉన్న సరిహద్దు రేఖ.
3. నియంత్రణరేఖ అనేది పాక్ ఆక్రమిత కాశ్మీర్-జమ్ము కాశ్మీర్కి మధ్య ఉన్న సరిహద్దు రేఖ.
4. భారత్-చైనాల మధ్య పశ్చిమ సెక్టార్ వెంబడి సయిద్ జంగ్ అనే ప్రాంతం వివాదస్పదంగా ఉంది.
5. రాడ్ క్లిఫ్ రేఖ అనేది భారత్-పాకిస్తాన్ మరియు భారత్-బంగ్లాదేశ్ మధ్య సరిహద్దు రేఖగా ఉంది.
6. డ్యూరాండ్ రేఖ అనేది భారత్-ఆఫ్ఘనిస్తాన్ మరియు పాకిస్తాన్-ఆఫ్ఘనిస్తాన్ల మధ్య సరిహద్దురేఖగా ఉంది.

పైన తెలిపిన ప్రవచనాలలో తప్పుగా పేర్కొన్న దానిని గుర్తింపుము.

ఎ) 2 మరియు 3     బి) 2 మరియు 4     సి) 1 మరియు 4     డి) 3 మరియు 5

4. గుజరాత్ తీరంలో ఉత్తరము నుంచి దక్షిణానికి వెళ్లేకొలది కనిపించే భూస్వరూపాల వరుస క్రమాన్ని క్రిందివానిలో గుర్తించుము?

ఎ) కాంబే సింధూశాఖ, రాన్ ఆఫ్ కచ్, ఖంబట్ సింధూశాఖ

బి) రాన్ ఆఫ్ కచ్, కాంబే సింధూశాఖ, ఖంబట్ సింధూశాఖ

సి) ఖంబట్ సింధూశాఖ, కాంబే సింధూశాఖ, రాన్ ఆఫ్ కచ్

డి) ఖందిట సింధూశాఖ, రాన్ ఆఫ్ కచ్, కాంబే సింధూశాఖ

5. కింది వాటిలో సరికాని జత?

ఎ) డ్యూరాండ్ రేఖ : పాక్ - ఆఫ్ఘానిస్థాన్     బి) డ్యూరాండ్ రేఖ : భారత్ – పాకిస్థాన్

సి) రాడ్ క్లిఫ్ రేఖ: పాక్ –ఇండియా     డి)మెక్ మోహన్ రేఖ : ఇండియా – బంగ్లాదేశ్

6. ఈ క్రింది వాటిని జతపర్చుము ?

జాబితా – 1 | జాబితా – 2

1. అండమాన్ సముదాయపు దీవులు — ఎ. ప్రవాళ దీవులు

2. రామేశ్వరం — బి. అగ్నిపర్వత దీవి

3. డయ్యూ & డామన్ — సి. ఖండ సంబంధదీవి

4. మజురి — డి. నదీ ఆధారిత దీవి

ఎ) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి   బి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి   డి)1-డి, 2-బి, 3-సి, 4-ఎ

7. క్రింది ప్రవచనాలను పరిశీలించి నిజమైన వాక్యాలను పరిశీలింపుము?

1) అరేబియా సముద్రంలోని లక్ష్యదీవులు 8°-12° ఉత్తర అక్షాంశాల మధ్య మరియు 71-74° e తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించి ఉన్నాయి.

2) లక్షదీవుల భూభాగం విరూపకారక చలనాల వల్ల ఏర్పడినది.

3) 110 ల ఉత్తర అక్షాంశము అమీన్ దీవులను కన్ననూర్ దీవుల నుంచి వేరు చేస్తుంది.

4) లక్షదీవుల సముదాయంలో అతి పెద్దది మినికాయ్

8. క్రింది వాటిని పరిశీలింపుము?

ప్రతిపాదన (A):- హిందుమహాసముద్రంలో భారత్ దేశపు ప్రాదేశిక జలాలు 12 నాటికల్ మైళ్లదూరం వరకు విస్తరించి ఉన్నాయి.

కారణము (R):-భారత్ దేశపు ప్రాదేశిక జలాల్లోకి ఇతరదేశ నౌకలు ముందస్తు అనుమతి లేకుండా ప్రవేశించవచ్చు.

ఎ. (A) మరియు (R) నిజమైనవి, (A) కి (R) సరియైన వివరణ.

బి. (A) మరియు (R) నిజమైనవి, కాని (A) కి (R) సరియైన వివరణ కాదు.

సి. (A) నిజమైనది (R) నిజమైనది కాదు.

డి. (A) నిజమైనది కాదు (R) నిజమైనది.

9. హిందూ మహాసముద్రంలో భారత్ - శ్రీలంకలను వేరుచేస్తున్న భూస్వరూపాల వరుస క్రమాన్ని ఉత్తరం నుంచి దక్షిణానికి గుర్తించండి?

ఎ) పాక్ జలసంధి, పాక్ అఖాతం, మన్నార్ సింధూ శాఖ, ఆడమ్స్ బ్రిడ్జ్

బి) పాక్ జలసంధి, పాక్ అఖాతం, ఆడమ్స్ బ్రిడ్జ్, మన్నార్ సింధూశాఖ

సి) పాక్ అఖాతం, పాక్ జలసంధి, ఆడమ్స్ బ్రిడ్జ్, మన్నార్ సింధూశాఖ

డి) పాక్ అఖాతం, పాక్ జలసంధి, మన్నార్ సింధూ శాఖ, ఆడమ్స్ బ్రిడ్జ్

10. క్రింది ప్రవచనాలను పరిశీలించి నిజమైన వాక్యాలను పరిశీలింపుము?

1) సర్ క్రీక్ ప్రాంతము పాకిస్తాన్లోని కరాచి మరియు భారతదేశంలోని రాణ్ ఆఫ్ కచ్ ప్రాంతాన్ని అరేబియా సముద్రంలో కలిపే ఒక వారధిలాంటిది.

2) సర్ క్రీక్ ప్రాంతము మత్స్యసంపదకు మరియు పెట్రోలియం నిల్వలకు ప్రసిద్ధి గాంచినది.

3) గుజరాత్లో ఇది భారత్, పాకిస్తాన్ల మధ్య వివాదాస్పదంగా ఉన్న ప్రాంతం.

ఎ) 1&2　　బి) 2&3　　సి)1&3　　డి) పైవన్నియు.

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (బి) | (బి) | (డి) | (ఎ) | (సి) | (సి) | (బి) | (డి) |

# D.భారతదేశ చరిత్ర

**(డైరెక్టర్: TS BC స్టడీసర్కిల్ - నిజామాబాదు)**

## వేద కాలం

వేద యుగం 1500 BC మరియు 600 BC మధ్య ఉంది. క్రీస్తుపూర్వం 1400 నాటికి సింధు లోయ నాగరికత క్షీణించిన తరువాత పురాతన భారతదేశంలో సంభవించిన తదుపరి ప్రధాన నాగరికత ఇది. వేదాలు ఈ కాలంలోనే రచించబడ్డాయి మరియు ఈ యుగానికి పేరు వచ్చింది. సాధారణంగా 1500 మరియు 800 BCE మధ్య నాటి పురాతన, లేదా వేద, సంస్కృతంలో కంపోజ్ చేయబడింది మరియు మౌఖికంగా ప్రసారం చేయబడింది , వేదాలు నాలుగు ప్రధాన గ్రంథాలు- ఋగ్-, సామ-, యజుర్- మరియు అథర్వవేదం ఉన్నాయి. వీటిలో ఋగ్వేదం అతి ప్రాచీనమైనది అని నమ్ముతారు. ఈ గ్రంథాలు ఆర్యన్లు (సంస్కృత ఆర్య నుండి "నోబుల్") అని పిలువబడే ఇండో-యూరోపియన్ మాట్లాడే ప్రజలలో శ్లోకాలు మంత్రాలు, మంత్రాలు మరియు ఆచార పరిశీలనలను కలిగి ఉంటాయి , వీరు బహుశా ఇరాన్ ప్రాంతాల నుండి భారతదేశంలోకి ప్రవేశించారు.

ఆర్యన్ల మూలాలకు సంబంధించిన సిద్ధాంతాలు , దీని భాషను ఆర్యన్ అని కూడా పిలుస్తారు , ఇండో-యూరోపియన్ మాతృభూమి అని పిలవబడే ప్రశ్నకు సంబంధించినవి. 17వ మరియు 18వ శతాబ్దాలలో CEలో, మొదట సంస్కృతాన్ని అభ్యసించిన యూరోపియన్ పండితులు దాని వాక్యనిర్మాణం మరియు పదజాలం గ్రీకు మరియు లాటిన్లతో సారూప్యతతో కొట్టబడ్డారు. దీని ఫలితంగా వీటికి మరియు ఇతర సంబంధిత భాషలకు ఉమ్మడి పూర్వీకులు ఉన్నారనే సిద్ధాంతం ఏర్పడింది , దీనిని ఇండో-యూరోపియన్ భాషల సమూహం అని పిలుస్తారు. ఇండో-

యూరోపియన్-మాట్లాడే ప్రజలకు ఉమ్మడి మాతృభూమి ఉందని , దాని నుండి వారు ఆసియా మరియు ఐరోపాలోని వివిధ ప్రాంతాలకు వలస వెళ్ళారనే భావన దీని ఫలితంగా ఏర్పడింది. ఈ సిద్ధాంతం అసలు మాతృభూమి మరియు దాని నుండి చెదరగొట్టబడిన కాలం లేదా కాలాలకు సంబంధించి నేటికీ కొనసాగుతున్న తీవ్రమైన ఊహాగానాలను రేకెత్తించింది. వేద భారతదేశం యొక్క అధ్యయనం ఇప్పటికీ "ఆర్యుల సమస్య" ద్వారా చుట్టుముట్టబడి ఉంది , ఇది తరచుగా ఈ కాలంలో చారిత్రక అంతర్దృష్టి కోసం నిజమైన శోధనను మబ్బు చేస్తుంది.

1. జాబితా-Iలోని నదులను జాబితా-IIలో ఇవ్వబడిన వాటి వేద పేర్లతో సరిపోల్చండి మరియు దిగువ ఇవ్వబడిన కోడ్‌ల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| A.సట్లెజ్ | 1. విపాషా |
| B.బియాస్ | 2. సుతుదారి |
| C.రవి | 3. అసికిని |
| D.చీనాబ్ | 4. పరుష్ణి |

| | A | B | C | D | | A | B | C | D |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఎ) | 2 | 1 | 4 | 3 | బి) | 4 | 3 | 2 | 1 |
| సి) | 1 | 4 | 3 | 2 | డి) | 1 | 2 | 3 | 4 |

2. జాబితా-Iలోని నదులను జాబితా-IIలో ఇవ్వబడిన వాటి వేద పేర్లతో సరిపోల్చండి మరియు దిగువ ఇవ్వబడిన కోడ్‌ల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| A) ఋగ్వేదం | 1. గోపథ బ్రాహ్మణం |
| B) యజుర్వేదం | 2. శతపథ బ్రాహ్మణం |
| C) సామవేదం | 3. ఐతరేయ బ్రాహ్మణం |
| D) అథర్వవేదం | 4. తాండ్య బ్రాహ్మణం |

కోడ్‌లు:

| | A | B | C | D | | A | B | C | D |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఎ) | 2 | 4 | 3 | 1 | బి) | 3 | 2 | 4 | 1 |
| సి) | 4 | 3 | 1 | 2 | డి) | 1 | 3 | 2 | 4 |

**"ఆశావాది, ఆపదలో కూడా అవకాశాన్ని వెతుక్కుంటాడు"**

3. ఋగ్వేదంలో కింది వాటిలో ఏ జంతువు గురించి ప్రస్తావించబడింది?

1. ఆవు 2. గుర్రం 3. మేక 4. గేదె

దిగువ ఇవ్వబడిన కోడ్‌ల నుండి మీ సమాధానాన్ని సూచించండి: కోడ్‌లు:

ఎ) 1 మరియు 4 బి) 1, 2 మరియు 3 సి) 1 మరియు 2 డి) 1, 2, 3 మరియు 4

4. జాబితా-Iలోని నదులను జాబితా-IIలో ఇవ్వబడిన వాటి వేద పేర్లతో సరిపోల్చండి మరియు దిగువ ఇవ్వబడిన కోడ్‌ల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

| జాబితా-I (సంహిత) | జాబితా-II (ఉపనిషద్) |
|---|---|
| A. ఋగ్వేదం | 1. ఛందోగ్య |
| B. యజుర్వేదం | 2. ముండక |
| C.సామవేదం | 3. కథ |
| D.అథర్వవేదం | 4. కౌశితకి |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| ఎ) | 2 | 1 | 4 | 3 |
| బి) | 4 | 3 | 1 | 2 |
| సి) | 1 | 2 | 3 | 4 |
| డి) | 3 | 4 | 2 | 1 |

5. కింది స్టేట్‌మెంట్‌లను పరిగణించండి మరియు దిగువ ఇవ్వబడిన కోడ్‌ల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

అసర్షన్ (A): వేదాలను శ్రుతి అంటారు.

కారణం (R): వేదాలు నుండి అందించబడ్డాయి మౌఖిక ప్రసారం ద్వారా ఒక తరానికి మరొక తరం.

ఎ) A మరియు R రెండూ నిజం మరియు R అనేది A యొక్క సరైన వివరణ

బి) A మరియు R రెండూ నిజం, కానీ R అనేది A యొక్క సరైన వివరణ కాదు

సి) A నిజం, కానీ R తప్పు డి) A తప్పు, కానీ R నిజం

6. ఋగ్వేద కాలంలోని ఈ దైవిక శక్తులను వాటి ప్రాముఖ్యత క్రమంలో అమర్చండి?

1. వరుణుడు 2. అగ్ని 3. ఇంద్రుడు 4. సోమము

దిగువ ఇవ్వబడిన కోడ్‌ల నుండి సరైన క్రమాన్ని ఎంచుకోండి: కోడ్‌లు:

ఎ) 1, 2, 3 మరియు 4 బి) 1, 3, 2 మరియు 4

సి) 3, 2, 1 మరియు 4 డి) 3, 1, 2 మరియు 4

7. జాబితా-Iని జాబితా-IIతో సరిపోల్చండి మరియు జాబితాల క్రింద ఇవ్వబడిన కోడ్‌ల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| A. ఋగ్వేదం | 1. ధనుర్వేదం |
| B. యజుర్వేదం | 2. గాంధర్వేదం |
| C. సామవేదం | 3. శిల్పవేదం |
| D. అథర్వవేదం | 4. ఆయుర్వేదం |

| కోడ్‌లు: | ఎ | బి | సి | డి |
|---|---|---|---|---|
| (ఎ) | 4 | 1 | 2 | 3 |
| (బి) | 2 | 3 | 1 | 4 |
| (సి) | 1 | 4 | 3 | 2 |
| (డి) | 2 | 3 | 4 | 1 |

8. కింది స్టేట్‌మెంట్‌లను పరిగణించండి మరియు సరైన ఎంపికను గుర్తించండి?

1. ఋగ్వేదం యొక్క ఉపవేదం ఆయుర్వేదం
2. యజుర్వేదానికి సంబంధించిన సత్పథ బ్రాహ్మణం అన్ని బ్రాహ్మణాల కంటే సుదీర్ఘమైనది
3. సామవేదంలో ఉద్గటోరి అని పిలువబడే నిర్దిష్ట రకం పూజారులు పాడే శ్లోకాలు ఉన్నాయి.
4. అధ్వర్యులో సంవేదం యొక్క ఉపవేదం. పై స్టేట్‌మెంట్‌లలో ఏది సరైనది/సరైనది?

ఎ) 1, 3 మరియు 4 బి) 1, 2 మరియు 3 సి) ఇవన్నీ డి) ఇవేవీ కాదు

9. వేద కాలంలోని స్త్రీలకు సంబంధించి, కింది వాటిలో ఏది సరైనది?

1. వారు చదువుకోవడానికి అనుమతించబడ్డారు.
2. వారు మంచి పదవులు నిర్వహించారు.
3. వారు పర్దా పద్ధతిని పాటించలేదు.
4. వారు సభ మరియు సమితికి హాజరయ్యారు.

పైన ఇచ్చిన స్టేట్‌మెంట్‌లలో ఏది సరైనది?

ఎ) 1 మరియు 2 బి) 3 మరియు 4 సి) 2 మరియు 3 డి) పైవన్నీ

**"ఆకాశం నీ హద్దు... ఏ అవకాశం వదలొద్దు ! విజయం ఊపిరిలా జీవించు! ప్రతి క్షణం సాధనలో పరవశించు"**

10. జాబితా-Iని జాబితా-IIతో సరిపోల్చండి మరియు జాబితాల క్రింద ఇవ్వబడిన కోడ్‌ల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (ఋగ్వేద నామం) | (ఆధునిక పేరు) |
| ఎ. గోమతి | 1. గోమల్ |
| బి. కుర్ము | 2. కుర్రం |
| సి. సువాస్తర్ | 3. స్వాతి |
| డి. దృషద్వతి | 4. ఘగ్గర్ |

సంకేతాలు:

| | ఎ | బి | సి | డి | | ఎ | బి | సి | డి |
|---|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | 2 | 4 | 3 | 1 | (బి) | 1 | 2 | 3 | 4 |
| (సి) | 4 | 3 | 2 | 1 | (డి) | 1 | 4 | 3 | 2 |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (డి) | (బి) | (ఎ) | (సి) | (ఎ) | (బి) | (డి) | (బి) |

# E. జనరల్ సైన్స్

(డైరెక్టర్: TS BC స్టడీసర్కిల్- సంగారెడ్డి )

## జీవశాస్త్రం – మానవునిలో బాక్టీరియా వలన వచ్చే వ్యాధులు

బాక్టీరియా ఏక కణ సూక్ష్మజీవులు. ఇవి కొన్ని మైక్రో మీటరు పొడవు ఉండి, అసాధారణమైన నిర్మాణాత్మక వైవిధ్యంను కలిగి ఉంటుంది బ్యాక్టీరియాల అధ్యయనంను బ్యాక్టీరియాలజి అంటారు. విట్టాకర్ 5 రాజ్యాల వర్గికరణలో వీటిని మొనిరా రాజ్యంలో చేర్చడం జరిగింది. లీవెన్ హాక్ సూక్ష్మ దర్శిని కనుగొన్న తర్వాత మొదటిసారిగా బాక్టీరియాను కనుగొన్నారు. హానికారక బ్యాక్టీరియాల వల్ల కలిగే వ్యాధులో కలరా,సిఫిలిస్, ఆంత్రాక్స్ మరియు క్షయ వ్యాధులు ప్రాణాంతకమైనవి.

1. విబ్రియో కలరా అనే బ్యాక్టీరియా వలన వచ్చే వ్యాధి?
   ఎ. కలరా　　బి. టైఫాయిడ్　　సి. డిఫ్తీరియా　　డి. ఏదికాదు

2. టైపాయిడ్ వలన ప్రబావితం అయ్యే అంగం?
   ఎ. కాలేయం　　బి. ప్రేగులు　　సి. గుండె　　డి. ఏదికాదు

3. మానవుని గొంతుకు వచ్చే వ్యాధి?
   ఎ. కలరా　　బి. టైపాయిడ్　　సి. డిప్తిరియా　　డి. ఏదికాదు

4. డిప్తిరియా, పెర్టుసిస్ మరియు టెటానస్ వ్యాధులు రాకుండా ఇచ్చే వ్యాక్సిన్ ఏది?
   ఎ. DPT　　బి. BCG　　సి. ఎ మరియు బి　　డి. ఏదికాదు

5. గాలి ద్వారా, ఈగల ద్వారా ఏ వ్యాధి వ్యాపిస్తుంది?

ఎ. క్షయ బి. కలరా సి. టైఫాయిడ్ డి. ఏదికాదు

6. ఏ వ్యాధి మేక, గొర్రెల మరియు పశువుల పాలు, మాంసం ద్వారా వ్యాపిస్తుంది?

ఎ. క్షయ బి. ఆంత్రాక్స్ సి. కలరా డి. ఏదికాదు

7. ఎలుకల ద్వారా ఏ వ్యాధి సంక్రమిస్తుంది?

ఎ. ప్లేగు బి. క్షయ సి. కలరా డి. ఏదికాదు

8. లైంగికంగా వచ్చే వ్యాధి ఏది?

ఎ. ప్లేగు బి. క్షయ సి. కలరా డి. గనేరియా

9. కుష్టు వ్యాధికి మరొక పేరు?

ఎ. హన్ సన్ బి. క్షయ సి. కలరా డి. ఏదికాదు

10. భారత ప్రభుత్వం ఏ సంవత్సరములో జాతీయ కుష్టు నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంబించారు?

ఎ. 1953 బి. 1954 సి. 1955 డి. 1956

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ( ఎ ) | ( బి ) | ( సి ) | ( ఎ ) | ( ఎ ) | ( బి ) | ( ఎ ) | ( డి ) | ( ఎ ) | ( సి ) |

# F.అరిథ్మెటిక్

**(డైరెక్టర్: TS BC స్టడీసర్కిల్- ఖమ్మం)**

1. 5 ద్వారా భాగించబడే 5 మరియు 49 మధ్య ఉన్న అన్ని సంఖ్యల సగటును కనుగొనండి?

ఎ) 20 బి) 25 సి) 30 డి) 35

2. 11 సంఖ్యల సగటు 30. మొదటి ఆరు సంఖ్యల సగటు 17.5 మరియు చివరి ఆరు సంఖ్యల సగటు 42.5 అయితే, ఆరవ సంఖ్య ఏది?

ఎ) 30 బి) 36 సి) 45 డి) 47

3. 15 సంఖ్యల సగటు 15. మొదటి ఐదు సంఖ్యల సగటు 14 మరియు ఇతర 9 సంఖ్యల సగటు 16 అయితే, మధ్య సంఖ్యను కనుగొనండి?

ఎ) 12 బి) 11 సి) 10 డి) 9

4. నాలుగు వరుస సరి సంఖ్యల సగటు 27. ఈ సంఖ్యలలో అతిపెద్దది కనుగొనండి?

ఎ) 28 బి) 30 సి) 32 డి) 34

5. ఒక తరగతిలో A మరియు B అనే రెండు బ్యాచ్‌లు ఉన్నాయి. A బ్యాచ్‌లో 36 మంది విద్యార్థులు మరియు B బ్యాచ్‌లో 44 మంది విద్యార్థులు ఉన్నారు. A బ్యాచ్ సగటు బరువు 40 కిలోలు మరియు B బ్యాచ్ 35 కిలోలు అయితే, మొత్తం తరగతి సగటు బరువును కనుగొనండి?

ఎ) 29.23 కిలోలు బి) 32.56 కిలోలు సి) 35.66 కిలోలు డి) 37.25 కిలోలు

6. ఒక పాఠశాలలో, 40, 50 మరియు 60 మంది విద్యార్థుల మూడు బ్యాచ్‌ల సగటు మార్కులు వరుసగా 45, 55 మరియు 70. విద్యార్థులందరి సగటు మార్కులను కనుగొనండి?

ఎ) 54.78 బి) 55.23 సి) 50.36 డి) 58.33

7. 29 మంది విద్యార్థుల సగటు వయస్సు 20 సంవత్సరాలు. ఉపాధ్యాయుని వయస్సును చేర్చినట్లయితే, సగటు 3 నెలలు పెరుగుతుంది. గురువు వయస్సును కనుగొనండి?

ఎ) 25.2 సంవత్సరాలు బి) 27.5 సంవత్సరాలు

సి) 29 సంవత్సరాలు డి) 31.5 సంవత్సరాలు

8. 2 సంవత్సరాల క్రితం, 5 మంది సభ్యుల కుటుంబం యొక్క సగటు వయస్సు 16 సంవత్సరాలు. శిశువు జన్మించిన తరువాత, కుటుంబం యొక్క సగటు వయస్సు నేటికీ సమానంగా ఉంటుంది. శిశువు యొక్క ప్రస్తుత వయస్సును కనుగొనండి?

ఎ) 4 సంవత్సరాలు బి) 6 సంవత్సరాలు సి) 8 సంవత్సరాలు డి) 8 ½ సంవత్సరాలు

9. జాన్ మార్కులు 63కి బదులుగా 83 అని తప్పుగా నమోదు చేయబడ్డాయి. మొత్తం తరగతికి లెక్కించిన సగటు మార్కులు సగం పెరిగితే, తరగతిలోని విద్యార్థుల సంఖ్యను కనుగొనండి?

ఎ) 30 బి) 35 సి) 40 డి) 45

10. 40 పరిశీలనల సగటు 46. తర్వాత అది ఒక పరిశీలన 38ని తప్పుగా 33గా తీసుకున్నట్లు కనుగొనబడింది. సగటు యొక్క సరిదిద్దబడిన విలువను కనుగొనండి?

ఎ) 40.23 బి) 42.36 సి) 46.12 డి) 51.23

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| (బి) | (ఎ) | (బి) | (బి) | (డి) | (డి) | (బి) | (బి) | (సి) | (సి) |

# G. రీజనింగ్

(డైరెక్టర్: TS BC స్టడీసర్కిల్- ఖమ్మం)

దిశలు: ఇచ్చిన ప్రశ్నలకు సమాధానమివ్వడానికి క్రింది సమాచారాన్ని జాగ్రత్తగా చదవండి.

ఐదుగురు స్నేహితులు సతీష్, రాజేష్, రెహ్మాన్, రాకేష్ మరియు వినీత్ ఒక్కొక్కరు తమ తరగతికి ఫిజిక్స్, జువాలజీ, బోటనీ, ఇంగ్లీష్ లేదా జియాలజీపై ఒక పేపర్‌ను అందజేస్తారు. వారంలో ఒక రోజు, సోమవారం నుండి శుక్రవారం వరకు.

I. వినీత్ ఇంగ్లీష్ ప్రెజెంట్ చేయడు మరియు మంగళవారం ప్రెజెంటేషన్ ఇవ్వలేదు.

II. రాజేష్ జియాలజీ ప్రెజెంటేషన్‌ని చేస్తాడు మరియు సోమవారం లేదా శుక్రవారం చేయడు.

III. ఫిజిక్స్ ప్రజెంటేషన్ గురువారం జరుగుతుంది.

IV. రెహ్మాన్ తన ప్రెజెంటేషన్‌ను ఇంగ్లీష్‌లో లేని ప్రెజెంటేషన్‌ను బుధవారం నాడు చేశాడు.

V. వృక్షశాస్త్ర ప్రదర్శన శుక్రవారం నాడు రాకేష్ ద్వారా కాదు.

VI. సతీష్ సోమవారం తన ప్రదర్శనను అందించారు.

1. ఇంగ్లీష్ ప్రదర్శన ఏ రోజు చేయబడుతుంది?

ఎ) శుక్రవారం బి) సోమవారం సి) మంగళవారం డి) బుధవారం

2. వినీత్ ఎలాంటి ప్రెజెంటేషన్ చేస్తాడు? (డి)

ఎ) ఇంగ్లీష్ బి) భూగర్భశాస్త్రం సి) భౌతికశాస్త్రం డి) వృక్షశాస్త్రం

3. రాకేష్ తన ప్రదర్శనను ఏ రోజున చేస్తాడు? (డి)

ఎ) సోమవారం బి) మంగళవారం సి) బుధవారం డి) గురువారం

దిశలు: ఈ ప్రశ్నలకు సమాధానమివ్వడానికి క్రింది సమాచారాన్ని జాగ్రత్తగా చదవండి.

ఉపాధ్యాయ శిక్షణా సంస్థ ఏడు వేర్వేరు సబ్జెక్టుల ఉపాధ్యాయుల కోసం రిఫ్రెషర్ కోర్సును నిర్వహించాలి. చరిత్ర, భౌగోళిక శాస్త్రం, రాజకీయ శాస్త్రం, హిందీ, సంస్కృతం, సంగీతం మరియు ఇంగ్లీష్ డిసెంబర్ 12 నుండి 19, డిసెంబర్ వరకు.

I. కోర్సు జియోగ్రఫీతో ప్రారంభం కావాలి. II. డిసెంబరు 13 ఆదివారం, సెలవుదినం కావాలి.

III. సంగీతం ఆంగ్లానికి ముందు రోజు ఉండాలి.

IV. కోర్సు చరిత్రతో ముగియాలి.

V. పొలిటికల్ సైన్స్ సెలవు తర్వాత వెంటనే ఉండాలి, సంస్కృతం రాజకీయ శాస్త్రాన్ని అనుసరిస్తుంది.

VI. సంస్కృతం మరియు ఆంగ్లం మరియు సంగీతం మరియు హిందీ మధ్య ఒక రోజు గ్యాప్ ఉండాలి.

4. సంగీతం ఏ సబ్జెక్ట్‌ను అనుసరిస్తుంది?

ఎ) ఇంగ్లీష్ బి) భూగోళశాస్త్రం సి) రాజకీయ శాస్త్రం డి) సంస్కృతం

5. సంగీతం మరియు రాజకీయ శాస్త్రం మధ్య ఎన్ని రోజుల గ్యాప్ ఉంది?

ఎ)ఒక బి) రెండు సి) మూడు డి) నాలుగు

దిశలు: ఈ ప్రశ్నలకు సమాధానమివ్వడానికి క్రింది సమాచారాన్ని జాగ్రత్తగా చదవండి.ఉపాధ్యాయ శిక్షణా సంస్థ ఏడు వేర్వేరు సబ్జెక్టుల ఉపాధ్యాయుల కోసం రిఫ్రెషర్ కోర్సును నిర్వహించాలి. చరిత్ర , భౌగోళిక శాస్త్రం, రాజకీయ శాస్త్రం, హిందీ, సంస్కృతం, సంగీతం మరియు ఇంగ్లీష్ డిసెంబర్ 12 నుండి 19, డిసెంబర్ వరకు.

I. కోర్సు జియోగ్రఫీతో ప్రారంభం కావాలి.

II. డిసెంబరు 13 ఆదివారం, సెలవుదినం కావాలి.

III. సంగీతం ఆంగ్లానికి ముందు రోజు ఉండాలి.

IV. కోర్సు చరిత్రతో ముగియాలి.

V. పొలిటికల్ సైన్స్ సెలవు తర్వాత వెంటనే ఉండాలి, సంస్కృతం రాజకీయ శాస్త్రాన్ని అనుసరిస్తుంది.

VI. సంస్కృతం మరియు ఆంగ్లం మరియు సంగీతం మరియు హిందీ మధ్య ఒక రోజు గ్యాప్ ఉండాలి.

6. చరిత్రకు ముందున్న అంశం ఏది?

ఎ) సంస్కృతం బి) ఇంగ్లీష్ సి) రాజకీయ శాస్త్రం డి) హిందీ

7. మంగళవారం ఏ సబ్జెక్ట్ ఉంటుంది?

ఎ) చరిత్ర బి) ఇంగ్లీష్ సి) సంస్కృతం డి) వీటిలో ఏవీ లేవు

8. ఇంగ్లీష్ సబ్జెక్టుకు మూడు రోజుల ముందు ఏ రిఫ్రెషర్ కోర్సు ప్రారంభమవుతుంది?

ఎ) భూగోళశాస్త్రం బి) చరిత్ర సి) రాజకీయ శాస్త్రం డి) సంస్కృతం

దిశలు: ఈ ప్రశ్నలు క్రింది సమాచారంపై ఆధారపడి ఉంటాయి:

A, B, C, D మరియు E అనే ఐదుగురు వ్యక్తులు వార్తాపత్రికను చదువుతున్నారు. మొదట చదివినవాడు దానిని Cకి ఇస్తాడు. చివరిగా చదివినవాడు A, E నుండి తీసుకున్నవాడు మొదటివాడు లేదా చివరివాడు కాదు. B మరియు A మధ్య ఇద్దరు పాఠకులు ఉన్నారు.

9. B వార్తాపత్రికను ఎవరికి పంపారు?

ఎ) ఎ బి) సి సి) డి డి) ఇ ఇ) వీటిలో ఏవీ లేవు

10. వార్తాపత్రికను చివరిగా ఎవరు చదివారు?

ఎ) ఎ　　బి) బి　　సి) సి　　డి) డి　　ఇ) వీటిలో ఏవీ లేవు

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| (బి) | (డి) | (డి) | (ఎ) | (ఎ) | (డి) | (సి) | (సి) | (బి) | (డి) |

# H.సామాజిక శాస్త్రం

**(డైరెక్టర్: TS BC స్టడీసర్కిల్- ఆదిలాబాద్)**

## బాల కార్మికులు

భారత ఫ్యాక్టరీల చట్టం- 1948 ప్రకారం: ధనార్జనకై పని చేసే 14 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలను కార్మికులుగా ఉపయోగిస్తే వారిని బాల కార్మికులు అంటారు.అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రథమ సమావేశం (1919) లో 14 సంవత్సరాల లోపు బాలబాలికలను పనిలో నియమించరాదని తీర్మానించారు. తెలంగాణ ప్రాంతంలో బాల కార్మిక వ్యవస్థ అనేది వెట్టిచాకిరి, కట్టుబానిసత్వం, లైంగిక బానిసత్వం రూపాలలో కనబడుతుంది. * భారతదేశంలోని మొత్తం బాల కార్మికులల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వాటా 14.7%తెలంగాణ రాష్ట్రంలో బాల కార్మికులు ఎక్కువగా ఉన్న సంస్థలు

1. పరిశ్రమలు :

* తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమలు అధికంగా గల హైదరాబాద్ ప్రాంతం, దాని చుట్టు ప్రక్కల ప్రాంతాల్లోని ఫ్యాక్టరీలలో బాల కార్మికులు ఎక్కువగా ఉన్నారు.

బాల కార్మికులు ఎక్కువగా హోటల్స్ , గృహ నిర్మాణం , బస్టాండ్, రైల్వే స్టేషన్లలో బిక్షాటన చేస్తూజీవనం గడుపుతున్నారు.

* బాల కార్మికులు బాల నేరస్థులుగా, దొంగలుగా అనేక నేరాలకు, ఘోరాలకు పాల్పడుతున్నారు.

* తెలంగాణలో బాల కార్మిక వ్యవస్థకు రాజధానిగా హైదరాబాద్ మారిపోతున్నది.

2. గృహ సంబంధ పనులు:

ఐటీ కారిడార్, ఇండస్ట్రీయల్ కారిడార్గా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ వంటి పట్టణాలలో మరియు నగరాలల్లో , ధనవంతులు, పల్లెల్లోంచి పిల్లలను కొంత డబ్బు ఇచ్చి ఇళ్లల్లో పనులు చేయించుకోవడానికి తెచ్చుకుంటున్నారు.

* తెలంగాణలో ఇప్పటికే గ్రామాల్లో నెలకొన్న పేదరికం ముఖ్యంగా బాలికలు బడికి పోతూ ఇంట్లో కూడా పని చేయవలసిన పరిస్థితి ఏర్పడటం వల్ల బాల కార్మికులుగా మారుతున్నారు.

3. వ్యవసాయ సంబంధిత కార్యకలాపాలు:

* అనాదిగా తెలంగాణ ప్రాంతంలో నెలకొన్న వెనుకబాటుతనం కారణంగా దళితులు , గిరిజనులు, వెనుకబడిన తరగతులకు చెందిన వారిలో , మారుమూల పల్లె ప్రాంతాలల్లో ఎక్కువగా వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగాలలో బాల కార్మికులుగా ఉన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రొద్దున్నే పొలం పనులు , వ్యవసాయం, పశువుల్ని మేపడం, వ్యవసాయ కూలి వంటి పనులకు పిల్లల్ని ఉపయోగిస్తున్నారు.

* యూనిసెఫ్ సంస్థ నివేదిక ప్రకారం తెలంగాణ ప్రాంతంలో 14 సం||ల లోపు పిల్లల్లో 2 లక్షలకు పైగా బాల కార్మికులు ఉండగా వారిలో ఎక్కువ మంది బాలికలే.

* ఈ 2 లక్షల మంది పిల్లల్లో 60% మంది మధ్యలో బడి మానేసినవారే. బాల కార్మికులలో 50% మంది 11 సంవత్సరాల లోపు వయస్సు గల వారే.

4. పడుపు వృత్తి:

* మావన అక్రమ రవాణాలో తెలంగాణ స్థానం-6.

* 16 మంది బాల హైదారాబాద్ లో గత 5-10 సంవత్సరాల మధ్య కాలంలో ఇలాంటి కేసులు ఎక్కువగా నమోదయ్యాయి. హైదరాబాద్ లో ఈ మధ్య మహిత అనే ఎన్జీఓ సంస్థ జరిపిన దాడిలో కార్మికులు దొరకగా , అందులో 90 మంది లైంగిక కార్యకలాపాల్లో దొరికారు.

* చాలా మంది యువతులు విద్య , ఉద్యోగం, సంపాదన లేక పట్టణాలకు వచ్చి వేశ్యవృత్తి చేపడుతున్నట్లు అనేక అధ్యయనాల్లో వెల్లడైంది.

బాల కార్మిక వ్యవస్థ- సామాజిక రంగం :

* భారతీయ సమాజంలో వ్యవసాయ రంగంలో పిల్లలను శ్రామిక శక్తిలో భాగంగా పరిగణిస్తారు. * గ్రామీణ చేతివృత్తుల్లో ప్రావీణ్యతను పెంచటానికిగాను చిన్న తనం నుంచి పిల్లలను శ్రామికులుగా మార్చి శిక్షణను ఇస్తుంటారు.

బాల కార్మిక వ్యవస్థకు కారణాలు :

1. పేదరికం

2. నిరక్షరాస్యత, నిరుద్యోగం

3. కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం

4. కుటుంబానికి ఆసరాగా నిలవడం కోసం

5 పాఠశాలలు, ఉపాధ్యాయుల కొరత

6. పాఠశాలలు నివాస ప్రాంతాలకు దూరంగా ఉండడం.

7. కుల వ్యవస్థ బలంగా ఉండడం వల్ల కొన్ని కులాలకు సంబంధించిన పిల్లలు చిన్న తనం నుండే ఆయా వృత్తులను స్వీకరించడం.

9. పేదరికం వల్ల పిల్లలను భారంగా భావించడం

10. పరిశ్రమలలో ఉత్పత్తి వ్యయాలు తగ్గించడానికి గాను అసంఘటిత రంగంలో ఉన్న బాల కార్మికులను శ్రమ దోపిడికి గురి చేస్తున్నారు.

11. గ్రామీణ ప్రాంతాలలో పెరుగుతున్న వ్యవసాయ యాంత్రీకీకరణ , ప్రత్యామ్నాయ ఉద్యోగ అవకాశాలు లేనందువల్ల , పట్టణాలకు వలసలు పెరగడం

12. సాంఘిక సంక్షేమ, భద్రత పథకాలు లక్షిత వర్గాలకు పూర్తి స్థాయిలో అందకపోవడం.

1. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం కృషి చేస్తున్న అంతర్జాతీయ సంస్థ?

ఎ) ప్రపంచ బ్యాంక్ బి) అంతర్జాతీయ కార్మిక సంస్థ సి) ప్రపంచ ఆరోగ్య సంస్థ డి) భద్రతా మండలి

2. అంతర్జాతీయ బాలల సంవత్సరం?

ఎ) 1979 బి) 1979 సి) 1980 డి) 1981

3. బాల కార్మిక వ్యవస్థకు కారణం?

ఎ) పేదరికం బి) నిరుద్యోగం సి)కుల వ్యవస్థ డి) పైవన్నీ

4. 1983 లో అంతర్జాతీయ కార్మిక సమావేశం బాల కార్మికుల వృత్తులను ఎన్ని రకాలుగా వర్గీకరించింది?

ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

5. ప్రపంచ బాల కార్మికుల్లో భారత్ స్థానం?

ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

6. బాల కార్మిక నిషేద చట్టాన్ని రూపొందించిన సంవత్సరం?

ఎ) 1985 బి) 1986 సి) 1987 డి) 1988

7. 2011 జనాభా లెక్కల ప్రకారం బాల కార్మికులు ఎక్కువగా గల కేంద్ర పాలిత ప్రాంతం?

ఎ) ఛండీఘర్. బి) పాండిచ్చేరి. సి) ఢిల్లీ డి) డామన్ మరియు డయ్యూ

8. 2011 జనాభా లెక్కల ప్రకారం బాల కార్మికులు అతి తక్కువ గల రాష్ట్రం?

ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి)సిక్కిం సి) మహారాష్ట్ర డి) మిజోరాం

9. అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక ప్రకారం భారతదేశంలో ఏ రంగంలో బాల కార్మికులు ఎక్కువగా ఉన్నారు?

ఎ) వ్యవసాయం బి) వస్తు ఉత్పత్తి రంగం సి) సేవా రంగం డి) గనుల రంగం

10. సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన ఎప్పుడు వెలువడింది?

ఎ) 1948 బి) 1949 సి) 1950 డి) 1951

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| (బి) | (బి) | (డి) | (ఎ) | (ఎ) | (బి) | (సి) | (బి) | (బి) | (ఎ) |

# 3.తెలంగాణ జనరల్ స్టడీస్

## A. తెలంగాణ ఆర్థికవ్యవస్థ

**(డైరెక్టర్: TS BC స్టడీసర్కిల్- కరీంనగర్**

### తెలంగాణ ఆర్థిక వనరుల తరలింపు

**తెలంగాణ ఆదాయం చారిత్రక నేపథ్యం:**

* నిజాం రాజుల కాలంలో తెలంగాణలో తలసరి భూమిశిస్తు ఆదాయం 3.42 రూపాయలుకాగా , ఆంధ్రాలో 1.82 రూపాయలుగా ఉంది.

* 1888 నాటికి నిజాం ఆధీనంలోని తెలంగాణలో ఆదాయం బ్రిటిష్ అధీనంలోని ఆంధ్ర కంటే 88% ఎక్కువగా ఉంది.

హైదరాబాద్ రాష్ట్ర ఆర్థిక స్థితి:

* ఉమ్మడి హైదరాబాద్ రాష్ట్రంలో వార్షిక ఆదాయం రూ.20.86 కోట్లు, జనాభా 1.63 కోట్లు.

* తలసరి వార్షిక ఆదాయం రూ. 12.08 లుగా ఉంది.

రాష్ట్రాల పునర్విభజన కమీషన్ (SRC):

* ఒరిస్సా గవర్నర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న సయ్యద్ ఫజల్ అలీ ఛైర్మన్ కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్లో సభ్యునిగా ఉన్న హృదయనాథ్ కుంజ్రా, ఈజిప్టులో భారత రాయబారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కవలం మాధవ ఫణిక్కర్లతో రాష్ట్రాల పునర్విభజన కమీషన్ను 1953 డిసెంబర్ 29న ఏర్పాటు కాబడింది.

* రాష్ట్రాల పునర్విభజన కమీషన్ (SRC) నివేదిక (1955) ప్రకారం.

* హైదరాబాద్ రాష్ట్రంలోని తెలంగాణ జిల్లాల వార్షిక ఆదాయం రూ. 17 కోట్లు.

* జనాభా 1.13 కోట్లు.

* తలసరి వార్షిక ఆదాయం రూ.15.04 కోట్లు. * ఆంధ్రరాష్ట్ర వార్షిక ఆదాయం రూ.22 కోట్లు.

* జనాభా 2.05 కోట్లు.

* తలసరి వార్షిక ఆదాయం రూ.10.53.

* రాష్ట్రాల పునర్విభజన కమీషన్ తెలంగాణ స్వతంత్రంగా ఉంచాలని సిఫారసు చేసింది.

**1. తెలంగాణ మిగులును కుమార్ లలిత్ కమిటీ ఎలా నిర్వచించింది?**

ఎ) ఆంధ్ర ప్రాంతంలో ఖర్చు చేసిన ఆదాయం

బి) తెలంగాణలో ఖర్చు పెట్టకుండా ఆంధ్రలో ఖర్చు చేసిన ఆదాయం

సి) ఆంధ్రప్రాంత ఆదాయం కంటే అదనంగా ఆంధ్రలో చేసిన వ్యయం

డి) తెలంగాణ నిధులను ఆంధ్రలో పెట్టుబడిగా పెట్టడం.

**2. జస్టిస్ వాంఛూ కమిటీ సూచనలకు సంబంధించి సరియైనది?**

ఎ) రాష్ట్ర ఉద్యోగాలలో ఆ రాష్ట్రానికి ప్రాధాన్యత లభించేటట్లు చట్టం చేసే అధికారం పార్లమెంట్కు ఉంది.

బి) కాని ఒక రాష్ట్రంలో ఒక ప్రాంతం వారికి ప్రాధాన్యత లభించేటట్లు చట్టం చేసే అధికారం పార్లమెంట్కు లేదు.

సి) రాజ్యాంగ సవరణకు అవకాశం లేదని ముల్కీ నిబంధనలు కొనసాగించడానికి వీలు లేదని తెలిపింది.

డి) పైవన్నీ సరియైనవి

**3. వశిష్ఠ భార్గవ కమిటీ సూచనలకు సంబంధించి సరియైనది?**

ఎ) రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర కేటాయింపుల్లో 40% తగ్గకుండా తెలంగాణకు కేటాయించాలి.

బి) కేంద్ర కేటాయింపులు, కేంద్ర ప్రభుత్వ పథకాల్లో 40%కు కనీసం తగ్గకుండా తెలంగాణకు కేటాయించాలి.

సి) పెద్దమనుషుల ఒప్పందం ఖచ్చితంగా పాటించాలి.

డి) పైవన్నీ సరియైనవి

**4. 1956-57 నుంచి 1967-68 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాబడుల్లో 41.7% గా ఉన్న తెలంగాణలో వ్యయం?**

ఎ) 42.1% బి) 39.2% సి) 36.8% డి) 34.6%

**5. కుమార్ లలిత్ కమిటీ ప్రకారం తెలంగాణలో మిగులు నిధులు (రూ. కోట్లలో) ?**

ఎ)రూ.34.9 కోట్లు బి) రూ.27.6 కోట్లు సి) రూ.30.2 కోట్లు డి) రూ.38.6 కోట్లు

**6. భార్గవ కమిటీ తెలంగాణ మిగులు నిధులు ఎన్ని కోట్లుగా నిర్ధారించింది?**

ఎ) రూ.34.9 కోట్లు బి) రూ.25.2 కోట్లు. సి) రూ.20.24 కోట్లు డి) రూ.28.34 కోట్లు

**7. భార్గవ కమిటీ తెలంగాణ మిగులు, వనరుల కేటాయింపులు, వ్యయాలు, రాబడులు నిర్ధారణకు పరిగణనలోకి తీసుకున్న అంశాలు?**

i. పెద్దమనుషుల ఒప్పందం – 1956

ii.తెలంగాణ ప్రాంతీయ కమిటీ (TRC)

iii. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గణాంకాలు

iv. అఖిలపక్ష ఒప్పందం (1969 జనవరి 19)

సరియైన సమాధానాన్ని గుర్తించండి.

ఎ) 1, 2 మాత్రమే సరియైనవి.

బి) 2, 3 మాత్రమే సరియైనవి.

సి) 1,2,3 మాత్రమే సరియైనవి. 50

డి) 1,2,3 మరియు 4 సరియైనవి.

**8. తెలంగాణ మలిదశ ఉద్యమ ఫలితంగా ఆనాటి ప్రభుత్వం 2007లో ఏ 4 సం॥లకు సంబంధించి ఆదాయ వ్యయ సమాచారాన్ని ప్రాంతాల వారీగా విడుదల చేసింది?**

ఎ) 2006-07 నుండి 2011-12 బి) 2003-04 నుండి 2006-07

సి) 2001-02 నుండి 2004-05 డి) 2000-01 నుండి 2003-04

**9. 1961లో తెలంగాణ జనాభా?**

ఎ)1.46 కోట్లు బి) 1.98 కోట్లు సి) 1.21 కోట్లు డి) 1.56 కోట్లు

**10. జస్టిస్ వాంఛూ కమిటీ ఎప్పుడు నియమించబడింది?**

ఎ) 1969 డిసెంబర్ బి) 1970 ఏప్రిల్ సి) 1969 ఏప్రిల్ డి) 1969 జనవరి

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| (సి) | (డి) | (డి) | (సి) | (ఎ) | (డి) | (డి) | (బి) | (ఎ) | (సి) |

# B. తెలంగాణ భౌగోళికశాస్త్రం

(డైరెక్టర్: TS BC స్టడీసర్కిల్ – జోగులాంబ గద్వాల్ )

## తెలంగాణ – నీటి పారుదల

**Introduction:-** తెలంగాణ ప్రధానంగా వ్యవసాయ రాష్ట్రం. రాష్ట్ర జనాభాలో సింహభాగం ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తూ వ్యవసాయం దాని అనుబంధ రంగాల మీద ఆధారపడి జీవనోపాధి సాగిస్తున్నారు. కనుక ప్రధానంగా వ్యవసాయక రాష్ట్రమైన తెలంగాణలో నీటి పారుదల ప్రాముఖ్యత ఎంతో ఉంది. రాష్ట్రంలో ప్రవహించే గోదావరి , కృష్ణ,మంజీర నదులతోపాటుగా వర్షాలు సకాలంలో కురిస్తేనే పంట దిగుబడులు ఎక్కువగా ఉంటాయి. కానీ రాష్ట్రంలో చాలా ప్రదేశాల్లో కరువు, అనావృష్టిలతో వ్యవసాయోత్పత్తి కుంటుపడుతోంది.

**1. క్రింది వాటిని సరైనది కానిది గుర్తించుము?**

ఎ) కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టుకు మరోపేరు మహాత్మాగాంధి ఎత్తిపోతుల పథకం

బి) పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు మరోపేరు కురుమూర్తి ఎత్తిపోతల పథకం

సి) శ్రీపాదసాగర్ ప్రాజెక్టుకు మరోపేరు చొక్కారావ్ ఎత్తిపోతుల పథకం

డి) డిండి ఎత్తిపోతుల పథకానికి మరో పేరు విద్యాసాగర్ ఎత్తిపోతల పథకం .

**2. ముకమామిడి ప్రాజెక్టును ఏ నది పై నిర్మిస్తున్నారు ?**

ఎ) భద్రాద్రి – కొత్తగూడెం జిల్లా ముకమామిడి వాగు పై బి) భద్రాద్రి – కొత్తగూడెం జిల్లా జోళ్ళ వాగు పై

సి) భద్రాద్రి – కొత్తగూడెం జిల్లా తాలిపేరు వాగు పై డి) పై వాటిలో ఏదీ కాదు.

**3. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఆసియాలోనే అతిపెద్ద బావిని ఎక్కడ తవ్వుతున్నారు?**

ఎ) సుందిళ్ల, పెద్దపల్లి బి) కాటారం గుట్టలు, జయశంకర్ భూపాలపల్లి

సి) అన్నారం, జయశంకర్ భూపాలపల్లి డి) తిప్పాపురం గుట్టలు - రాజన్న సిరిసిల్ల

**4. తాలిపేరు ప్రాజెక్టును ఎక్కడ నిర్మిస్తున్నారు ?**

ఎ) పెద్దమడిసిలేరు బి) ముక్కామామిడి సి) పైరా వద్ద డి) నాగిరెడ్డి పేట

**5. చెలిమెలవాగు ( ఎన్టీఆర్ సాగర్ ) ప్రాజెక్టులు ప్రస్తుతం ఉన్న జిల్లా ఏది ?**

ఎ) మంచిర్యాల బి) ఆదిలాబాద్ సి) జగిత్యాల డి)కుమురం భీం ఆసిఫాబాద్

**6. వట్టివాగు ప్రాజెక్టు ప్రస్తుతం ఉన్న జిల్లా ఏది?**

ఎ) మంచిర్యాల బి) కుమురం భీం ఆసిఫాబాద్ సి) జగిత్యాల డి) ఆదిలాబాద్

**7. కాళేశ్వరం (మేడిగడ్డ) ఎత్తిపోతల పథకం ఏ జిల్లాలో ప్రారంభించారు?**

ఎ) కొమరంభీం అసిఫాబాద్ బి) మంచిర్యాల సి) జయశంకర్ భూపాలపల్లి డి) పెద్దపల్లి

**8. ఆదిలాబాద్ జిల్లాలోని దండేపల్లి మండలంలో ఏ పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు?**

ఎ) గూడెం ఎత్తిపోతల పథకం బి) కొమరంభీం ప్రాజెక్టు సి) శ్రీపాదసాగర్ (ఎల్లంపల్లి) డి) ఏదీ కాదు

**9. తెలంగాణ వాటర్ గ్రిడ్ లక్ష్యం ఏది?**

ఎ) గ్రామీణ, నగర ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి 120 లీటర్లు శుభ్రమైన తాగునీటిని అందించడం.

బి) గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి 100 లీటర్లు నగర ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ 150 లీటర్లు నీటిని అందించడం.

సి) మున్సిపాలిటీల్లో ప్రతి ఒక్కరికీ 135 లీటర్లు శుభ్రమైన నీటిని అందించడం.

డి) 2 మరియు 3

**10. ఘనపూర్ ఆనకట్ట దిగువన మంజీరా నదిపై ఈ కింది ఏ భారీ నీటిపారుదల ప్రాజెక్టు ఉంది?**

ఎ) నిజాంసాగర్ ప్రాజెక్టు బి) శ్రీరాంసాగర్ ప్రాజెక్టు సి) నాగార్జునసాగర్ ప్రాజెక్టు డి) కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| (సి) | (ఎ) | (డి) | (ఎ) | (డి) | (బి) | (సి) | (ఎ) | (డి) | (డి) |

**"ఓర్పు లేని మనిషి... నూనె లేని దీపంలాంటి వాడు"**

# C. తెలంగాణ స్వాతంత్ర్య ఉద్యమం

**(డైరెక్టర్: TS BC స్టడీసర్కిల్ - మహబూబ్ నగర్)**

## (ప్రజా ఉద్యమాలు-నిరసనలు )

12 ఫిబ్రవరి 2011 నాడు తెలంగాణ రాజకీయ జేఏసి సహాయ నిరాకరణ ఉద్యమంలో బాగంగా షెడ్యూల్ను ప్రకటించిది.షెడ్యూల్ క్రింది విధంగా ఉంది. 13,ఫిబ్రవరి 2011-గ్రామ గ్రామాన చాటింపులు ,దీక్షా కంకణం 14 ,ఫిబ్రవరి 2011-నియోజక వర్గ కేంద్రాల్లో ర్యాలీలు 15 ,ఫిబ్రవరి 2011-జైల్ భరో కార్యక్రమం 16 ,ఫిబ్రవరి 2011-తెలంగాణ పై నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ ,టిడిపి ఎం.పి,ఎంఎల్ఎల ఇళ్ళ ముందు ధర్నాలు 17,ఫిబ్రవరి 2011-సహాయనిరాకరణ కార్యక్రమం మొదలు దీనిలో భాగంగా ఉద్యోగులకు సంఘీభావ ర్యాలీలు 18,ఫిబ్రవరి 2011-కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ముందు పికెటింగ్ 19,ఫిబ్రవరి 2011-రాస్తారోకోలు ,నేషనల్ హైవే 9దిగ్బంధామ్ పట్టణాల్లో "వాక్ ఫర్ తెలంగాణ-గ్రామాల్లో ప్రభాత భేరి".

**1. 2010 ఫిబ్రవరి 03న ప్రారంభమయిన వంట-వార్పు కార్యక్రమంలో భాగం కానిది క్రింది వానిలో ఏది?**

ఎ) సహ పంక్తి బోజనాలు చేయడం బి) రోడ్ల దిగ్బందం
సి) ఆట పాటలతో ధూం ధాం లు డి) పైవన్నీ సరైనవే

**2. కేంద్ర ప్రభుత్వం సంప్రదింపులు,ఏకబిప్రాయ సేకరణ కోసం ఏర్పాటు చేసిన కమిషన్ ఏది?**

ఎ) శ్రీకృష్ణ కమిషన్ బి) ప్రణబ్ ముఖర్జీ కమిషన్ సి) రోశయ్య కమిటీ డి) వశిష్ట భార్గవ కమిటీ

**3. 2011 జూన్ 19న తెలంగాణలో "పట్నం రోడ్లపై పోయి పెడతాం"అనే కార్యక్రమానికి పిలుపు నిచ్చింది ?**

ఎ) టీఆర్ఎస్ బి) రాజకీయ జేఏసి సి) బిజెపి డి) కాంగ్రెస్

**4. తెలంగాణ రాజకీయ జేఏసి ఎప్పుడు "పల్లె పల్లె పట్టాలపైకి "అనే కార్యక్రమానికి పిలుపునిచ్చింది?**

ఎ) 2011 మార్చి 10 బి) 2011 నవంబర్ 25 సి) 2011 మార్చి 11 డి) 2011 జూలై 11

**5. తెలంగాణ రాజకీయ జేఏసి సడక్ బంద్ అనే కార్యక్రమానికి ఎప్పుడు పిలుపు నిచ్చింది?**

ఎ) 2011 మార్చి 11 బి) 2013 మార్చి 21 సి) 2012 జూలై 21 డి) 2013 జనవరి 16

**6. రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు సడక్ బంద్ కార్యక్రమాన్ని శంషాబాద్ నుంచి మహబూబ్ నగర్ జిల్లా సరిహద్దు ఆలంపూర్ వరకు ఎన్ని కిలోమీటర్లు మేర నిర్వహించారు?**

ఎ) 100 కి.మీ బి) 150 కి.మీ సి) 175 కి.మీ డి) 200 కి.మీ

7. 9వ నంబర్ జాతీయ రహదారి పై హైదారాబాద్ – కోదాడ మధ్య మానవహారం కార్యక్రమాన్ని ఎప్పుడు నిర్వహించారు?

ఎ) 2010 ఫిబ్రవరి 5 బి) 2011 మార్చి 20 సి) 2010 ఫిబ్రవరి 4 డి) 2010 మే 30

8. తెలంగాణ జేఏసి పిలుపు మేరకు 2010,ఫిబ్రవరి 4న ఆరు జిల్లాల్లో ఎన్ని కిలోమీటర్లు మేర మానవ హారం ఏర్పరచి చరిత్ర సృష్టించారు?

ఎ) 300 కి.మీ బి) 400 కి.మీ సి) 500 కి.మీ డి) 600 కి.మీ

9. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ధూం ధాం సెప్టెంబర్ 30,2002న మొట్టమొదటి సారిగా ఎక్కడ ప్రారంభించారు?

ఎ) కరీంనగర్ బి) కామారెడ్డి సి) సంగారెడ్డి డి) వరంగల్

10. తెలంగాణ ధూం ధాం మొదలై 10సం"లు అయిన సంధర్భంగా డిసెంబర్ 22,2012 నాడు ధూం ధాం శతాబ్ధి ఉత్సవాలు ఎక్కడ జరిగినవి?

ఎ) హైదారాబాద్ బి)ఖమ్మం సి) మహబూబ్ నగర్ డి) భువనగిరి

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| (డి) | (ఎ) | (బి) | (సి) | (బి) | (డి) | (ఎ) | (సి) | (బి) | (ఎ) |

# D.తెలంగాణ చరిత్ర, సంస్కృతి, కళలు

(డైరెక్టర్: TS BC స్టడీసర్కిల్ - నిజామాబాదు)

## (ఇక్ష్వాకులు)

శాతవాహనుల అనంతరం నాగార్జునకొండ కేంద్రంగా ఇక్ష్వాకులు అధికారంలోకి వచ్చారు. సా.శ. **220** నుండి **295** వరకు దాదాపు **75** సంవత్సరాలు పాలించారు. పురాణములలో ఏడుగురు ఇక్ష్వాకులు ప్రస్తావించబడినప్పటికీ శాసనాలు మాత్రం నలుగురి గురించి మాత్రమే ప్రస్తావించాయి. వీరి చరిత్రను తెలియజేసే ఆధారాలు నాగార్జునకొండ , అమరావతి, జగ్గయ్యపేట, రాంరెడ్డి పల్లి వద్ద లభ్యమైన శాసనాలను బట్టి తెలుస్తున్నది. కేవలం **75** సంవత్సరాలు మాత్రమే పాలించినప్పటికీ ఆంధ్రదేశంలో సాంస్కృతికి వికాసానికి ఇక్ష్వాకులు గొప్ప పునాదిని వేసారు. వీరి కాలంనాటి సాంస్కృతికి వికాసాన్ని తెలుసుకొనేముందు వీరి యుగ ప్రాముఖ్యతను విశిష్టతను గుర్తించవలసి ఉంటుంది.

శాతవాహనుల అనంతరము దక్షిణ తెలంగాణ మరియు కోస్తాంధ్రలోని కొన్ని ప్రాంతాలను పాలించిన అతి ముఖ్యమైన వంశం ఇక్ష్వాకులు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు , కృష్ణా, ప్రకాశం,కర్నూలు మరియు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాలు వీరి రాజ్యంలో అంతర్భాగాలుగా ఉండేవి. సింహం వీరి రాజ చిహ్నం.

**1. ఇక్ష్వాకులు శాతవాహనులకు సామంతులు అని తెలియజేయు శాసనం ఏది?**

ఎ) రెంటాల శాసనం బి) జగ్గయ్యపేట శాసనం సి) అల్లూరి శాసనం డి) దాచేపల్లి శాసనం

**2. ఇక్ష్వాకు అనే పదానికి అర్థం?**

ఎ) కాకర బి) చెరకు సి) సింహం డి) పులి

**3. ఇక్ష్వాకుల వంశస్థాపకుడు ఎవరు?**

ఎ) శ్రీ వీరపురుషదత్తుడు బి) ఎహువుల శాంతమూలుడు సి) రుద్రపురుషదత్తుడు డి) శ్రీ శాంతమూలుడు|

**4. క్రింది వాఖ్యాలలో సరైన వాఖ్యాన్ని గుర్తించండి.**

ఎ)విష్ణుపురాణం ప్రకారం ఇక్ష్వాకులు దక్షిణ భారతదేశానికి చెందినవారు

బి) ఇక్ష్వాకులు చెంచుజాతికి చెందినవారని డా॥ ఆర్.జి.భండార్కర్ పేర్కొన్నారు.

సి) ఇక్ష్వాకులు క్షత్రియులని పేర్కొన్నది పి.సుబ్రహ్మణ్య

డి) ఇక్ష్వాకుల శాసనాలు ప్రాకృతభాషలో, బ్రాహ్మి లిపిలో రాయబడినాయి

**5. ద్రావిడ భాషలకు, తెలుగు భాషకు మధ్యగల సంబంధమును తులనాత్మక అధ్యయనం చేసిన పోర్చుగీసు మత ప్రచారకుడు ఎవరు?**

ఎ) హెగెల్ బి) స్టెన్ కోకో సి) బిషప్ కాల్డ్వెల్ డి)రాప్సన్

**6. క్రిందివాటిలో వాశిష్టీపుత్ర శ్రీశాంతమూలుడి శాసనం కానిది ఏది?**

ఎ) ఉప్పుగుండూరు శాసనం బి) రెంటాల శాసనం సి) కేశనపల్లి శాసనం డి) దాచేపల్లి శాసనం

**7. క్రిందివానిలో శ్రీశాంతమూలుడి బిరుదులనుగుర్తించండి?**

i. దక్షిణపథపతి ii. గోశత సహస్ర iii. శతసహస్రహలక

ఎ) i మాత్రమే బి) ii, iii మాత్రమే సి) i, ii, iii డి) iii మాత్రమే

**8. నాగార్జునకొండ వద్ద బుద్ధుడి ధాతువును నిక్షిప్తం చేసిన మహాచైత్యాన్ని నిర్మించినది ఎవరు?**

ఎ) కొడబలిశ్రీ బి) శాంతశ్రీ సి) ఉపాసికబోధిశ్రీ డి) స్కంధశ్రీ

**9. మేనత్త కుమార్తెలను వివాహమాడే సాంప్రదాయం ఎవరికాలం నుండి ప్రారంభమైనది?**

ఎ) శ్రీశాంతమూలుడు బి) శ్రీ వీరపురుషదత్తుడు సి) ఎహువల శాంతమూలుడు డి) రుద్రపురుషదత్తుడు

**10. బౌద్ధమత ప్రచారానికి విశేషకృషి చేసిన ఉపాసిక బోధిశ్రీ ఎవరి కాలానికి చెందిన మహిళ?**

ఎ) శ్రీశాంతమూలుడు  బి) శ్రీవీరపురుషదత్తుడు  సి) ఎహువల శాంతమూలుడు  డి) రుద్రపురుషదత్తుడు

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| (సి) | (బి) | (డి) | (డి) | (సి) | (ఎ) | (సి) | (బి) | (బి) | (బి) |

# E.తెలంగాణ ప్రభుత్వ విధానాలు మరియు పథకాలు

**(డైరెక్టర్: TS BC స్టడీసర్కిల్- నల్గొండ)**

1. **మొక్కల పెంపకంలో తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది అని ఎక్కడ ప్రకటించారు?**
   ఎ) రాజ్యసభలో  బి) పార్లమెంటులో  సి) శాసన సభలో  డి) మంత్రిమండలిలో

2. **2015–16 నుండి 2020–21 సెప్టెంబర్ వరకు తెలంగాణ ప్రభుత్వం ఎన్ని కోట్లు మొక్కలు నాటబడ్డాయి?**
   ఎ) 166.52 కోట్లు  బి) 156.56 కోట్లు  (సి) 176.52 కో  డి) 196.2 కోట్లు

3. **పట్టణ వాసులకు స్వచ్ఛమైన గాలి మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించడాని ఎన్ని జిల్లాలలో ఎన్ని ఫారెస్ట్ బ్లాక్‌లను అభివృద్ధి చేస్తుంది?**
   ఎ) 10 జిల్లాలలో 200 ఫారెస్ట్‌బ్లాక్‌లు  బి) 7 జిల్లాలలో 188 ఫారెస్ట్‌బ్లాక్‌లు
   సి) 8 జిల్లాలలో 150 ఫారెస్ట్‌బ్లాక్‌లు  డి) 5 జిల్లాలలో 100 ఫారెస్ట్‌బ్లాక్‌లు

4. **ఐక్యరాజ్య సమితి ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజెషన్ (FAO) మరియు ఆర్బోర్ డే ఫౌండేషన్ 2020 చెల్లనగరంగా గుర్తింపు పొందిన ఏకైక భారతీయ నగరం పేరు?**
   ఎ) ముంబాయి  బి) హైదరాబాద్  సి) బెంగూలూరు  డి) పూణె

5. **టి.ఎస్.ఐపాస్ విధాన అంశాలకు సంబంధించి కింది వాటిని పరిగణించండి?**
   1. వేర్వేరు శాఖలకు వేర్వేరు ధరఖాస్తులు
   2. అనుమతుల హక్కుతో వ్యవస్థాపకులకు సాధికారిమెవ్వడం.
   3. రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో ధరఖాస్తుల పూర్వ పరిశీలన
   4. ప్రాజెక్టుల ఆమోదం గరిష్ఠ కాలపరిమితి 3 నెలలు.

   ఎ) 3 & 4 మాత్రమే  బి) 1 & 2 మాత్రమే  సి) 2 & 3 మాత్రమే  డి) 1 & 4 మాత్రమే

**6. పంట రుణమాఫీ పథకం కింద తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రుణ పరిమితి ఎంత?**

ఎ) ఒక లక్ష బి) రెండు లక్షలు సి) ఒకటిన్నర లక్షలు డి) రెండు న్నర లక్షలు

**7. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలి ప్రవేశ పెట్టబడిన "మిషన్ స్మార్ట్ డ్రైవ్" అనే పథకం ఏవరి కోసం ఉద్దేశించబడింది?**

ఎ) తప్పిపోయిన పిల్లలను ఇంటికి చేర్చడం కోసం బి) మధ్యం తాగిన వారిని ఇంటికి చేర్చడం కోసం

సి) వృద్ధులకు ఇంటికి చేర్చడం కోసం డి) ఐ.టి మహిళలను క్షేమంగా ఇంటికి చేర్చడం కోసం

**8. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం పథకమైనటువంటి సూక్ష్మ ఆహార తయారీ పరిశ్రమల పథకాన్ని అమలు చేస్తున్న పథకం?**

ఎ) టి.ఎస్.ఐపాస్ బి) రైతుబంధు

సి) హరితహారం (డి) మైక్రో పుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ ఫార్మలైజేషన్

**9. కేంద్ర రాష్ట్ర ప్రబుత్వంతో 2014-15 నుండి 2020-21 వరకు ఐదేళ్ల వ్యవదిలో మైక్రో పుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ ఫార్మలైజేషన్ కు ఎంత వరకు అమలు చేయనున్నారు?**

ఎ) 50,000 కోట్లు బి) 20,000 కోట్లు సి) 40,000 కోట్లు డి) 10,000 కోట్లు

**10. రైతుల ఉత్పత్తులను సుతువుగా మార్కెటింగ్ చేయడానికి మెరుగైన ధరల ఆవిష్కరణ మరియు సదుపాయాలను కల్పించడంలో ఈ పథకం సహాయ పడుతుంది?**

ఎ) పుడ్ ప్రాసెసింగ్ బి) ఆయిల్ ఫామ్ సాగు

సి) టేడింగ్ డి) e-NAM (నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్)

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| (బి) | (సి) | (బి) | (బి) | (సి) | (ఎ) | (బి) | (డి) | (డి) | (డి) |

**"జీవితం ఒక ఆట – ఆడి గెలువు; జీవితం ఒక ప్రయాణం – కొనసాగించు;**

**జీవితం ఒక యుద్ధం – పోరాడి గెలువు ; జీవితం ఒక బహుమానం – స్వీకరించు ;**

**జీవితం ఒక రహస్యం – పరిశోధించు ; జీవితం ఒక నాటకం–నీ పాత్రను ప్రదర్శించు ;**

**జీవితం ఒక చాలెంజ్ – ధైర్యంగా ఎదుర్కో"**

# 4. TSPSC గ్రూప్ -1 మెయిన్స్ మరియు సివిల్ సర్వీస్ మెయిన్స్ పరీక్షల కోసం వ్యాసాలు.

( TS BC స్టడీ సర్కిల్- హైదరాబాద్)

## 1. G-20 శిఖరాగ్ర సమావేశాలు

ఇండోనేషియాలోని బాలిలో నవబంర్ 15, 16 తేదీల్లో 17వ జీ-20 సమావేశాలు ని ర్వహించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌పై యుద్ధానికి రష్యా తక్షణమే ముగింపు పలకాలని జీ–20 సదస్సు నాయకులు పిలుపునిచ్చారు. ఇది యుద్ధాలు చేసుకునే శకం కాదని నినదించారు.

జీ-20 లోగోలో 'వసుధైవ కుటుంబం'..!

'ఉదార చరితానాం తు వసుధైక కుటుంబకమ్' అనే సూక్తి. ప్రపంచమంతా ఒకే కుటుంబం అనే భారతీయ భావనకు ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి పెద్ద పీట వేశారు. వచ్చే ఏడాది భారత్ లో జరగబోయే జీ-20 సదస్సు కోసం.. వసుధైక కుటుంబం భావనను ప్రతిబింబించేలా ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకున్నారు.

జీ-20 ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన ఒక గ్రూపు. ఇది ప్రపంచ జనాభాలో మూడింట రెండొంతులకు సమానం. ప్రపంచ జీడీపీలో 85 శాతం.. అంతర్జాతీయ వాణిజ్యంలో 75 శాతం.. పరిశోధనల ఖర్చులో 85 శాతం.. ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలు మొత్తం మనకు ఈ జీ-20 వేదికపైనే కనిపిస్తాయి. ఇక్కడ తీసుకొనే నిర్ణయాలకు అంతర్జాతీయంగా చట్టబద్ధత లేకపోయినా.. ప్రపంచం మొత్తాన్ని ప్రభావితం చేస్తాయి.

75 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించుకుంటున్నవేళ.. భారత్ G20 అధ్యక్ష పదవిని చేపట్టనుంది. ప్రస్తుతం ఇండోనేషియా చేతిలో వున్న G-20 గ్రూపింగ్ అధ్యక్ష పదవిని 2022 డిసెంబర్ 1 నుంచి భారత్ స్వీకరించనుంది. 2023 సెప్టెంబర్ 9, 10 తేదీల్లో న్యూఢిల్లీలో దేశాధినేతలు, ప్రభుత్వాధినేతల స్థాయిలో G 20 లీడర్స్ సమ్మిట్ జరగనుంది. ఈ నేపథ్యంలో 2023 G-20 ప్రెసిడెన్సీ లోగో, థీమ్, వెబ్‌సైట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ వీడియో-కాన్ఫరెన్స్ ద్వారా ఆవిష్కరించారు. అనంతరం లోగో ప్రాముఖ్యాన్ని ప్రధాని మోదీ వివరించారు. లోగోలో కమలం, 'వసుధైవ కుటుంబం – ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు' అనే సందేశం ఉంది. ఈ లోగోను తనదైన శైలిలో వివరించారు మోదీ. కమలం ఆశకు ప్రతీక అని,.. కమలంలోని ఏడు రేకులు భూగోళంలోని ఏడు ఖండాలకు ప్రతీకలని తెలిపారు. ఇక, ఏడు సంగీత స్వరాలను సూచిస్తాయని అన్నారు. సామరస్య పూర్వక వాతావరణానికి G-20 ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు మోదీ.

శతాబ్దానికి ఒకసారి ప్రపంచవ్యాప్తంగా విపత్తులు, మహమ్మారులు తలెత్తి భయానక పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీంతో, విశ్వమానవాళిలో నిరాశ, నిస్పృహ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. G20 లోగో లోని కమలం ఆశకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఎన్ని క్లిష్ట పరిస్థితులు ఎదురైనా కమలం వికసిస్తూనే వుంటుంది అని

ప్రధాని తెలిపారు. వసుధైవ కుటుంబ ప్రపంచంలో.. భారతదేశం కరుణకు సంతకమని, కమలం సాంస్కృతిక వారసత్వ విశ్వాసాన్ని చిత్రీకరిస్తుందని అన్నారు. ప్రపంచాన్ని ఏకతాటిపైకి తీసుకురావడంలో భారతదేశం ముందువరసలో వుంటుందని అన్నారు. 'One Earth , One Family , One future' : PM Modi unveils India's G 20 mantra: "ఒకే సూర్యుడు ,ఒకే ప్రపంచం , ఒకే గ్రిడ్ తో భారతదేశం పునరుత్పాదక ఇంధన విప్లవానికి నాయకత్వం వహించిందని.. భారతదేశం ఒక భూమి, ఒక ఆరోగ్యంతో ప్రపంచ ఆరోగ్య కార్యక్రమాన్ని బలోపేతం చేసిందని ప్రధాని మోదీ అన్నారు .. "G-20 లో ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు అనే మా మంత్రం ప్రపంచ సంక్షేమానికి మార్గం సుగమం చేస్తుంది" అని ఆయన తెలిపారు. భారతదేశం జి20 అధ్యక్ష పదవిని చేపట్టనుండడం 130 కోట్ల మంది భారతీయులకు గర్వకారణమని ప్రధాని అన్నారు.

గతేడాది సెప్టెంబర్‌లో, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ G 20 భారతదేశ ప్రతినిధిగా నియమితులయ్యారు. 2022 డిసెంబరు 1 నుంచి భారతదేశం G 20 అధ్యక్ష పదవిని నిర్వహిస్తుందని, 2023లో మొదటిసారిగా G20 నేతల శిఖరాగ్ర సమావేశాన్ని ఏర్పాటు చేస్తుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

నేపథ్యము / తొలి సదస్సు :

1997లో ఆసియాలో ఆర్థిక సంక్షోభం తలెత్తిన తర్వాత ప్రపంచంలో ఆర్థికంగా శక్తిమంతమైన దేశాలన్నీ కలిసి గ్రూపు ఏర్పాటు చేయాలని భావించాయి. దీంతో 1999 బెర్లిన్‌లో తొలిసారి G 20 సదస్సును నిర్వహించారు. వాస్తవానికి G 20 ప్రధాన కార్యాలయం, ప్రాధాన్యప్రదేశం అనేవి ఏవీ లేవు. ఏ దేశంలో సదస్సు నిర్వహిస్తారో ఆ దేశమే ఏర్పాట్లు చూసుకొంటుంది. ఆ దేశమే అధ్యక్షత వహిస్తుంది. ఈ అధ్యక్ష ఎన్నిక కోసం G 20ని ఐదు గ్రూపులుగా విభజించారు. గ్రూపులు వారీగా అధ్యక్ష బాధ్యతలు అందుతాయి. ఆ గ్రూప్‌లో ఓటింగ్ నిర్వహించి ఎంపిక చేస్తారు.

బెర్లిన్ సమావేశానికి ఆయా దేశాల ఆర్థిక మంత్రులు, రిజర్వ్ బ్యాంకు గవర్నర్లు హాజరయ్యారు. అయితే 2008లో ఆర్థికమాంద్యం రావడంతో జీ-20 సదస్సుకు ఆయా దేశాల అధినేతలు హాజరవుతున్నారు. బ్యాంకింగ్ వ్యవస్థలకు చేటు వాటిల్లడం, నిరుద్యోగం పెరగడం, ఆర్థిక పరిస్థితులు అతలాకుతలం అవ్వడం తదితర క్లిష్ట సమయాలు ఏర్పడినప్పుడు ఆయా దేశాల అధినేతలే ప్రత్యామ్నాయ మార్గాలపై నిర్ణయం తీసుకువాల్సి వుంటుంది. ఈ కారణంగా దేశాధినేతలు సదస్సులో పాల్గొంటున్నారు.

వచ్చే ఏడాది భారత్ లో నిర్వహించబోయే జీ 20 సదస్సులు దేశంలోని అన్ని ప్రాంతాల్లో నిర్వహించనున్నారు. దీంట్లో కాశ్మీర్ కూడా ఉంది . మొత్తం 32 విభిన్న రంగాలకు చెందిన 200 సమావేశాలను భారత్ నిర్వహించనుంది.

<u>సభ్యదేశాలు:</u>

1. అర్జెంటీనా 2. బ్రెజిల్ 3. చైనా 4. జర్మనీ 5. ఇండోనేషియా 6. జపాన్ 7. ఆస్ట్రేలియా 8. కెనడా 9.ఫ్రాన్సు 10. ఇండియా 11. ఇటలీ 12. మెక్సికో 13. దక్షిణ కొరియా 14. రష్యా 15. టర్కీ 16. అమెరికా సంయుక్త రాష్ట్రాలు 17. దక్షిణ ఆఫ్రికా 18. సౌదీ అరేబియా 19. యునైటెడ్ కింగ్‌డమ్ 20. యూరోపియన్ యూనియన్.

వీటికి అదనంగా ఆహ్వానిత దేశాలు సంస్థలు ఉంటాయి. 2008 నుంచి స్పెయిన్ శాశ్వత ఆహ్వానిత దేశం. జీ20లో పాకిస్థాన్ లేదు. 2019లో నెదర్లాండ్స్, స్పెయిన్, థాయ్‌లాండ్, చిలీ, సింగపూర్, వియత్నాం, ఈజిప్ట్, సెనెగల్‌లను ఆహ్వానించారు. ఇక సంస్థల విషయానికి వస్తే వరల్డ్ బ్యాంక్, ఐరాస, అంతర్జాతీయ కార్మిక సంస్థ, ఓఈసీడీ, డబ్ల్యూహెచ్‌వో, ఐఎంఎఫ్, డబ్ల్యూటీవో, ఫైనాన్షియల్ స్టెబిలిటీ బోర్డు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్‌లు దీనికి హాజరవుతాయి.

చర్చించే అంశాలు:

జీ20 దేశాలు ముఖ్యంగా విస్తృతమైన ఆర్థిక అంశాలతో కూడిన అజెండాను చర్చిస్తాయి. వీటికి ప్రపంచ స్థాయి ప్రాధాన్యం ఉండాలి. సమకాలీన అంశాలను కూడా వీటిల్లో చేరుస్తారు. ముఖ్యంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ఫైనాన్షియల్ మార్కెట్లు, పన్నుల విధానాలు, ఆర్థిక విధానాలు, అవినీతిపై పోరాటం వంటి అంశాలపై చర్చలు ఉంటాయి. వీటితో పాటు కొన్ని అనుబంధంగా ఉండే అంశాలపై కూడా చర్చ చేపడుతుంటారు. పర్యావరణ మార్పులు, ప్రపంచ ఆరోగ్యం, ఉగ్రవాద వ్యతిరేక పోరాటం వంటివి ఉంటాయి.

G-20 సభ్యదేశాల లక్ష్యం :

భవిష్యత్తులో అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభాలను నివారించడం మరియు ప్రపంచ ఆర్థిక ఎజెండాను రూపొందించడం G-20 యొక్క ప్రాథమిక లక్ష్యం. G-20 దేశాల ఆర్థిక మంత్రులు మరియు సెంట్రల్ బ్యాంక్ గవర్నర్‌లు సంవత్సరానికి రెండుసార్లు సమావేశమవుతారు మరియు అదే సమయంలో అంతర్జాతీయ ద్రవ్య నిధి మరియు ప్రపంచ బ్యాంకుతో సమావేశమవుతారు.

G-20 శిఖరాగ్ర సమావేశాలు :

2019, June - Osaka, Japan.
2020, November - Riyadh, Saudi Arabia.
2021, October – Rome, Italy.
2022, November - Bali, Indonesia.
2023, September – New Delhi (India)

2023లో నిర్వహించనున్న జీ20 18వ శిఖరాగ్ర సదస్సు బాధ్యతలను ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడో.. ప్రధాని నరేంద్ర మోదీకి అధికారికంగా అప్పగించారు. అధికారికంగా డిసెంబర్ 1 నుంచి జీ20 అధ్యక్ష బాధ్యతలు భారత్ చేపట్టనుంది. సదస్సుకు హాజరైన దేశాల అధినేతలు బుధవారం ఇండోనేషియాలోని అతి పెద్ద మడ

అడవులను సందర్శించారు. ఇండోనేషియాలోని బాలిలో ఆ దేశ ప్రభుత్వం 13 వందల ఎకరాల విస్తీర్ణంలో మడ అడవులను పెంచుతోంది.

జీ-20 సదస్సులో ప్రధాని మోదీ కీలక ప్రసంగం.. కొత్త ప్రపంచాన్ని సృష్టించుకుందామని పిలుపు :

రెండో ప్రపంచ యుద్ధం.. ప్రపంచ విధ్వంసానికి కారణమైంది. ఆ తరువాత శాంతి నెలకొల్పేందుకు అప్పటి ప్రపంచ నేతలు చాలా ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు మన వంతు వచ్చింది. వాతావరణ మార్పులు, కరోనా మహమ్మారి, ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితులు ఇప్పుడు ప్రపంచంలో విధ్వంసం సృష్టిస్తున్నాయి. ఈ సమయంలో ప్రపంచం శాంతి, సామరస్యం, భద్రతను నిర్ధారించడానికి ఖచ్చితమైన, సామూహిక సంకల్పాన్ని ప్రదర్శించడం అవసరం. వచ్చే ఏడాది బుద్ధుడు, గాంధీల పవిత్ర భూమిలో (భారత్‌లో జరగబోయే సమావేశాన్ని ఉద్దేశించి) జీ20 సమావేశమైనప్పుడు మనమంతా ప్రపంచశాంతి అనే బలమైన సందేశం తెలియజేయడానికి అంగీకరిస్తామని నేను విశ్వసిస్తున్నా అని ప్రధాని మోదీ అన్నారు.

జీ-20 (2023) లోగో, థీమ్ ఆంతర్యం / నేర్చుకోవాల్సింది: జగమంత కుటుంబం నాది అని...

శ్లో ॥ అయం నిజః పరో వేతి గణనా లఘు చేతసామ్

ఉదార చరితానాం తు వసుధైక కుటుంబకమ్ ॥

భావార్థము : అల్పబుద్ధి గలవాడు - ఇతను నావాడు , అతను పరాయి వాడు అని లెక్కలు వేస్తూంటాడు , కానీ, విశాలహృదయం గల వ్యక్తి , ఈ ప్రపంచమంతా నా కుటుంబమే, అందరూ నావారే అన్న మనస్తత్వం కలిగి ఉంటాడు.

భారత దేశపు తత్త్వం ఒకటే - వసుధైక కుటుంబం

భారత దేశపు మంత్రం ఒకటే - విశ్వశాంతి మంత్రం

భారత దేశపు భావన ఒకటే - సకల జీవ సౌఖ్యం

భారత దేశపు జీవనమొకటే - కరుణ, ప్రేమ భరితం!

## 2. 800 కోట్ల జనులలో పుడిమి తల్లి

- నవంబర్ - 15, 2022న భూమి పై 800 కోట్ల జనాభాకి చేరింది. పెరుగుతున్న అంతర్జాతీయ సవాళ్లు నడుమ మానవాళికి ఇది పెద్ద మైలురాయి. "ఇవి 800 కోట్ల ఆకాంక్షలు... కళలు... అవకాశాలు... మన పుడమి ఇప్పుడు 800 కోట్ల ప్రజలకు ఆవాసం" ఏమో ఐరాస చెందిన జనాభా నిధి (United Nations Population Fund) పేర్కొంది.

➢ 800 కోట్ల స్థాయిని చేరడాన్ని అద్భుత మైలురాయిగా ఐరాస అభివర్ణించింది. "జనాభా పెరుగుదల.. మానవాళి సాధించిన పురోగతికి, పేదరికం, స్త్రీ - పురుష అసమానతల తగ్గింపునకు ఆరోగ్య పరిరక్షణ, విద్యలో సాధించిన అభివృద్ధికి నిదర్శనం.

➢ అభివృద్ధి కారణంగా మాతృ మరణాలు, శిశు మరణాలు తగ్గినవి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగినవి.

➢ ఫిలిప్పీన్స్ దేశంలో జన్మించిన "800 కోట్ల బేబీ".

**ప్రపంచ జనాభా:**

1804లో ప్రపంచ జనాభా - 100Cr

1927లో ప్రపంచ జనాభా - 200Cr అనగా 123 సం||లో 100Cr జనాభా పెరుగుదల.

1960లో ప్రపంచ జనాభా - 300Cr

1975లో ప్రపంచ జనాభా - 400Cr

1987లో ప్రపంచ జనాభా - 500Cr

1999లో ప్రపంచ జనాభా - 600Cr

2011లో ప్రపంచ జనాభా - 700Cr

2022లో ప్రపంచ జనాభా - 800Cr

➢ U.N.O.కు చెందిన "United Nations Population Bureau" ప్రపంచ జనాభా పెరుగుదల వివరాలను అధికారంగా ప్రకటిస్తుంది.

➢ 1987 - జులై 11న ప్రపంచ జనాభా - 500 కోట్లకు చేరడంలో ఈ రోజును అంతర్జాతీయ జనాభా దినోత్సవంగా ప్రకటన.

➢ 2020 నాటికీ జన సంఖ్యా పరంగా. 1) చైనా 2) భారత్ 3) అమెరికా 4) ఇండోనేషియా

➢ 2011 ప్రపంచ జనాభాలో భారత్ వాట - 17.5%

➢ ప్రస్తుతం ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న దేశం చైనా. వచ్చే ఏడాదికల్లా .. అంటే 2023లో జనాభాలో భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుంది.

➢ కొన్ని సంవత్సరాలుగా జనాభా వృద్ధి రేటు నెమ్మదించింది. అయినప్పటికీ 2037 నాటికీ 900కోట్లకు, 2057 నాటికీ 1000 కోట్లకు చేరుకోనుంది.

➢ 2080 దశకం నాటికీ 1,040 కోట్లకు చేరుకుటుంది.

➢ ప్రస్తుతం భరత్ జనాభా 141.2 కోట్లు. చైనా జనాభా 142.6 కోట్లు. 2050లో భారత్ జనాభా 166. కోట్లు, చైనా జనాభా 131.7 కోట్లు కానుంది.

➢ దేశంలో సగటు వయసు 28.7 సంవత్సరాలు. ఈ విషయం లో చైనా (38.4 సంవత్సరాలు), జపాన్ (48.6 సంవత్సరాలు). అంతర్జాతీయ సగటు (30.3 సంవత్సరాలు) కన్నా మెరుగ్గా ఉంది.

➢ U.N.P.F. అంచనా ప్రకారం..

భారత్లో 15-64 సంవత్సరాల మధ్య ఉన్న జనాభా 68 శాతం,

65 సంవత్సరాల పై బడ్డ వారు 7 శాతం.

15-29 సంవత్సరాల మధ్య ఉన్న జనాభా 27 శాతం,

10-19 సంవత్సరాల మధ్య ఉన్న జనాభా 25.3 కోట్ల మంది ఉన్నారు.

➢ భారత్ లో సంతాన సాఫల్య రేటు తగ్గుతుంది. దేశంలో సరాసరిన ఒక మహిళాకు పుట్టే పిల్లల సంఖ్యా 2కు తగ్గుతుంది.

➢ మరో పక్క చైనా లో వృద్ధుల సంఖ్యా భారీగా పెరుగుతుంది. 2035 నాటికీ దేశంలో 60 సంవత్సరాల పై బడ్డ వారి సంఖ్యా 40 కోట్లకు చేరుతుంది. గత సంవత్సరం వీరి సంఖ్య 26.7 కోట్లుగా ఉంది.

➢ ప్రపంచ జనాభా వృద్ధి రేటు 1% కన్నా తక్కువగా ఉంది. అందువల్ల 900 కోట్ల మార్కును తాకడానికి మరో 15 ఏళ్ళు పడుతుంది.

**జనాభా సిద్ధాంతాలు:**

➢ ఇంగ్లాండ్ చెందిన "థామస్ మాల్టాస్" మొదటి సరిగా అధిక జనాభా వలన కలుగు దుష్పరిణామాలను వివరించాడు.

➢ ఆహార ధాన్యాల ఉత్పత్తి ఇంకా మాధ్యమంలో పెరుగును, జనాభా పెరుగుదల గుణ మాధ్యమంలో పెరుగును అని వివరించండి.

➢ థామస్ మాల్టాస్ ప్రకారం భూమి పై జన్మించు ప్రతి శిశువు నరకం ను పెంపొందించి వాడవుతాడు.

**భారత దేశ జనాభా - సమగ్ర వివరాలు:**

| సం\|\| | జనాభా | 10 సం\|\| వృద్ధి |
|---|---|---|
| 1901 | 23.83 కోట్లు | - |
| 1911 | 25.20 కోట్లు | 5.75% |
| 1921 | 21.13 కోట్లు | -0.3% |
| 1931 | 27.89 కోట్లు | 11% |
| 1941 | 31.86 కోట్లు | 14.22% |
| 1951 | 36.10 కోట్లు | 13.31% |

| | | |
|---|---|---|
| 1961 | 21.64 కోట్లు | 21.64% |
| 1971 | 54.81 కోట్లు | 24.80% |
| 1981 | 68.33 కోట్లు | 24.60% |
| 1991 | 84.64 కోట్లు | 23.87% |
| 2001 | 102.87 కోట్లు | 21.54% |
| 2011 | 121.01 కోట్లు | 17.70% |

- అతి తక్కువ వృద్ధి రేటు నమోదు చేసిన సంవత్సరం - 1921. 1921 రుణాత్మకంగా వృద్ధి రేటుకు గల ప్రధాన కారణం - ప్లేగు వ్యాధి.
- అత్యధిక వృద్ధి రేటు నమోదు చేసిన సంవత్సరం - 1971.

  1901-21 - జనాభా వృద్ధి దాదాపు స్థిరంగా ఉన్నది.

  1921-51 - నిలకడలో కూడిన క్రమమైన వృద్ధి.

  1951-81 - వేగవంతమైన వృద్ధి

  1981 నుండి ప్రస్తుతం - జనాభా వృద్ధిలో కొంత తగ్గుదలను పరిశీలించవచ్చు.

**ఎక్కువ జనాభా రాష్ట్రాలు:**

1) ఉత్తర్ ప్రదేశ్ 2) మహారాష్ట్ర 3) బీహార్ 4) పశ్చిమ బెంగాల్

**తక్కువ జనాభా రాష్ట్రాలు:**

26) గోవా 27) మిజోరాం 28) సిక్కిం

**జనాభా నియంత్రణకు ప్రభుత్వం చెర్యలు**

1952 - ప్రపంచంలో మొదటి సరి స్వచ్ఛంధ కుటుంబ నియంత్రణ విధానం ప్రవేశ పెట్టారు.

1966 - కుటుంబ నియంత్రణ మంత్రిత్వ శాఖ ఏర్పాటు (ప్రస్తుతం ఈ శాఖ పేరును కుటుంబ సంక్షేమ శాఖగా మార్చారు).

1967 - ఉచితంగా గర్భ నిరోధక మాత్రలు పంపిణి.

1972 - గర్భ స్రావాలకు చట్ట బద్ధత.

1976 - జాతీయ జనాభా విధానం ప్రకటించి (స్త్రీ కనీస వివాహ వయసు 14 నుండి 18 సంవత్సరాలకు (ప్రస్తుతం 21 సంవత్సరాలు), పురుషుడికి 18-21 సంవత్సరాలకు పెంపు.

1991 - కరుణాకర్ కమిటీ సిఫార్సుల మేరకు ఇద్దరికి మించి సంతానం ఉంటె ఎన్నికలో పోటీ చేయుటకు అనర్హులు.2000 - M.S. స్వామి నాథన్ సిఫార్సుల మేరకు నూతన జనాభా విధానం ప్రకటన.

2000 సం|| ప్రధాన మంత్రి చైర్మన్ గా జాతీయ జనాభా కమిషన్ ఏర్పాటు.

**ARTICLE**

## 3. వివిధ రకాల నగదు బదిలీ: NEFT, RTGS, IMPS & మరిన్ని...

పరిచయం: దేశాన్ని డిజిటల్ సాధికారత కలిగిన సమాజంగా మరియు విజ్ఞాన ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే దృక్పథంతో భారత ప్రభుత్వం. డిజిటల్ ఇండియా "ఫేస్‌లెస్, పేపర్‌లెస్, క్యాష్‌లెస్" హోదాను సాధించడమే లక్ష్యం. ఆర్థిక లావాదేవీలను డిజిటల్‌గా అందుబాటులోకి తీసుకురావడానికి , 1980ల నుండి డిజిటల్ చెల్లింపుల ప్రదేశంలో ఆవిష్కరణలు కొనసాగుతూనే ఉన్నాయి.

1980ల ప్రారంభంలో MICR క్లియరింగ్ : MICR కోడ్ అనేది MICR (మాగ్నెటిక్ ఇంక్ క్యారెక్టర్ రికగ్నిషన్ టెక్నాలజీ) ఉపయోగించి చెక్కులపై ముద్రించిన కోడ్. ఇది చెక్‌ల గుర్తింపును అనుమతిస్తుంది మరియు వేగవంతమైన ప్రాసెసింగ్‌ని సూచిస్తుంది. MICR కోడ్ అనేది 9-అంకెల కోడ్, ఇది ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సిస్టమ్ (ECS)లో పాల్గొనే బ్యాంకు మరియు శాఖను ప్రత్యేకంగా గుర్తిస్తుంది.

1990లలో ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సర్వీస్ (ECS) మరియు ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ (EFT): ECS అనేది పునరావృతమయ్యే లావాదేవీల కోసం ఎలక్ట్రానిక్ చెల్లింపు/రసీదు.

1990లలో బ్యాంకుల ద్వారా క్రెడిట్ మరియు డెబిట్ కార్డుల జారీ. 2000ల ప్రారంభంలో ATMలు, మొబైల్ మరియు ఇంటర్నెట్ బ్యాంకింగ్.

2004లో నేషనల్ ఫైనాన్షియల్ స్విచ్ ( NFS): భారతదేశంలో భాగస్వామ్యం చేయబడిన ATMల యొక్క అతిపెద్ద నెట్‌వర్క్ NFS. దేశంలోని ATMలను ఇంటర్-కనెక్ట్ చేయడం మరియు సౌలభ్యం బ్యాంకింగ్‌ను సులభతరం చేసే లక్ష్యంతో దీనిని 2004లో ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఇన్ బ్యాంకింగ్ టెక్నాలజీ (IDRBT) రూపొందించింది, అభివృద్ధి చేసింది మరియు అమలు చేసింది. దీనిని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (NPCI) నిర్వహిస్తుంది.

"NEFT" అంటే నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్ఫర్. ఇది భారతదేశంలో సాధారణంగా బ్యాంకుల ద్వారా ఒక ఆర్థిక సంస్థ నుండి మరొక ఆర్థిక సంస్థకు నిధులను బదిలీ చేయడానికి ఆన్‌లైన్ వ్యవస్థ. ఈ వ్యవస్థ నవంబర్ 2005లో ప్రారంభించబడింది.

"RTGS" అంటే 'రియల్ టైమ్ గ్రాస్ సెటిల్మెంట్ '. RTGS అనేది ఫండ్ ట్రాన్స్‌ఫర్ సిస్టమ్ , ఇక్కడ డబ్బును 'రియల్ టైమ్'లో మరియు స్థూల ప్రాతిపదికన ఒక బ్యాంకు నుండి మరొక బ్యాంకుకు తరలించబడుతుంది.

2008లో చెక్ ట్రంకేషన్ సిస్టమ్ (CTS): ట్రంక్ అనేది చెల్లింపు చేసే బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లే మార్గంలో ప్రెజెంటింగ్ బ్యాంక్ ద్వారా ఏదో ఒక సమయంలో డ్రాయర్ ద్వారా జారీ చేయబడిన భౌతిక చెక్కు యొక్క ప్రవాహాన్ని ఆపే ప్రక్రియ. దాని స్థానంలో MICR బ్యాండ్, ప్రెజెంటేషన్ తేదీ , ప్రెజెంటింగ్ బ్యాంక్ మొదలైన వాటితో పాటు

సంబంధిత సమాచారంతో పాటు చెక్కు యొక్క ఎలక్ట్రానిక్ ఇమేజ్ క్లియరింగ్ హౌస్ ద్వారా చెల్లింపు శాఖకు పంపబడుతుంది.

**Different types of money transfer:**

Immediate Payment Service (IMPS) | తక్షణ చెల్లింపు సేవ (IMPS)

IMPS: నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( NPCI) యొక్క తక్షణ చెల్లింపు సేవ ( IMPS) అనేది 24×7 తక్షణ దేశీయ నిధుల బదిలీ సౌకర్యాన్ని అందించే ముఖ్యమైన చెల్లింపు వ్యవస్థ మరియు ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ యాప్‌లు , బ్యాంక్ శాఖలు వంటి వివిధ మార్గాల ద్వారా అందుబాటులో ఉంటుంది. , ATMలు, SMS మరియు IVRS. IMPSలో ప్రతి లావాదేవీ పరిమితి , జనవరి 2014 నుండి అమలులోకి వస్తుంది , ఇది ₹2 లక్షలకు పరిమితం చేయబడింది , కానీ SMS మరియు IVRS కాకుండా ఇతర ఛానెల్‌లకు ఇప్పుడు 5 లక్షలకు పరిమితమైంది. SMS మరియు IVRS ఛానెల్‌ల కోసం ఒక్కో లావాదేవీ పరిమితి ₹5000.

Aadhaar Enabled Payment System (AEPS) | ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ :

AEPS: ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ ( AEPS) అనేది బ్యాంక్ కస్టమర్ తన ఆధార్ ఎనేబుల్డ్ బ్యాంక్ ఖాతాను యాక్సెస్ చేయడానికి మరియు బ్యాలెన్స్ ఎంక్వైరీ , నగదు ఉపసంహరణ వంటి ప్రాథమిక బ్యాంకింగ్ లావాదేవీలను నిర్వహించడానికి ఆధార్‌ని అతని/ఆమె గుర్తింపుగా ఉపయోగించుకునే చెల్లింపు సేవ. వ్యాపార కరస్పాండెంట్ ద్వారా చెల్లింపులు.

Rupay - రూపే: ఇది భారతదేశం యొక్క కార్డ్ నెట్‌వర్క్. ఇది NPCI యొక్క ఉత్పత్తి.

National Automated Clearing House (NACH) నేషనల్ ఆటోమేటెడ్ క్లియరింగ్ హౌస్ :

నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ప్రవేశపెట్టబడిన నేషనల్ ఆటోమేటెడ్ క్లియరింగ్ హౌస్ అనేది ఒక కేంద్రీకృత క్లియరింగ్ సేవ, ఇది ఇంటర్‌బ్యాంక్ అధిక వాల్యూమ్, తక్కువ విలువ గల లావాదేవీలను పునరావృతం మరియు ఆవర్తన స్వభావంతో అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ECS యొక్క వారసుడు.

**National Unified USSD Platform | జాతీయ ఏకీకృత USSD ప్లాట్‌ఫారమ్ :**

NUUP సేవ అనేది NPCI నుండి USSD ఆధారిత మొబైల్ బ్యాంకింగ్ సేవ , దీనిని ఉపయోగించి మొబైల్ ఇంటర్నెట్ కనెక్షన్ లేకుండా మొబైల్ ఫోన్‌ని ఉపయోగించి ఆర్థిక మరియు ఆర్థికేతర లావాదేవీలు చేయవచ్చు.

**Unified Payment Interface (UPI)**

యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ అనేది తక్షణ రియల్ టైమ్ పేమెంట్ సిస్టమ్ , ఇది మొబైల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా రెండు బ్యాంక్ ఖాతాల మధ్య నిధులను తక్షణమే బదిలీ చేయడంలో సహాయపడుతుంది.

**National Electronic Toll Collection (NETC), Fastag**

జాతీయ ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ , ఫాస్టాగ్ అనేది భారతీయ మార్కెట్ యొక్క ఎలక్ట్రానిక్ టోల్ అవసరాలను తీర్చడానికి అభివృద్ధి చేయబడింది , ఇది సెటిల్మెంట్ మరియు వివాద నిర్వహణ కోసం క్లియరింగ్ హౌస్ సేవలతో సహా ఇంటర్‌ఆపరబుల్ దేశవ్యాప్తంగా టోల్ చెల్లింపు పరిష్కారాన్ని అందిస్తుంది. FASTag అనేది రేడియో ఫ్రీక్వెన్సీ గుర్తింపు ( RFID) సాంకేతికత ఆధారంగా, NHAIచే నిర్వహించబడే ఎలక్ట్రానిక్ టోల్ సేకరణ వ్యవస్థ.

**Bharat Bill Pay | భారత్ బిల్ పే :**

భారత్ బిల్ చెల్లింపు వ్యవస్థ ( BBPS) అనేది RBI నిర్దేశిత వ్యవస్థ , ఇది భౌగోళిక ప్రాంతాలలో వినియోగదారులకు నిశ్చయత, విశ్వసనీయత మరియు లావాదేవీల భద్రతతో సమీకృత మరియు పరస్పరం పనిచేసే బిల్లు చెల్లింపు సేవలను అందిస్తుంది.

**National Common Mobility Card (NCMC)**

నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్ , అనేది భారత ప్రభుత్వ హౌసింగ్ మరియు అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ ద్వారా రూపొందించబడిన ఇంటర్-ఆపరబుల్ ట్రాన్స్‌పోర్ట్ కార్డ్. ఇది 4 మార్చి 2019న ప్రారంభించబడింది.
చెల్లింపుల పరిశ్రమలో ఆవిష్కరణను ఏకీకృతం చేయడానికి , ప్రభుత్వం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (NPCI)ని స్థాపించింది, ఇది లాభాపేక్ష లేని గొడుగు సంస్థను భారతదేశం యొక్క రిటైల్ చెల్లింపు వ్యవస్థలను నిర్వహించడానికి 2009లో స్థాపించబడింది. NPCI కార్యకలాపాలలో ఎక్కువ సామర్థ్యాన్ని సాధించడం మరియు చెల్లింపు వ్యవస్థల పరిధిని విస్తృతం చేయడం కోసం సాంకేతికతను ఉపయోగించడం ద్వారా రిటైల్ చెల్లింపు వ్యవస్థలలో ఆవిష్కరణలను తీసుకురావడంపై తీవ్రంగా దృష్టి సారించింది.
మారుతున్న కాలానికి అనుగుణంగా, పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా, మరింత వేగంగా, మరింత సౌకర్యవంతంగా, మరింత సురక్షితంగా డబ్బు చెల్లింపులు జరిపేందుకు ఆర్బీఐ నిరంతరం నూతన ప్రక్రియలను తీసుకొస్తుంది.

**“కదలకుండా కూర్చుంటే కల కరిగిపోతుంది. ఆచరణకు పూనుకుంటే స్వప్నం సాకారమవుతుంది”**

# 5. నవంబర్ నెలలో ముఖ్యమైన రోజులు.

**( TS BC స్టడీ సర్కిల్- హైదరాబాద్)**

| క్రమ సంఖ్య | తేదీ | ప్రాముఖ్యత |
|---|---|---|
| 1 | నవంబర్ 01 | ప్రపంచ శాఖాహార దినోత్సవం |
| 2 | నవంబర్ 01 | హర్యానా ఆవిర్భావ దినోత్సవం |
| 3 | నవంబర్ 01 | కన్నడ రాజ్యోత్సవ దినోత్సవం (కర్ణాటక దినోత్సవం) |
| 4 | నవంబర్ 05 | ప్రపంచ సునామీ అవగాహన దినోత్సవం |
| 5 | నవంబర్ 07 | జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం |
| 6 | నవంబర్ 08 | వరల్డ్ రన్ డే (World Run Day) |
| 7 | నవంబర్ 08 | అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవం |
| 8 | నవంబర్ 09 | జాతీయ న్యాయ సేవల దినోత్సవం |
| 9 | నవంబర్ 10 | శాంతి మరియు అభివృద్ధి కోసం ప్రపంచ విజ్ఞాన దినోత్సవం |
| 10 | నవంబర్ 10 | రవాణా దినోత్సవం (Transport Day) |
| 11 | నవంబర్ 11 | జాతీయ విద్యా దినోత్సవం |
| 12 | నవంబర్ 12 | ప్రపంచ న్యుమోనియా డే |
| 13 | నవంబర్ 12 | ప్రపంచ వినియోగ దినోత్సవం |
| 14 | నవంబర్ 13 | ప్రపంచ దయ దినోత్సవం (World Kindness Day) |
| 15 | నవంబర్ 14 | ప్రపంచ మధుమేహం దినోత్సవం |
| 16 | నవంబర్ 14 | జాతీయ బాలల దినోత్సవం |
| 17 | నవంబర్ 16 | సహనం కోసం అంతర్జాతీయ దినోత్సవం |
| 18 | నవంబర్ 17 | గురు నానక్ దేవ్ జన్మదినం |
| 19 | నవంబర్ 17 | అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం |
| 20 | నవంబర్ 19 | అంతర్జాతీయ పాత్రికేయుల యొక్క జ్ఞాపకార్థ దినోత్సవాన్ని |
| 21 | నవంబర్ 19 | ప్రపంచ టాయిలెట్ దినోత్సవం |
| 22 | నవంబర్ 19 | అంతర్జాతీయ పురుషుల దినోత్సవం |
| 23 | నవంబర్ 19 | జాతీయ సమైక్యత దినోత్సవం (National Integration Day) |
| 24 | నవంబర్ 20 | అంతర్జాతీయ బాలల దినోత్సవం |
| 25 | నవంబర్ 20 | లింగమార్పిడి జ్ఞాపకార్థం దినోత్సవం (Transgender Day of Remembrance) |
| 26 | నవంబర్ 21 | ప్రపంచ హలో దినోత్సవం (World Hello Day) |
| 27 | నవంబర్ 21 | ప్రపంచ టెలివిజన్ డే |
| 28 | నవంబర్ 21 | ప్రపంచ మత్స్య దినోత్సవం |
| 29 | నవంబర్ 25 | స్త్రీల పైన హింసను నిర్మూలించటానికి అంతర్జాతీయ దినోత్సవం |
| 30 | నవంబర్ 26 | జాతీయ చట్టం దినోత్సవం (National Law Day) |
| 31 | నవంబర్ 26 | రాజ్యాంగ దినోత్సవం (Constitution Day) |
| 32 | నవంబర్ 26 | జాతీయ పాల దినోత్సవం (National Milk Day) |
| 33 | నవంబర్ 27 | భారతీయ అవయవ దాన దినోత్సవం |
| 34 | నవంబర్ 30 | జాతీయ జెండా దినోత్సవం |

## 6.(I). తెలంగాణ రాష్ట్ర బిసి స్టడీ సర్కిల్ విద్యార్థుల విజయ గాధలు.

**( TS BC స్టడీ సర్కిల్- హైదరాబాద్)**

### పేరు: కె.శ్రీనివాస్



తల్లిదండ్రులు: ఎల్లవ్వ, రాజయ్య

స్వస్థలం: పెద్దగుండవెల్లి (దుబ్బాక)

విద్యార్హత: ఎమ్మెస్సీ

శ్రమించిన తీరు: 2013 నుంచి సన్నద్ధమవుతున్నా. 2014లో ఎమ్మెస్సీ పూర్తయింది.ఓయూ క్యాంపస్ లో ఎల్ ఎల్ బీ చేస్తున్నా. జగదేవపూర్ మండలం ధర్మారం కార్యదర్శిగా పని చేస్తున్నా. 2019లో సిద్దిపేట బీసీ స్టడీ సర్కిల్లో గ్రూప్- 1, 2, 3 కోర్సులో భాగంగా శిక్షణ తీసుకున్నా. ఏడేళ్లుగా సర్కారు కొలువుకు శ్రమించా. అమ్మానాన్నలు పెద్దగా చదువుకోకపోయినా వెన్నంటే ఉంటూ ప్రోత్స హించారు. వైద్యా విధాన పరిషత్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా కొలువు దక్కింది. హైదరాబాద్ లో రెండేళ్ల పాటు ఉన్నా. అక్కడ ఇంటి అద్దె కట్టేందుకు ట్యూషన్స్ చెప్పా.

### గ్రూప్ - 4లో స్టడీ సర్కిల్ అభ్యర్థుల సత్తా (అశోక్, మహేందర్)



సిద్దిపేట టౌన్ : ప్రభుత్వం నిరుపేద అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన స్టడీ సర్కిల్లో శిక్షణ పొందిన అభ్య ర్థులు ఉద్యోగాల్లో సత్తా చాటుతు న్నారు. గ్రూప్ - 4 ఫలితాల్లో సిద్దిపేట బీసీ , ఎస్సీ స్టడీ సర్కిళ్లలో శిక్షణ తీసు కున్న నలుగురు ఉద్యోగాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిళ్ల డైరెక్టర్లు రాములు , శ్రీకాంత్లు మాట్లాడుతూ రెండు నెలల కాలం పాటు నైపుణ్యం కలిగిన అధ్యాపకులతో శిక్షణ ఇచ్చామన్నారు. వారికి ఈ శిక్షణ విజయం వైపు నడిపించాయన్నారు. బీసీ స్టడీ సర్కిల్లో 50 మంది శిక్షణ పొందగా శ్రీనివాస్ , నరేష్ జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. ఎస్సీ స్టడీ సర్కిల్లో శిక్షణ తీసుకున్న దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన గుండెల్లి అశోక్ జూనియర్ అసిస్టెంట్ గా , బెజ్జంకి మండలం గాగిళ్లాపూర్కు చెందిన మహేందర్ టైపిస్టు ఉద్యోగాలకు సెలక్ట్ అయ్యారన్నారు. స్టడీ సర్కిళ్లలో నైపుణ్యం కలి గిన వారితో శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను అభినందించారు.

# 7. మాక్ టెస్ట్ ప్రశ్నాపత్రం (150 ప్రశ్నలు) :

**1. సెప్టెంబర్ 2022 లో ప్రారంభించబడిన భారతదేశపు అతి పొడవైన రబ్బర్ డ్యామ్ కు సంబంధించి క్రింది వాటిని పరిగణించండి :**

A. ఈ ఆనకట్టను 'గయాజీ డ్యామ్' అంటారు.

B. ఇది ఫల్గు నదిపై ఉంది.

C. ఫల్గు నది ఒడిశాలో ఉంది.

D. ఈ ప్రాజెక్ట్ లో IIT (రూర్కీ) నుండి నిపుణులు పాల్గొన్నారు

E. శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్, మంత్రి జలశక్తి ఈ డ్యామ్‌ను ప్రారంభించింది.

సరైన జవాబు ని ఎంచుకోండి :

(1) A, B & C మాత్రమే (2) A, B, C & E మాత్రమే

(3) A, B & D మాత్రమే (4) B, D & E మాత్రమే

**2. ఆహార పదార్థాల రకాలలో "కాయ్ చట్నీ" ని భౌగోళిక సూచిక (GI) గా నమోదు చేయడం కోసం శాస్త్రవేత్తలు వారి పరిశోధనలకు తుది మెరుగులు దిద్దుతున్నారు. కాయ్ చట్నీ ఈ క్రింది వాటిలో ఏ ప్రాంతానికి చెందినది?**

(1) మహారాష్ట్ర లోని హింగోలి (2) తమిళనాడు లోని చెంగల్పట్టు

(3) కర్ణాటక లోని గుల్బర్గా (4) ఒడిశాలోని మయూర్‌భంజ్

**3. జూలై 2022 లో విడుదల చేసిన ఇంటర్నెట్, మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (IAMAI) నివేదిక "ఇంటర్నెట్ ఇండియా" కు సంబంధించి ఈ కింది వాటిని పరిగణించండి?**

A. దాదాపు 346 మిలియన్ల భారతీయులు ఆన్‌లైన్ లావాదేవీలలో నిమగ్నమై ఉన్నారు

B. భారతదేశంలో డిజిటల్ లావాదేవీల సంఖ్య US కంటే ఎక్కువ.

C పురుషుల కంటే మహిళా ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య ఎక్కువ.

D. సోషల్-మీడియా, వినోదం మరియు కమ్యూనికేషన్లు మొదటి మూడు కార్యకలాపాలు.

E. 2025 నాటికి భారతదేశంలో 900 మిలియన్ల ఇంటర్నెట్ వినియోగదారులు ఉంటారని నివేదిక అంచనా వేసింది.

సరైన జవాబు ని ఎంచుకోండి :

(1) A, B, C & D మాత్రమే (2) A, C, D & E మాత్రమే

(3) A, B, D & E మాత్రమే (4) B, C & E మాత్రమే

**4. ఈ కింది వాటిలో 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' ఉత్సవంతో సంబంధం ఉన్న అంశాలు అవి?**

A. ఆగే బాఢో B. జన్ భగీదారీ C. జై హో తిరంగా D. హర్ ఘర్ తిరంగా E. బాఢే చలో

సరైన జవాబు ని ఎంచుకోండి :

(1) A, B, C, D & E (2) A, B & E మాత్రమే (3) A, C & D మాత్రమే (4) B, D & E మాత్రమే

**5. 2022లో ఫార్చ్యూన్ 500 జాబితాలోని భారత కంపెనీలకు సంబంధించి ఈ కింది వాటిని పరిగణించండి?**

A. మొత్తం తొమ్మిది భారతీయ కంపెనీలు ఉన్నాయి జాబితాలోకి ప్రవేశించారు.

B. వాటిలో ఐదు ప్రైవేట్ రంగం మరియు నాలుగు ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థలు.

C. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (LIC) మొదటిసారి ప్రవేశించింది.

D. రిలయన్స్ ఇండస్ట్రీస్ మరియు టాటా గ్రూప్ ప్రైవేట్ సంస్థల మధ్య.

E. ONGC మరియు BPCL ప్రజలలో ఉన్నాయి రంగ సంస్థలు.

సరైన జవాబు ని ఎంచుకోండి:

(1) A, B, C & D మాత్రమే (2) A, C, D & E మాత్రమే

(3) B, C & E మాత్రమే (4) A, B & D మాత్రమే

**6. కింది ను 2022 పద్మభూషణ్ అవార్డు గ్రహీతలను పరిగణించండి ఈ క్రింది జతలలో సరిగా జతపరచబడనిది ఏది?**

1) విక్టర్ బెనర్జీ : కళ (2) గులాం నబీ ఆజాద్ : ప్రజా వ్యవహారాలు

(3) కృష్ణ ఎల్లా మరియు సుచిత్ర ఎల్లా : మెడిసిన్ (4) సైరస్ పూనావల్ల : వాణిజ్యం మరియు పరిశ్రమ

**7. కామన్ వెల్త్ గేమ్స్ 2022 లో వారు గెలిచిన మొత్తం పథకాల సంఖ్య ఆధారంగా, ఈ క్రింది దేశాలను ఎగువ నుండి దిగువ స్థాయికి అమర్చండి:**

A. కెనడా B. ఇంగ్లండ్ C. ఆస్ట్రేలియా D. న్యూజిలాండ్ E. ఇండియా

సరైన జవాబు ని ఎంచుకోండి:

(1) B, C, A, D, E (2) C, B, A, E, D (3) A, C, B, E, D (4) B, A, C, D, E

**8. "VINBAX కవాతు 2022" అంటే ఏమిటి?**

A. ఇది వియత్నాం-ఇండియా 3వ ఎడిషన్ ద్వైపాక్షిక ఆర్మీ డ్రిల్.

B. ఇది డల్హౌసీ కంటోన్మెంట్ వద్ద జరుగుతుంది,హిమాచల్ ప్రదేశ్.

C. ఇది హర్యానా లోని చండీ మందిర్ మిలిటరీ స్టేషన్ లో జరుగుతుంది.

D. చివరి సారి 2019 లో వియత్నాంలో ఎలాంటి కవాతు జరిగింది .

E. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక కార్యకలాపాలలో ఆర్మీ ఇంజనీర్, వైద్య బృందాలను మోహరించడంపై ఈ కవాతు దృష్టి సారించింది.

సరైన జవాబుని ఎంచుకోండి:

(1) A, B, C, D & E (2) A, C, D & E మాత్రమే

(3) A, B & D మాత్రమే (4) C & D మాత్రమే

**9. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించే ప్రయత్నంలో ఈ క్రింది వాటిలో ఏ దేశం "మోసి -ఒ అ -తున్యా " అనే బంగారు నాణాలను విడుదల చేసింది ?**

(1) రష్యా (2) పాకిస్తాన్ (3) జింబాబ్వే (4) శ్రీలంక

**10. మెక్సికన్ అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రడార్ ప్రపంచ శాంతి కోసం కింది ముగ్గురు వ్యక్తుల కమిషన్‌ను ఐక్యరాజ్యసమితికి ప్రతిపాదించారు:**

A. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ B. భారత ప్రధాని నరేంద్ర మోడీ

C. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా D. UN సెక్రటరీ-జనరల్ ఆంటోనియో గుటెర్రెస్

E. పోప్ ఫ్రాన్సిస్

సరైన జవాబు ని ఎంచుకోండి :

(1) A, B & D మాత్రమే (2) A, C & E మాత్రమే

(3) B, D & E మాత్రమే (4) B, C & D మాత్రమే

**11. ఈ కింది వాటిలో తెలంగాణ ప్రభుత్వం జులై, 2022లో మండలాలు కొత్తగా ప్రకటించిన మండలాలు ఏవి?**

A.నారాయణపేటలోని గుండుమాల్ B. కరీంనగర్ లో గంగాధర C.వికారాబాద్‌లోని దుద్యాల్

D. జనగామ లోని జఫర్‌గఢ్ E.నిజామాబాద్‌లోని సాలూర

సరైన జవాబు ని ఎంచుకోండి :

(1) A, B, C & D మాత్రమే (2) A, C & D మాత్రమే

(3) A, C & E మాత్రమే (4) B, D & E మాత్రమే

**12. ఈ కింది దవాఖానాలలో ఏరియా ఆసుపత్రుల కేటగిరిలో మొదటి స్థానంలో నిలిచి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నుండి 'కాయకల్ప అవార్డు - 2021' ని పొందినది ఏది?**

(1) వేములవాడ దవాఖానా (2) జిన్నారం దవాఖానా ల్

(3) నారాయణపేట దవాఖానా (4) మధిర దవాఖానా

**13. మాలావత్ పూర్ణ తెలంగాణకు చెందిన ప్రసిద్ధ పర్వతారోహిణి. ఆమె జూన్, 2022లో ఈ కింది పర్వత శిఖరాలలో దేనిని విజయవంతంగా అధిరోహించింది?**

(1) మౌంట్ అకినా, జపాన్ లోని అత్యంత ఎత్తైన పర్వత శిఖరం

(2) మౌంట్ డెనాలి, ఉత్తర అమెరికా అత్యంత ఎత్తైన పర్వత శిఖరం

(3) మౌంట్ కిలిమంజారో, ఆఫ్రికాలోని అత్యంత ఎత్తైన పర్వత శిఖరం

(4) మౌంట్ ఎల్బ్రస్, రష్యాలోని అత్యంత ఎత్తైన పర్వత శిఖరం

**14. తెలంగాణాకు చెందిన డా. కె కేశవులు గురించి ఈ క్రింది ప్రకటనలలో ఏది సరైనది?**

A. ఇతను తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ (TSSDC) మేనేజింగ్ డైరెక్టర్.

B. ఇతను తెలంగాణ రాష్ట్ర విత్తన సేంద్రియ ధ్రువీకరణ అథారిటీ (TSSOCA) డైరెక్టర్.

C. ఇతను అంతర్జాతీయ విత్తన పరీక్ష సంఘం (ISTA) అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

D. ఆసియా దేశల నుండి ISTAలో ఒక అత్యున్నత కార్యనిర్వహక పదవిలో ఉన్న మొదటి వ్యక్తి.

E. అతను పూర్వపు మహబూబ్‌నగర్‌కు జిల్లా కు చెందినవాడు.

సరైన జవాబు ని ఎంచుకోండి:

(1) A, B, C & D మాత్రమే (2) A, C, D & E మాత్రమే

(3) B, C & D మాత్రమే (4) A, B & E మాత్రమే

**15. "గాంధారి వనం" తెలంగాణకు హరితహారం కార్యక్రమం కింద ఇటీవల పునరుద్ధరించబడింది, మరియు పర్యాటక ఆకర్షణగా అభివృద్ధి చేయబడింది . ఇది ఎక్కడ ఉన్నది?**

(1) చింతామణిపట్నం, తాండూరు మండలం, వికారాబాద్ జిల్లా

(2) కీసర మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా

(3) బొక్కలగుట్ట, మందమర్రి మండలం,మంచిర్యాల్ జిల్లా

(4) గంగాధర మండలం, కరీంనగర్ జిల్లా

**16. ఈ కిందివాటిలో ఏది ప్రత్యకంగా యుద్ధ భూమిలో గయా పడిన సైనికుల సంరక్షణకు ఉద్దేశించబడింది, యుద్ధ ఖైదీల అంశాలను చేరుస్తు సవరణ చేయబడింది ?**

(1) రోమ్ ప్రోటోకాల్స్ (2) న్యూరెమ్‌బర్గ్ సమావేశాలు (3) జెనీవా ఒప్పందాలు (4) లండన్ ప్రోటోకాల్స్

**17. ఈ కింది వాటిలో బేసిక్ ()దేశాలు అని పిలువబడే సమూహాన్ని ఏర్పాటు చేసినవి ఏవి ??**

(1) ఆఫ్ఘనిస్తాన్, దక్షిణాఫ్రికా, భారతదేశం మరియు కొలంబియా

(2) బ్రెజిల్, దక్షిణాఫ్రికా, భారతదేశం మరియు చైనా

(3) బ్రెజిల్, అర్జెంటీనా, దక్షిణాఫ్రికా, భారతదేశం మరియు కెనడా

(4) బ్రెజిల్, అర్జెంటీనా, దక్షిణాఫ్రికా, భారతదేశం మరియు చిలీ

**18. IMF యొక్క అధికారిక ఆదేశాలు/ లక్ష్యాలు :**

A. అంతర్జాతీయ ద్రవ్య సహకారాన్ని ప్రోత్సహించడం. B. మారక స్థిరత్వాన్ని ప్రోత్సహించడం.

C. విదేశీ మారక ద్రవ్య పరిమితులను తొలగించడం. D. ప్రాజెక్టులకు దీర్ఘకాలిక రుణాలు అందించడం.

E. అంతర్జాతీయ వాణిజ్య విస్తరణ, సమతుల్య వృద్ధిని సులభతరం చేయడం.

సరైన జవాబు ని ఎంచుకోండి:

(1) A, B & D మాత్రమే (2) A, B, C & E మాత్రమే

(3) C, D & E మాత్రమే (4) A, B, C, D & E

**19. ఈ కింది ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ లను (ప్రస్తుత/గత) వారి దేశాలతో జతపరచండి:**

| సెక్రటరీ జనరల్ | దేశం |
|---|---|
| A. జేవియర్ పెరెజ్ డి కుల్లెర్ | 1. ఈజిప్ట్ |
| B. బౌట్రోస్-బౌట్రోస్ ఘులి | 2. పోర్చుగల్ |
| C. కోఫీ అన్నన్ | 3. దక్షిణ కొరియా |
| D. బాన్ కీ-మూన్ | 4. పెరూ |
| E. ఆంటోనియో గుటెర్రెస్ | 5. ఘనా |
| | 6. ఫ్రాన్స్ |

సరైన జవాబు ని ఎంచుకోండి :

(1) A-6; B-5; C-4; D-1; E-2 (2) A-4; B-1; C-5; D-3; E-2

(3) A-2; B-1; C-3; D-5; E-4 (4) A-2; B-4; C-1; D-3; E-6

**20. ఈ కింది ఐక్యరాజ్య సమితి కన్వెన్షన్లను వాటి సంబంధిత విషయాలతో జతపరచండి:**

| కన్వెన్షన్ | విషయం |
|---|---|
| A. జాతి సంహార నేర నివారణ, శిక్షలపై కన్వెన్షన్. | 1. సముద్ర చట్టాలు |
| B. రాజ్య రహితత్వం తగ్గించడం పై కన్వెన్షన్. | 2. నిరాయుధీకరణ |
| C. ఖండాచలంపై కన్వెన్షన్. | 3. మానవ హక్కులు |
| D. గుత్తి యుద్ధ సామాగ్రి పై కన్వెన్షన్ . | 4. ఆరోగ్యం & పర్యావరణం |
| | 5. శరణార్థులు |

సరైన జవాబు ని ఎంచుకోండి :

(1) A-5; B-3; C-4; D-2 (2) A-4; B-2; C-5; D-1

(3) A-3; B-5; C-1; D-2 (4) A-3; B-2; C-5; D-4

**21. అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (IAEA) తో భారతదేశం 'అదనపు ప్రోటోకాల్'ను ఆమోదించడం వల్ల ఏర్పడిన**

**అంత సూచన ఏమిటి ?**

(1) భారతీయ పౌర అణుశక్తి సంస్థలు IAEA పరిరక్షణ పరిధిలోకి వస్తాయి.

(2) న్యూక్లియర్ సప్లయర్ గ్రూపు దేశాలతో భారతదేశానికి అణు సాంకేతిక వాణిజ్యానికి సౌలభ్యం పొందుతుంది.

(3) న్యూక్లియర్ సప్లయర్ గ్రూపు దేశాల నుండి భారతదేశానికి యురేనియం దిగుమతికి సౌలభ్యం కలుగుతుంది.

(4) అణు ఆయుధాల దేశాల నుండి అణు ఆయుధ సాంకేతికతను దిగుమతి చేసుకోవడానికి భారతదేశానికి అనుమతిని లభిస్తుంది.

**22. కింది వాటిలో ఏవి భారతదేశంలోని ప్రధాన పగడపు దిబ్బ ప్రాంతాలు పరిగణించబడుతుంది?**

A. గల్ఫ్ ఆఫ్ మన్నార్ B. గల్ఫ్ ఆఫ్ ట్రోంబ్ C. లక్షద్వీప్ D. గల్ఫ్ ఆఫ్ కచ్ఛ్

సరైన జవాబు ని ఎంచుకోండి :

(1) A, B & C మాత్రమే (2) A, B & D మాత్రమే

(3) A, C & D మాత్రమే (4) B, C & D మాత్రమే

**23. "తలానోవా డైలాగ్" దీనికి సంబంధించినది:**

(1) తక్కువ అభివృద్ధి చెందిన దేశాల రుణ విముక్తి పై ఐక్యరాజ్య సమితి చర్చలు.

(2) వాతావరణ మార్పు పై ఐక్యరాజ్య సమితి చర్చలు.

(3) సాంకేతికత పరిజ్ఞానం మార్పిడిపై G-20 దేశాల చర్చలు.

(4) కోవిడ్-19 మహమ్మారి పుట్టుక వెలికితీతపై WHO చర్చలు.

**24. 2021లో ఉరుములు, మెరుపుల ఘటనల కారణంగా నమోదైన మరణాల సంఖ్య ఆధారంగా ఈ కింది రాష్ట్రాలను అత్యధికం నుండి అత్యల్పంనకు అమర్చండి:**

A. బీహార్ B. మధ్యప్రదేశ్ C. ఒడిశా D. పశ్చిమ బెంగాల్ E. రాజస్థాన్

సరైన జవాబు ని ఎంచుకోండి :

(1) B, A, D, E, C (2) C, B, A, D, E (3) D, B, C, E, A (4) A, E, C, B, D

**25. భారతదేశంలో 2021లో అత్యధిక సంఖ్యలో పులుల మరణాలు నమోదైనాయి. దీనికి సంబంధించి కింది వాటిని పరిగణించండి:**

A. మొత్తం 127 పులులు చనిపోయాయి.

B. ఈ మరణాల్లో గుజరాత్ మొదటి స్థానంలో ఉంది.

C. ఈ మరణాల్లో మధ్యప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది.

D. మహారాష్ట్ర మరియు కర్ణాటక వరుసగా రెండవ, మూడవ స్థానంలో ఉన్నాయి.

సరైన జవాబు ని ఎంచుకోండి :

(1) A, B & D మాత్రమే (2) A, C & D మాత్రమే

(3) A & B మాత్రమే (4) B & D మాత్రమే

**26. 2021లో సంభవించిన ఈ క్రింది తుఫానులను వాటి తీవ్రతలతో జతపరచండి :**

| తుఫానులు | తీవ్రత |
|---|---|
| A. గులాబ్ | 1. చాలా తీవ్రమైన సైక్లోనిక్ తుఫాను |
| B. యాస్ | 2. తీవ్రమైన సైక్లోనిక్ తుఫాను |
| C. టౌక్టే | 3. సైక్లోనిక్ స్టార్మ్ తుఫాను |
| D. షహీన్ | 4. అతి తక్కువ సైక్లోనిక్ తుఫాను |
| | 5. అత్యంత తీవ్రమైన సైక్లోనిక్ తుఫాను |

సరైన జవాబు ని ఎంచుకోండి :

(1) A-5; B-2; C-4; D-3 (2) A-2; B-5; C-4; D-1

(3) A-4; B-3; C-1; D-2 (4) A-3; B-1; C-5; D-2

**27. ఈ కింది కరోనా వైరస్ రకాలను అవి ఆవిర్భవించిన దేశాలతో జతపరచండి:**

| వైరస్ రకం | ఆవిర్భవించిన దేశం |
|---|---|
| A. ఆల్ఫా | 1. బ్రెజిల్ |
| B. బీటా | 2. యునైటెడ్ స్టేట్స్ |
| C. డెల్టా | 3. యునైటెడ్ కింగ్డమ్ |
| D. గామా | 4. భారతదేశం |
| | 5. దక్షిణాఫ్రికా |

సరైన జవాబు ని ఎంచుకోండి :

(1) A-3; B-5; C-4, D-1 (2) A-2; B-3; C-4, D-5

(3) A-5; B-4; C-1, D-2 (4) A-5; B-4; C-2, D-3

**28. భారతదేశంలో అక్షరాస్యత రేటుకు సంబంధించి ఈ కింది వాటిని పరిగణించండి:**

A. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు భారతదేశ అక్షరాస్యత రేటు 12%.

B. 2011 జనాభా గణాంకాల ప్రకారం భారత అక్షరాస్యత రేటు 76%.

C. 2011 జనాభా గణాంకాల ప్రకారం వయోజన అక్షరాస్యత రేటుతో పోలిస్తే యువజన అక్షరాస్యత రేటు 9% ఎక్కువ.

D. 2011 జనాభా గణాంకాల ప్రకారం పురుషులలో అక్షరాస్యత రేటు 80% కంటే ఎక్కువ.

E. 2011 జనాభా గణాంకాల ప్రకారం మహిళలలో అక్షరాస్యత రేటు 65.46%.

సరైన జవాబును ఎంచుకొనుము :

(1) A, B & C మాత్రమే (2) A, B, C & D మాత్రమే

(3) A, C, D & E మాత్రమే (4) B, D & E మాత్రమే

**30. ఈ కింది వాటిలో నీతి ఆయోగ్ హెల్త్ ఇండెక్స్ రౌండ్ IV 2019-20 ప్రకారం అన్ని రకాల పనితీరుల ఆధారంగా మంచి పనితీరు ప్రదర్శించిన మూడు రాష్ట్రాలు ఏవి?**

(1) గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ (2) కేరళ, తమిళనాడు, తెలంగాణ

(3) కేరళ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ (4) కేరళ, గుజరాత్, కర్నాటక

**31. ఈ కింది ప్రధానమంత్రులలో మండల్ కమీషనును నియమించింది,దాని రిపోర్టును అమలు పరచింది ఎవరు?**

(1) చంద్రశేఖర్; దేవేగౌడ (2) మొరార్జీ దేశాయ్; విశ్వనాథ్ ప్రతాప్ సింగ్

(3) ఇందిరా గాంధీ; విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ (4) ఇందిరా గాంధీ; రాజీవ్ గాంధీ

**32. భారతీయ రైల్వేల 'భారతదేశంలో తయారీ' (మేక్ ఇన్ ఇండియా) కృషి మూలంగా చేకూరిన భారతదేశపు అంతిమ విజయం:**

(1) వందే భారత్ ఎక్స్ ప్రెస్, మొట్టమొదటి సెమీ హైస్పీడ్ రైలు

(2) శతాబ్ది ఎక్స్ ప్రెస్, మొట్టమొదటి హైస్పీడ్ రైలు

(3) గతిమాన్ ఎక్స్ ప్రెస్, మొట్టమొదటి సెమీ హైస్పీడ్ రైలు

(4) రాజధాని ఎక్స్ ప్రెస్, మొట్టమొదటి హైస్పీడ్ రైలు

**33. ఎక్స్ పోర్ట్ ప్రిపేర్డ్ నెస్ ఇండెక్స్ 2020 ప్రకారం ఎగుమతుల ప్రోత్సాహం కోసం భారత ప్రభుత్వం చేపట్టిన పథకాలలో ఇది భాగం కాదు:**

(1) రవాణా, మార్కెటింగ్ సహాయ పథకం (2) ఎగుమతుల కొరకు వాణిజ్య మౌలిక సదుపాయాల పథకం

(3) ప్రాథమిక వస్తువుల ఎగుమతుల పథకం (4) సరుకుల (మర్కండైజ్) ఎగుమతుల పథకం

**34. 2022-23 వ ఆర్థిక సంవత్సరపు కేంద్ర బడ్జెట్ ఈ కింది ఏ ప్రాధాన్య రంగాలలో మౌలిక సదుపాయాలను బలోపేతం**

**చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది?**

A. సమ్మిళిత అభివృద్ధి B. పి.ఎం. గతిశక్తి

C.ఎం జి ఎన్ ఆర్ ఇజిపి (MGNREGP) D. ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీ (ICT)

సరైన జవాబును ఎంచుకొనుము:

(1) A, B, C & D (2) A, B & C మాత్రమే

(3) C & D మాత్రమే (4) A & B మాత్రమే

**35. ప్రపంచ సంపద నివేదిక 2021 ప్రకారం 2000 నుండి 2020 మధ్య కాలంలో మొత్తం భారతదేశ సంపద :**

(1) ఎనిమిదింతలు పెరిగింది (2) ఐదింతలు పెరిగింది

(3) రెండింతలు తగ్గింది (4) మూడింతలు పెరిగింది

**36. ఈ క్రింది వాటిలో 2020-21లో వాస్తవ స్థూల జోడిత విలువ ఆధారంగా సానుకూల వృద్ధిని కనబరచిన రంగం/రంగాలు ఏది /ఏవి?**

(1) వాణిజ్యం, హోటళ్ళు, రవాణా, కమ్యునికేషన్, ప్రసార సంబంద సేవలు (2) తయారీ రంగం

(3) వ్యవసాయం, అటవీ, చేపల ఉత్పత్తి రంగం (4) మైనింగు,క్వారీయింగు రంగం

**37. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (FDI) ద్వారా భారత దేశానికి 2021-22లో ఈ కింది ఏ దేశాల నుండి అత్యధిక నుండి అత్యల్ప వనరులు వచ్చినాయో క్రమానుగతంగా అమర్చుము:**

A. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా B. మారిషస్ C. సింగపూర్ D. నెదర్లాండ్స్

సరైన జవాబును ఎంచుకొనుము:

(1) D, B, A, C (2) B, A, C, D (3) C, A, B, D (4)A, B, D, C

**38. "చాహర్ తస్లీం" అంటే ఏమిటి ?**

(1) ఇది ఒక నమస్కార పద్ధతి (2) అబుల్ ఫజల్ రాసిన ఒక గ్రంథం

(3) నూర్జహాన్ కవితల సంపుటి (4) ఇది ఒక నాట్య రూపం

**39. మొఘల్ కాలం నాటి ఈ కింది భూ వర్గీకరణలను వాటి సంబంధిత అర్థాలతో జతపరచుము:**

**వర్గీకరణ**

A. పోలాజ్ 1. అర్ధం మూడు లేదా నాలుగు ఏండ్లుగా బీడుగా మిగిలిపోయిన భూమి.

B. పరౌతి 2. ఐదు లేదా అంతకంటే ఎక్కువ ఏండ్లుగా సాగుచేయని భూమి.

C. చాచర్ 3. దాని సారం పునరుద్ధరణ కోసం కొంత కాలం కాలం సాగుకుదూరంగా ఉంచబడిన భూమి.

D. బంజర్ 4. నీటి పారుదలతో కూడిన అతి సారవంతమైన భూమి.

5. ఎప్పుడు కూడా బీడుగా ఉంచకుండా నిరంతరం సాగు చేయబడే భూమి.

సరైన జవాబును ఎంచుకొనుము:

(1) A-3; B-1; C-4; D-2 (2) A-2; B-5; C-4; D-1

(3) A-3; B-4; C-5; D-2 (4) A-5; B-3; C-1; D-2

**40. ఈ కింది వాటిలో అత్యంత ముఖ్యమైన మహాజన పదాలుగా ఉండినవి ఏవి ?**

A. నలంద B. గాంధార C. కోసల D. కుంతల E. పాంచాల

సరైన జవాబును ఎంచుకొనుము :

(1) A, B & D మాత్రమే (2) A, C & E మాత్రమే (3), B, C & D మాత్రమే (4) B, C & E మాత్రమే

**41. ఈ కింది వాటిలో ఏవి అశోక సామ్రాజ్యంలోని ఐదు ప్రధాన ప్రాంతీయ కేంద్రాలలో భాగంగా పరిగణించబడతాయి?**

A. తక్షశిల B. కాంబోజ C. ఉజ్జయిని D. తోసాలి E. సువర్ణగిరి

సరైన జవాబును ఎంచుకొనుము :

(1) A, B & C మాత్రమే (2) A, B, C & D మాత్రమే

(3) A, C, D & E మాత్రమే (4) B, C, D & E మాత్రమే

**42. కోణార్క్ లోని సూర్య దేవాలయంనకు సంబంధించి ఈ కింది వాటిని పరిగణించండి :**

A. కోణార్క్ భాను దేవుడు సూర్యుని రథపు స్మారక చిహ్నం.

B. దీని 24 చక్రాలు ప్రతీకాత్మక ఆకృతులను కలిగి ఉన్నాయి.

C. రథాన్ని పదహారు అశ్వాల బృందం నడిపిస్తున్నట్టు ఉన్నది.

D. ఇది గంగా రాజ వంశానికి చెందిన రాజు మొదటి నరసిందహదేవ్ చే నిర్మించబడినదిగా పరిగణించ బడుతున్నది.

E. దీని శిల్పాల అలంకరణ అద్భుతమైన సింహాలు, సంగీతకారులు, నృత్యకారులతో కూడుకుని ఉన్నది.

సరైన జవాబును ఎంచుకొనుము :

(1) A, B, C & D మాత్రమే (2) A, B, C & E మాత్రమే

(3) A, B, D & E మాత్రమే (4) A, C, D & E మాత్రమే

**43. పురావస్తు ఆధారాల ప్రకారం హరప్పా నాగరికతకు సంబంధించి ఈ కింది వాటిని పరిగణించండి:**

A. హరప్పనులు చేపలతో సహా అనేక రకాల మొక్కల,జంతు ఉత్పత్తులను భుజించారు.

B. ధాన్యాలలో గోధుమ, బార్లీ, చిక్కుడు రకాలు, శెనగల రకాలు, నువ్వులు ఉన్నాయి.

C. అన్ని ప్రాంతాలలో వరి ధాన్యాలు విరివిగా లభించినాయి.

D. పశువులు,గొర్రెలు, మేకలు, గేదెలు, పందులఎముకలు లభించాయి.

E. చేపలు, కోడి ఎముకలు కూడా కనిపించినాయి.

సరైన జవాబును ఎంచుకొనుము:

